IRS PUBLICATIONS
irspublications12@gmail.com

Truth of News
# సూర్య వాస్తవం
http://www.suryavastavam.in
చీఫ్ ఎడిటర్ : మహ్మద్ షఫీ అహ్మద్

IRS PUBLICATIONS
irspublications12@gmail.com

బుధవారం, 07 ఆగస్టు 2024 | విజయవాడ | సంపుటి 1 | సంచిక 60 | పేజీలు 8+8 | వెల: రూ. 6.50
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



## ఆందోళనల మాటున హిందూ ఆలయాల ధ్వంసం


### బంగ్లా ఘటనలపై సర్వత్రా ఆందోళన

ఢాకా,అగస్ట్6(సూర్య వాస్తవం): ఉద్యోగాల్లో రిజర్వేషన్ల వ్యతిరేక ఆందోళనలతో బంగ్లాదేశ్‌లో రాజకీయ అస్థిరత ఏర్పడింది. ప్రజా ఉద్యమానికి జడసి ప్రధాని షేక్ హసీనా తన పదవికి రాజీనామా చేశారు. దీంతో రంగంలోకి దిగిన ఆర్మీ తాత్కాలిక ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది. కాగా, రిజర్వేషన్ల ఆందోళనల మాటున దేశంలో హిందూ ఆలయాలపై దుండగులు దాడులకు పాల్పడుతున్నారు. ఇందులో భాగంగా ఖుల్నా డివిజన్‌లోని మెహర్‌పూర్‌లో ఉన్న ఇస్కాన్ టెంపుల్‌పై దాడిచేశారు. ఆలయాన్ని ధ్వంసం చేసిన గుర్తుతెలియని వ్యక్తులు.. విగ్రహాలను

## ఎస్సీ వర్గీకరణ తీర్పు దారుణం

### దేశ సమగ్రతకు విరుద్ధంగా తీర్పు
### మాజీ కేంద్రమంత్రి చింతామోహన్ ఆగ్రహం

న్యూఢిల్లీ,ఆగస్ట్6(సూర్య వాస్తవం): ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును మాజీ కేంద్రమంత్రి చింతా మోహన్ తప్పు పట్టారు. ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పు రాజ్యంగ విరుద్ధమని, దేశ సమగ్రతకు విరుద్ధంగా సుప్రీం కోర్టు తీర్పు ఉందని చింతా మోహన్ విమర్శించారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ.. సుప్రీం తీర్పు భారత అఖండతను దెబ్బతీసేలా మిగతా 2లో..



## వంశీ, కొడాలి నానిలను దాచిపెట్టిన పేర్ని

### శవంలేస్తే గద్దలావాలుతున్న జగన్
### మంత్రి కొల్లు రవీంద్ర సంచలన వ్యాఖ్యలు



అమరావతి,ఆగస్ట్6(సూర్య వాస్తవం): మాజీ మంత్రి కొడాలినాని, గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీలను మాజీ మంత్రి పేర్నినాని దాచాడంటూ గనులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర సంచలన వ్యాఖ్యలు చేశారు. శవం లెగిస్తే తప్ప జగన్ ఏపీకి రావాట్లేదంటూ కొల్లు ఫైర్ అయ్యారు. మంగళవారం మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. తన భద్రత పెంచాలని జగన్ అంటుంటే... జగన్ నుంచి తమకు భద్రత కావాలని ప్రజలు ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారన్నారు. ఏపీలో ఎవరైనా చనిపోయి శవం కనిపిస్తే ..గద్దలా వాలటానికి జగన్ వస్తున్నారని విమర్శలు గుప్పించారు. పులివెందుల ఎమ్మెల్యేకు సీఎం తరహా సెక్యూరిటీ, పీఎం తరహా భద్రత ఉండదనే విషయం జగన్ తెలుసుకోవాలంటూ సెటైర్ విసిరారు. రాబందులా ఐదేళ్ళు రాష్ట్రాన్ని పీక్కు తిన్న జగన్ అండ్ కో చంద్రబాబు చేసే అభివృద్ధిని చూసి తట్టుకోలేకపోతోందన్నారు. రెడ్ బుక్ పేరు వింటేనే వైసీపీ నేతలు గజగజ వణికిపోతున్నారన్నారు. పాపాలు చేసి పారిపోయిన వైసీపీ నేతలు మిగతా 2లో..

# బంగ్లాదేశ్ పరిస్థితులపై కన్నేసి ఉంచాం



## ఎప్పటికప్పుడు ఆరా తీస్తున్నాం

### మానవతా దృక్పథంతో హసీనాకు ఆశ్రయం
### అఖిలపక్షంలో జయశంకర్ వెల్లడి
### పార్లమెంట్‌కు పరిణామాలు వెల్లడించిన జై శంకర్

న్యూఢిల్లీ,అగస్ట్6(సూర్య వాస్తవం): బంగ్లాదేశ్‌లో నెలకొన్న రాజకీయ అస్థిర పరిస్థితులను కేంద్రం నిశితంగా గమనిస్తోంది. ఈ క్రమంలో అఖిలపక్ష సమావేశం నిర్వహించింది. అక్కడి పరిణామాల గురించి విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్(÷ూ ఏజీతిబరజీనీజీస)..పార్టీల నేతలకు వివరించారు. భారతీయుల్ని తరలించేంత ప్రమాదకరంగా అక్కడి పరిస్థితులు లేవని వెల్లడించారు. 'భారతీయలను తరలించేంతగా బంగ్లాదేశ్‌లోని పరిస్థితులు ప్రమాదకరంగా లేవు. కానీ అక్కడి పరిస్థితుల్ని అత్యంత అప్రమత్తతతో గమనిస్తున్నాం. బంగ్లాదేశ్‌లో 12-13 వేల మంది భారతీయులున్నారు. పొరుగుదేశంలో ఉన్న మన ప్రజల భద్రత విషయమై అక్కడి ఆర్మీతో టచ్‌లో ఉన్నాం' అని మంత్రి వెల్లడించారు. మిగతా 2లో..

## ప్రతిపక్షనేతగా కూడా జగన్ అనర్హుడు

### ప్రజలే అలా తీర్పుఇచ్చినా బుద్ధిమారలేదు

- ప్రతిపక్ష హోదా, భారీగా భద్రత కావాలనుకోవడం తగదు
- గతంలో కాల్వలను కూడా పట్టించుకోకుండా నిర్లక్ష్యం
- నీటిని సద్వినియోగం చేసుకునేలా ప్రణాళికలు
- జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు



అమరావతి,ఆగస్ట్6(సూర్య వాస్తవం): జలవనరుల శాఖపై సిఎం చంద్రబాబు నాయుడు సీక్షించారు. నీటి వనరుల వినియోగం,ప్రాజెక్టుల తీరుపై సమీక్షించారు. ఇందులో మంత్రి నిమ్మల రామానాయుడు, అధికారులు జి. సాయిప్రసాద్, ఎవి రాజమౌళి, ఎం. వెంకటేశ్వరరావు, సిఇలు, ఎస్ఇలు పాల్గొన్నారు. అనంతరం మంత్రి రామానాయుడు మీడియాతో మాట్లాడారు. ప్రతిపక్ష నేతగా మిగతా 3లో..

## దాడులు ఆపి పాలనపై దృష్టిపెట్టండి

- రాష్ట్రంలో గవర్నర్ పాలన కోరుతాం
- అవసరమైతే సుప్రీంలో పిటిషన్ వేస్తా
- విజయవాడలో బాధితులకు జగన్ పరామర్శ

అమరావతి,ఆగస్ట్6(సూర్య వాస్తవం): ఆంధ్రప్రదేశ్‌లో దాడులు ప్రోత్సహించడం ఆపి గవర్నెన్స్ మీద ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టి సారించాలని మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన ఎందుకు విధించకూడదని ప్రశ్నించారు.గవర్నర్ జోక్యం చేసుకొని దాడులను అరికట్టాలని మిగతా 3లో..

# పెట్టుబడులే లక్ష్యం..

### రాష్ట్రంలో యూట్యూబ్ అకాడమి ఏర్పాటు
### యూట్యూబ్ సీఈవోతో చర్చించినట్లు సిఎం వెల్లడి



అమరావతి,ఆగస్ట్6(సూర్య వాస్తవం): ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులే లక్ష్యంగా పనిచేస్తోంది కూటమి ప్రభుత్వం.. రాష్ట్రంలో టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి సర్కార్ ఏర్పడిననాటి నుంచి పెట్టుబడులకు ఉన్న అవకాశాలపై దృష్టిసారిస్తున్నారు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.. ఇక, ఏపీలో మరో ప్రతిష్టాత్మక సంస్థ అడుగుపెట్టనుంది.. ఆంధ్రప్రదేశ్‌లో యూట్యూబ్ అకాడమీ ఏర్పాటు కాబోతోంది.. ఈ విషయాన్ని సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు సీఎం చంద్రబాబు.. యూట్యూబ్ గ్లోబల్ సీఈవోతో చర్చలు జరిపిన విషయాన్ని ట్విట్టర్ (ఎక్స్) వేదికగా వెల్లడించారు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.. ఆన్ లైన్‌లో యూట్యూబ్ గ్లోబల్ సీఈవోతో చర్చలు జరిపినట్లుగా ట్వీట్ చేశారు.. యూట్యూబ్ గ్లోబల్ సీఈవో నీల్ మోహన్, మిగతా 2లో..

## మాజీ సిఎంకు తగిన భద్రత ఇచ్చాం

### జగన్ కోరుకున్నట్లుగా సిఎంలకిచ్చే భద్రత అసాధ్యం

- పులివెందులనుంచి కూడా భారీగా వినతులు
- హోంమంత్రి వంగలపూడి అనిత వెల్లడి
- జడ్‌ప్లస్ భద్రత ఉన్నా.. ఇంకా అభద్రతాభావమా
- జగన్ తీరుపై మంత్రి లోకేశ్ విమర్శలు



అమరావతి,ఆగస్ట్6(సూర్య వాస్తవం): మాజీ సీఎం జగన్‌కు సరిపడా భద్రత కల్పిస్తున్నామని ఏపీ హోంమంత్రి అనిత అన్నారు. ఒక మాజీ సీఎంకు 980మందితో భద్రత అవసరమా అని ప్రశ్నించారు. ప్రతిపక్ష హోదా, భద్రతపై రాజకీయ లబ్ధికోసమే జగన్ హైకోర్టులో పిటిషన్ వేశారన్నారు. తెదేపా కార్యాలయంలో మంగళవారం ఆమె ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు. తనకు వచ్చిన వినతుల్లో గత ప్రభుత్వ హయాంలో జరిగిన భూదోపిడీ, దాడులు, అక్రమాల పైనే పెద్ద మిగతా 2లో..

## అందరూ తమకేసులే ముందంటే ఎలా ?

### ఎంత ఒత్తిడితో పనిచేస్తున్నామో గమినించారా!!
### న్యావాదుల తీరుపై సీజేఐ చంద్రచూడ్ అసహనం

న్యూఢిల్లీ,అగస్ట్6(సూర్య వాస్తవం): న్యాయవాదులపై సీజేఐ చంద్రచూడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పలువురు సుప్రీంకోర్టు న్యాయవాదులపై ప్రధాన న్యాయమూర్తి తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. కోర్టులు, న్యాయమూర్తులపై ఎంత మిగతా 2లో..



## వంద అన్న క్యాంటీన్లు..

### 15న రాష్ట్రంలో వంద అన్న క్యాంటీన్లు ప్రారంభం
### పురపాలక శాఖ మంత్రి నారాయణ వెల్లడి

అమరావతి,ఆగస్ట్6(సూర్య వాస్తవం): ఆగస్టు 15వ తేదీన రాష్ట్రంలో 100 అన్న క్యాంటీన్లు ప్రారంభించనున్నట్లు పురపాలక శాఖ మంత్రి నారాయణ వెల్లడించారు. 33 మున్సిపాలిటీల్లో మిగతా 2లో..



## వైసీపీపాలనలో ఏపీ అప్పులపాలైంది

### ఎపి పునర్నిర్మాణానికి కేంద్రం చేయూత
### ఆర్థిక బిల్లుపై చర్చలో లావు కృష్ణదేవరాయలు

న్యూఢిల్లీ,ఆగస్ట్6(సూర్య వాస్తవం): వైసీపీపాలనలో ఏపీ అప్పులపాలైందని తెలుగుదేశం పార్లమెంటరీ పార్టీ నేత లావు శ్రీ కృష్ణదేవరాయలు విమర్శించారు. అప్పుల భారం రాష్ట్రానికి గుదిబండగా మారిందన్నారు. మంగళవారం ఆయన ఆర్థిక బిల్లుపై చర్చ సందర్భంగా మాట్లాడుతూ.. మాజీ సీఎం జగన్ చేసిన అప్పులను పునర్వ్యవస్థీకరించాలని పేర్కొన్నారు. మిగతా 2లో..



## అభివృద్ధి దిశగా అడుగులేస్తున్న అమరావతి

- రాజధానిలో వేగంగా నిర్మాణ పనులు
- చంద్రబాబు నాయకత్వంలో అభివృద్ధిలో వేగం
- మీడియా సమావేశంలో రఘురామ వెల్లడి

న్యూఢిల్లీ,ఆగస్ట్6(సూర్య వాస్తవం): ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి అభివృద్ధి దిశగా అడుగులేస్తుందని ఉండి ఎమ్మెల్యే రఘురామ కృష్ణంరాజు వివరించారు. అమరావతిలో వేసిన రోడ్లను వైసీపీ నేతలు మాయం చేశారని ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్‌కు రూ.15 వేల కోట్ల మిగతా 2లో..

## మరోమారు అస్వస్థతకు గురైన అద్వానీ

### ఆస్పత్రికి తరలించి చికిత్స

న్యూఢిల్లీ,ఆగస్ట్6(సూర్య వాస్తవం): భాజపా సీనియర్ నేత, మాజీ ఉప ప్రధాని ఎల్‌కే అద్వాణీ మరోమారు అనారోగ్యానికి గురయ్యారు. మంగళవారం ఆయనను దిల్లీలోని అపోలో ఆసుపత్రిలో చేర్చినట్లు సన్నిహిత వర్గాలు వెల్లడించాయి. ప్రస్తుతం ఆయన పరిస్థితి నిలకడగా ఉందని, మిగతా 2లో..

## ఎస్సీ వర్గీకరణ తీర్పు
# దారుణం

మొదటిపేజీ తరువాయి..

ఉందని, దేశ పౌరుడిగా ధర్మాసనం తీర్పును వ్యతిరేకిస్తున్నానని అన్నారు. సుప్రీంకోర్టు న్యాయమూర్తులకు దేశం పేదరికం, కులాల గురించి తెలుసా అని ప్రశ్నించారు. సుప్రీంకోర్టులో ఉన్న న్యాయమూర్తులు సంపన్నులని, వారు పేద వర్గాల గురించి తీర్పు ఇస్తారా అని చింతా మోహన్ ప్రశ్నించారు. సుప్రీంకోర్టు న్యాయమూర్తులు ఎప్పుడన్న దళిత వాడల్లో తిరిగారా అని నిలదీశారు. ఎస్సీ వర్గీకరణపై న్యాయస్థానం అనాలోచిత, తల తిక్క తీర్పు ఇచ్చిందన్నారు. దేశంలో వెయ్యి ఉపకులాలు ఉన్నాయని.. ఎలా వర్గీకరణ చేస్తారని అన్నారు. వర్గీకరణపై కమిషన్ వేయాలని, కేంద్ర ప్రభుత్వానికి.. రాష్ట్రాలకు తలకాయ లేదని ఎద్దేవా చేశారు. సుప్రీంకోర్టు న్యాయమూర్తుల ఎంపికలో క్రిమిలేయర్ ఉందా అని ప్రశ్నించారు. సుప్రీంకోర్టులో 34 మంది జడ్జీలు ఉంటే.. అందులో దక్షిణాది రాష్ట్రాల నుంచి ఉండేది ఐదుగురేనా?.. మిగిలినవారు ఉత్తర భారత దేశం నుంచి వస్తారా? అని చింతా మోహన్ ప్రశ్నించారు. దక్షిణాది రాష్ట్రాల నుంచి ఐదుగురు న్యాయమూర్తులు ఉన్నారని, ఢిల్లీ, ముంబై నుంచి 10 మంది న్యాయమూర్తులు ఉంటారా? అన్నారు. ఇది క్రిమిలేయరా ఇక్కడ వర్గీకరణ ఉందన్నారు. దేశ సమైక్యతను దెబ్బతీసేవిధంగా ప్రధాని మోదీ నిర్ణయాలు తీసుకోవద్దని సూచించారు. రిజర్వేషన్లు జోలికి మోదీ వెళ్ళారని, షేక్ హసీనాకు పట్టిన గతి పట్టకుండా కేంద్రం రిజర్వేషన్ల జోలికి వెళ్ళొద్దని చింతా మోహన్ మరొకసారి సూచించారు.

## వంద అన్న క్యాంటీన్లు..

మొదటిపేజీ తరువాయి..

100 క్యాంటీన్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రాబోయే వారం రోజులు అన్న క్యాంటీన్లపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని కమిషనర్లకు సూచించారు. క్యాంటీన్ భవనాల్లో కిచెన్ ఏర్పాటు చేసే టీమ్‌తో సమన్వయం చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలోని మున్సిపల్ కమిషనర్లతో మంత్రి నారాయణ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మున్సిపల్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్ సింఘాల్, డైరెక్టర్ హరి నారాయణన్, ఉన్నతాధికారులు వీడియో కాన్ఫరెన్స్‌కు హాజరయ్యారు. అన్న క్యాంటీన్ల ఏర్పాటు, డ్రైన్‌లలో పూడిక తొలగింపుపై కమిషనర్లకు సూచనలు చేశారు. వివిధ ప్రాంతాల్లో క్యాంటీన్ భవనాల నిర్మాణం జరుగుతున్న తీరును పరిశీలించారు. డ్రైన్‌లలో పూడికతీత పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.

## వంశీ, కొడాలి నానిలను
# దాచిపెట్టిన పేర్ని

మొదటిపేజీ తరువాయి..

ఎక్కడ దాక్కున్నా వెతుకొచ్చి దోషులుగా నిలబెట్టేందుకు పోలీసు యంత్రాంగం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. ఎన్నికల ఫలితాలు పూర్తిగా రాకముందే కౌంటింగ్ కేంద్రం నుంచి వంశీ, కొడాలినాని పారిపోయా రని అన్నారు. జగన్ పిచ్చికి తగ్గట్టు తమ బందరు పిచ్చోడు పేర్ని నాని తయారయ్యాడన్నారు. సుపరిపాలన కోసం సీఎం వాట్సాప్ గ్రూప్‌లు పెట్టమనటాన్ని పేర్ని నానీ వక్రీకరిస్తున్నారని మండిపడ్డారు. కొడాలినాని, వంశీలను పేర్నినానినే దాచాడనే అనుమానాలు ఉన్నాయన్నారు. హైదరాబాద్‌లో అక్రమ ఆస్తులు కొనటానికి వెళ్తే ప్రజలు తరిమారని.. ఇలానే పేర్నినాని పిచ్చిప్రేలాపనలు పేలితే ఏపీ ప్రజలు కొట్టేందుకు సిద్ధంగా ఉన్నారని మంత్రి కొల్లు రవీంద్ర వ్యాఖ్యలు చేశారు.

## అంత నీచానికి దిగజారలేదు

తనను అప్రతిష్ట పాలుచేసే కుట్ర కేసు పెట్టడంపై ఎమ్మెల్సీ భరత్

కుప్పం,ఆగస్ట్6(సూర్య వాస్తవం): తిరుమల శ్రీవారి దర్శనం,పూజ టికెట్లు అమ్ముకునేంత దౌర్భాగ్యం తనకు పట్టలేదని అన్నారు వైఎస్సార్‌సీపీ కుప్పం ఎమ్మెల్సీ కేఆర్‌జే భరత్. తాను ఒక బ్యూరోక్రట్ ఫ్యామిలీ నుంచి వచ్చానని, తన తండ్రి ఒక ఐఎఎస్ అధికారి అని తెలిపారు. ఉన్నత విలువలతో బతికే వ్యక్తినని చెప్పారు. తన వద్ద మల్లికార్జున రావు అనే పీఆర్‌ఓ ఎవరూ లేరని, అసలు ఆ వ్యక్తి ఎవరో కూడా తెలియదని అన్నారు భరత్. కేవలం కుప్పంలో చంద్రబాబుపై పోటీ చేయడం, అక్కడ ఆయనను ఎదుర్కొంటూ రాజకీయాల్లో నిలబడుతున్నానన్న కక్షతోనే తనపై కేసులు నమోదు చేసి అప్రతిష్టపాలు జేసేందుకు ఈ కుట్ర చేస్తున్నారని మండి పడ్డారు. తనపై జరుగుతున్న కుట్రలను కచ్చితంగా ఎదుర్కొంట ానని పేర్కొన్నారు. అసలు తనపై ఫిర్యాదు చేసిన వారెవరు? పోలీసులు కేసులో రాసిన వాళ్లు ఎవరు? అవన్నీ ఆరా తీస్తానని చెప్పారు. పూర్తి వివరాలతో మళ్లీ మీడియా ముందుకు వస్తానని తన వీడియో సందేశంలో తెలిపారాయన.

## బంగ్లాదేశ్ పరిస్థితులపై
# కన్నేసి ఉంచాం

మొదటిపేజీ తరువాయి..

అలాగే ఆ దేశ మాజీ ప్రధాని షేక్ హసీనాతో భారత ప్రభుత్వం మాట్లాడిందన్నారు. మానవత్వ చర్యలో భాగంగానే ఆమెకు భారత్‌లో ఆశ్రయం ఇచ్చామని చెప్పారు. భవిష్యత్‌పై నిర్ణయం తీసుకోవడానికి ఆమెకు కొంత సమయం కావాలని భావిస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో లోక్‌సభలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. షేక్ హసీనాను గద్దె దింపడం వెనక విదేశీ కుట్ర ఏమైనా ఉందా..? అని ప్రశ్నించారు. దీనిపై ఇప్పుడే ఒక అంచనాకు రావడం తొందరపాటు అవుతుందని మంత్రి బదులిచ్చారు. 'అయితే, పాకిస్థాన్ దౌత్యవేత్త ఒకరు ఆందోళనలకు మద్దతుగా తన ప్రొ÷ల్ పిక్‌ను మార్చుకున్నారు' అని సమాధానం ఇవ్వడం గమనార్హం. ఇదిలాఉంటే.. హసీనా తన పదవికి రాజీనామా చేసి, దేశం వదిలివెళ్లిపోవడం వెనక అమెరికా హస్తం ఉందనే అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈమేరకు ఆమె కొన్ని నెలల క్రితం నర్మగర్భంగా సంకేతాలిచ్చారనే ప్రచారం జరుగుతోంది. ఆమె ప్రభుత్వానికి అమెరికాతో సత్సంబంధాలు లేకపోవడాన్ని దీనికి ప్రధాన కారణమనే భావిస్తున్నారు. బంగ్లాదేశ్‌లో నెలకొన్న రాజకీయ సంక్షోభంపై ఇవాళ భారత విదేశాంగ మంత్రి జైశంకర్ రాజ్యసభలో ప్రకటన చేశారు. ఫ్లయిట్ క్లియరెన్స్ కోసం హసీనా సర్కారు నుంచి అభ్యర్థన వచ్చినట్లు కేంద్ర మంత్రివెల్లడించారు. బంగ్లాలో శాంతి, భద్రతలు నెలకొనే వరకు ఆందోళన ఉండనున్నట్లు చెప్పారు. గడిచిన 24 గంటల నుంచి ఢాకా అధికారులతో టచ్‌లో ఉన్నామని, సున్నితమైన అంశాల గురించి చర్చించామన్నారు. బంగ్లాదేశ్‌లో ఉన్న భారతీయులతో సంప్రదింపులు జరుపుతున్నట్లు ఆయన చెప్పారు. భద్రతా దళాల నేతలతో చర్చలు జరిపిన తర్వాతనే బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనా రాజీనామా నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోందని మంత్రి జైశంకర్ వెల్లడించారు. చాలా తక్కువ సమయంలోనే .. ఇండియాకు వచ్చేందుకు ఆమె రిక్వెస్ట్ చేసినట్లు మంత్రి తెలిపారు. సోమవారం సాయంత్రం ఆమె ఢిల్లీకి చేరుకున్నట్లు చెప్పారు. బంగ్లాదేశ్‌లో జరుగుతున్న పరిణామాల గురించి వివరిస్తూ.. అక్కడ జరిగిన హింస, అస్థిరతపై ఆందోళన వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. 2024 జనవరి ఎన్నికల నాటి నుంచి బంగ్లాదేశ్‌లో పరిస్థితి ఆందోళనకంగా ఉందన్నారు. బంగ్లా రాజకీయాల్లో వర్గ పోరు పెరిగిందన్నారు.జూన్‌లో విద్యార్థి సంఘాల ఉద్యమం ఊపందుకుందని మంత్రి జైశంకర్ తెలిపారు. రోజు రోజుకూ హింస పెరిగిందని, పబ్లిక్ ఆస్తులను ధ్వంసం చేశారని, జూలై నెలలోనూ హింస కొనసాగినట్లు మంత్రి చెప్పారు.ఈ సమయంలోనే చర్చలు నిర్వహించాలని బంగ్లాను కోరినట్లు ఆయన వెల్లడించారు. సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చినా.. ప్రజలు మాత్రం ఆందోళనలు విరమించలేదన్నారు. షేక్ హసీనా వైదొలగాలన్న డిమాండ్ పెరిగిపోయిందన్నారు.

ఆగస్టు 4వ తేదీన ఆందోళనలు మరింత హింసాత్మకంగా మారినట్లు చెప్పారు. పోలీసులు, పోలీసు స్టేషన్లపై దాడులు పెరిగినట్లు చెప్పారు. దేశవ్యాప్తంగా ప్రభుత్వంతో సంబంధం ఉన్న నేతలకు చెందిన ప్రాపర్టీలను ఆందోళనకారులు నాశనం చేసినట్లు పేర్కొన్నారు. మైనార్టీలకు చెందిన వ్యాపారాలు, ఆలయాలపై కూడా అటాక్ జరిగినట్లు మంత్రి జైశంకర్ తన ప్రకటనలో తెలిపారు. ఆగస్టు 5వ తేదీన.. కర్ఫ్యూ ఉన్నా.. జనం రోడ్లపైకి వచ్చారు. దీంతో షేక్ హసీనా రాజీనామా నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఆ క్షణంలోనే తక్కువ సమయంలో ఇండియాకు వచ్చేందుకు హసీనా రిక్వెస్ట్ చేసినట్లు మంత్రి జైశంకర్ చెప్పారు. ఫ్లయిట్ క్లియరెన్స్ కోసం బంగ్లాదేశ్ అధికారుల నుంచి రిక్వెస్ట్ వచ్చినట్లు తెలిపారు.

## ఆందోళనల మాటున హిందూ ఆలయాల ధ్వంసం

మొదటిపేజీ తరువాయి..

పగులగొట్టారు. ఆ ప్రతిమలను కాల్చివేశారు.దేశంలో కొన్ని రోజులుగా కొనసాగుతున్న అల్లర్లు పతాక స్థాయికి చేరడంతో ప్రధాని పదవికి షేక్ హసీనా రాజీనామా చేశారు. ఉద్యోగాల్లో రిజర్వేషన్లు కల్పించేందుకు ఆమె చేసిన ప్రయత్నానికి వ్యతిరేకంగా మొదలైన ఉద్యమం చివరకు ఆమెనే గద్దె దింపింది. ప్రపంచంలోనే ఎక్కువ కాలం ప్రభుత్వాధినేతగా పనిచేసిన మహిళగా ఘనత వహించిన హసీనా ప్రజా ఉద్యమానికి జడిసి పదవిని వదులుకున్నారు. ఎన్నికల్లో తిరుగులేని ప్రజాతీర్పుతో అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే అవమానకర రీతిలో దేశాన్ని వీడి పరారయ్యారు. భారత్ చేరుకున్న ఆమె మరికొన్నిరోజుల పాటు ఇక్కడే ఉండనున్నట్లు తెలుస్తున్నది. రాజకీయ శరణార్థిగా యూకే ఆశ్రయం కోరినట్లు తెలుస్తున్నది. దీనిపై యూకే ప్రభుత్వం నుంచి అనుమతి రాగానే అక్కడికి వెళ్లనున్నారు. కాగా, రహస్య ప్రదేశంలో ఉన్న హసీనాను.. జాతీయ భద్రతా సలహాదారు అజీత్ దోభాల్ కలిశారు.



## అభివృద్ధి దిశగా అడుగులేస్తున్న
# అమరావతి

మొదటిపేజీ తరువాయి..

ఆర్థిక సాయం చేస్తామని కేంద్ర ప్రభుత్వం ప్రకటన చేసిందని గుర్తుచేశారు. కేంద్ర సంస్థలకు సీఎం చంద్రబాబు స్థలం కేటాయించారని, ఇప్పుడు రాజధానిలో నిర్మాణాలు వేగంగా జరుగుతున్నాయని ఎమ్మెల్యే రఘురామ పేర్కొన్నారు. మంగళవారం నాడు రఘురామ తన కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. ఏపీలో ప్రభుత్వం మారింది, చంద్రబాబు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో ముందుకు వెళ్తుందన్నారు. ప్రభుత్వం ఏర్పడి 55 రోజులు అవుతుందని గుర్తుచేశారు. సమయం ఇవ్వకుండా వైసీపీ నేతలు ప్రభుత్వంపై విమర్శలు చేయడం సరికాదని హితవు పలికారు. చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రంలో ఎన్నో సంక్షేమ పథకాలు అమలు అవుతున్నాయని తెలిపారు. జగన్ ప్రభుత్వం ఎంత అప్పు చేసిందో ఇంకా తెలియడం లేదని.. దీనిపై ఓ స్పష్టత రావాల్సి ఉందని చెప్పారు. చంద్రబాబుకు ఏపీని అభివృద్ధి చేసే సామర్థ్యం ఉందని ఎమ్మెల్యే రఘురామ తెలిపారు. అమరావతిలో గజం ఇప్పుడు 40 వేలు ఉంది. ప్రజలకు ప్రభుత్వంపై విశ్వాసం ఉంది. రాజధాని అమరావతి అని అందరికీ నమ్మకం కలిగింది. తెలంగాణలో రియల్ ఎస్టేట్ స్తబ్దత నెలకొంది. తెలంగాణలో రేట్లు 10 శాతం తగ్గాయి. దీనికి కారణం ఏపీలో చంద్రబాబు నాయుడు రావటం. చంద్రబాబు హయాంలో ఒక విజన్ ఉంది. గతంలో కొందరు కలెక్టర్లు వైసీపీకి ప్రభుత్వానికి తొత్తులుగా వ్యవహరించారు. ఐఏఎస్‌కు పూర్వవైభవం వచ్చేలా ఈ ప్రభుత్వం ఉంది. ఐఏఎస్‌లకు చంద్రబాబు గతంలో ఎక్కువ గౌరవం ఇచ్చే వారు. ఇప్పుడు ఎమ్మెల్యేలకు సమయం ఇస్తామని కూడా చెప్పారు. ఎమ్మెల్యేలను జగన్ గతంలో పట్టించుకోలేదు. అందుకే ఆయన11 సీట్లకే పరిమితం అయ్యారు. జగన్మోహన్ రెడ్డి నుంచి గతంలో అందరికీ ముప్పు ఉండేది. ఇప్పుడు జగన్‌కి ప్రజల నుంచి ఎలాంటి ముప్పు లేదని రఘురామ పేర్కొన్నారు. 900 వందల మంది సిబ్బందిని వేసుకుని జగన్ ఎక్కడికి వెళ్తాడు. జగన్‌ను ఎవరు ముట్టుకుంటారు...? పార్లమెంట్‌లో ప్రశ్నల సమయంలో ఎక్కువ సోది ఉండదు. పార్లమెంట్ ఏడాదికి పని దినాలు 90 రోజులు ఉంటాయి. గతంలో అసెంబ్లీ సగం రోజులు కూడా జరగలేదు. నియోజకవర్గంలో ఐదు రోజులు పాటు ఉంటూ, ప్రజా సమస్యలపై దృష్టి పెట్టాను. నియోజకవర్గంలో మంచినీటి సమస్యను పరిష్కారిస్తున్నా. స్కూల్స్ ఆధునీకరణ, హాస్టల్స్ , టాయిలెట్స్ నిర్మాణానికి ప్రజలంతా ముందుకు వస్తున్నారని రఘురామ పేర్కొన్నారు.

## వైసీపీపాలనలో ఏపీ
# అప్పులపాలైంది

మొదటిపేజీ తరువాయి..

ఈ సందర్భంగా ఏపీ ఆర్థిక పరిస్థితిపై వివరాలను ఆయన సభ దృష్టికి తీసుకువచ్చారు.'ఏపీలో రెవెన్యూ లోటు, అప్పుల భారం అధికంగా ఉంది. ఏపీపీ పునర్మిర్మాణానికి కేంద్రం చేయూత అందించాలి. ఆంధ్రప్రదేశ్ ఆర్థిక పరిస్థితిపై రాష్ట్ర ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేసింది. పార్లమెంటు సభ్యులందరికి ఏపీ ఆర్థిక పరిస్థితికి సంబంధించిన శ్వేతపత్రాలు ఇవ్వబోతున్నాం. రాష్ట్ర ఖర్చులు రూ.1.64లక్షల కోట్లు ఉండగా, రెవెన్యూ కేవలం రూ.1.45లక్షల కోట్లు మాత్రమే ఉంది. ఈ ఆర్థిక సంవత్సరంలో రూ. 19వేల కోట్ల లోటు స్పష్టంగా కనిపిస్తోంది. అప్పు 2019లో రూ. 3.75 లక్షల కోట్లు ఉంటే... అది 2024కి రూ. 9.74 లక్షల కోట్లకు చేరింది. గత ఐదేళ్ళలో13.5 శాతం నుంచి 10.5 శాతానికి వృద్ధి రేటు పడిపోయింది. వ్యవసాయ రంగం 16 శాతం నుంచి 10 శాతానికి దిగజారింది. మూలధన పెట్టుబడి వ్యయం 2014 నుంచి 2019 మధ్య రూ.60 వేల కోట్లు ఉండగా, గత ఐదేళ్లలో అది రూ.24 వేల కోట్లకు పరిమితమైంది. వైసీపీ పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో వెనుకబడింది. వృద్ధి రేటు దిగజారిపోయింది. వైసీపీ ప్రభుత్వం విచ్చలవిడి అప్పుల కారణంగా... రాష్ట్ర తలసరి అప్పు రెట్టింపు అయ్యింది. రాష్ట్రంలో ఒక్కొక్కరిపై తలసరి అప్పు రూ. 74 వేల నుంచి రూ. 1.44 లక్షలకు చేరింది. ద్రవ్యోల్బణం 4.5 శాతం నుంచి 6 శాతాన్ని మించి పోయింది. ఆర్థిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని కేంద్ర ఆర్థిక శాఖ ఏపీపై ప్రత్యేక దృష్టి సారించాలి. మిగిలిన రాష్ట్రాలతో ఆర్థిక వృద్ధి సాధించేందుకు సాయపడాలి. రాష్ట్ర పునర్నిర్మాణం కోసం కేంద్రంతో కలిసి పని చేస్తాం. దీర్ఘకాలిక క్యాపిటల్ గెయిన్స్‌పై పన్ను విధించే విషయంలో కేంద్రం పునరాలోచించాలి. ఆరోగ్య, బీమా పాలసీలపై విధిస్తున్న 18 శాతం జీఎస్టీని పూర్తిగా తీసివేయాలి. టెక్స్‌టైల్ రంగాన్ని ఆదుకునేందుకు పత్తి దిగుమతులపై సుంకాలు తగ్గించాలి.ఆర్థిక రంగం నుంచి గతంలో చెల్లించాల్సిన (రెట్రోస్పెక్టివ్) పన్నుల విధానాన్ని శాశ్వతంగా ఎత్తివేయాలి. ఇతర సభ్యులు చెబుతున్నట్లు ఏపీకి ప్రత్యేకంగా నిధులు ఏమీ ఇవ్వడం లేదు. ఈశాన్య, తూర్పు రాష్ట్రాలకు కలిపి అమలు చేసే... పూర్వోదయ పథకానికి రూ.62 వేల కోట్లు కేటాయించారు. కోస్తా విస్తీర్ణం ఎక్కువగా ఉండటంతో నిధులు ఎక్కువగా ఆయా జిల్లాలకు కేటాయిస్తారు' అని లావు శ్రీకృష్ణదేవరాయలు పేర్కొన్నారు.

# పెట్టుబడులే లక్ష్యం..



మొదటిపేజీ తరువాయి..

గూగుల్ %ఖ్రాూజ% హెడ్ సంజయ్ గుప్తాలతో సమావేశమయ్యాను. లోకల్ పార్టనర్లతో కలిసి యూట్యూబ్ అకాడమీ ఏర్పాటు చేయాలని ఆహ్వానించాం. కంటెంట్, స్కిల్ డెలవప్‌మెంట్, ఏఐ, సర్టిఫికేషన్ ప్రోగ్రామ్స్ వంటి వాటిపై ప్రత్యేకంగా అకాడమీలో పరిశోధనలు చేయవచ్చు అన్నారు..

అందుకే అమరావతిలో భాగమైన మీడియా సిటీలో యూట్యూబ్ అకాడమీని ఏర్పాటు చేయమని కోరినట్టు సోషల్ మీడియా వేదికగా పేర్కొన్నారు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు. కాగా, ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత.. గతంలో నిలిచిపోయిన రాజధాని అమరావతి పునర్ నిర్మాణంపై దృష్టిసారించిన సీఎం చంద్రబాబు.. మరోవైపు.. ప్రతిష్టాత్మక సంస్థలను కూడా ఆ రాజధానికి రప్పించే విధంగా ప్రయత్నాలు సాగిస్తోన్న విషయం విదితమే.

## మాజీ సిఎంకు
# తగిన భద్రత ఇచ్చాం

మొదటిపేజీ తరువాయి..

సంఖ్యలో ఫిర్యాదులు ఉన్నట్లు తెలిపారు. జగన్ బాధితులు.. పులివెందుల నుంచి ప్రజా దర్బార్‌కు వస్తున్నారని ఈ సందర్భంగా అనిత వెల్లడించారు. తనకు భద్రతను



పునరుద్ధరించాలని కోరుతూ జగన్ హైకోర్టును ఆశ్రయించడంపై విలేకర్లు అడిగిన ప్రశ్నకు అనిత స్పందించారు. 980 మంది అంటే ఒక చిన్న గ్రామంలో ఓటర్ల సంఖ్యంత. ఒక గ్రామ పంచాయతీ అంత సెక్యూరిటీ ఆయన అడుగుతున్నారు. మాజీ సీఎంగా ఆయనకు ఇవ్వాల్సిన భద్రతను ప్రభుత్వం కొనసాగిస్తోంది. సీఎంగా ఉన్నప్పుడు ఉన్నంత భద్రత ఇవ్వాలని అడుగుతున్నారు. అంత భద్రత ఎలా ఇస్తాం? భద్రత గురించి కోర్టులో పిటిషన్ వేసుకోండి.. కానీ ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేయడం తప్పు. కోడికత్తి దాడి జరిగిందని ఐదేళ్ల తర్వాత జగన్‌కు గుర్తొచ్చిందా? సీఎంగా ఉన్నప్పుడు ఆ కేసును ఎందుకు పరిష్కరించుకోలేకపోయారు? ఎన్నిసార్లు కోర్టు విచారణకు పిలిచినా.. ఏదో వంకతో హాజరు కాలేదు.. దీన్నిబట్టే ఆయనదంతా డ్రామా అని అర్థమవుతోంది. ప్రతిపక్ష హోదా కావాలంటే పది శాతం అసెంబ్లీలో సీట్లు ఉండాలనే విషయం జగన్‌కి తెలియదా?' అని నిలదీశారు. మాజీ సీఎం జగన్‌కు జడ్ ప్లస్ భద్రత ఉన్నా.. ఇంకా అభద్రతాభావం ఎందుకు అని మంత్రి నారా లోకేశ్ ప్రశ్నించారు. జగన్‌కు ప్రస్తుతం 58 మందితో భద్రత ఉందని లోకేశ్ 'ఎక్స్'లో పేర్కొన్నారు. జగన్ భద్రతలో రెండు ఎస్కార్ట్ బృందాలు..

10 మంది సాయుధ గార్డులతో భద్రత.. కాన్వాయ్‌లో రెండు అత్యాధునిక ల్యాండ్ క్రూజర్ బు÷-లలెట్ ప్రూఫ్ కార్లు ఉన్నాయని వివరించారు. ఇవి సరిపోక.. ఇంకా 986 మంది భద్రత ఎందుకు అడుతున్నారని లోకేశ్ ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం తనకు ఉన్న జడ్ ప్లస్ కేటగిరీ భద్రతను కుదించడాన్ని సవాలు చేస్తూ మాజీ సీఎం జగన్ హైకోర్టులో సోమవారం వ్యాజ్యం దాఖలు చేసిన నేపథ్యంలో లోకేశ్ ఈ వ్యాఖ్యలు చేశారు.

## అంత నీచానికి దిగజారలేదు

తనను అప్రతిష్ట పాలుచేసే కుట్ర కేసు పెట్టడంపై ఎమ్మెల్సీ భరత్

కుప్పం,ఆగస్ట్6(సూర్య వాస్తవం): తిరుమల శ్రీవారి దర్శనం,పూజ టికెట్లు అమ్ముకునేంత దౌర్భాగ్యం తనకు పట్టలేదని అన్నారు వైఎస్సార్‌సీపీ కుప్పం ఎమ్మెల్సీ కేఆర్‌జే భరత్. తాను ఒక బ్యూరోక్రట్ ఫ్యామిలీ నుంచి వచ్చానని, తన తండ్రి ఒక ఐఎఎస్ అధికారి అని తెలిపారు. ఉన్నత విలువలతో బతికే వ్యక్తినని చెప్పారు. తన వద్ద మల్లికార్జున రావు అనే పీఆర్‌ఓ ఎవరూ లేరని, అసలు ఆ వ్యక్తి ఎవరో కూడా తెలియదని అన్నారు భరత్. కేవలం కుప్పంలో చంద్రబాబుపై పోటీ చేయడం, అక్కడ ఆయనను ఎదుర్కొంటూ రాజకీయాల్లో నిలబడుతున్నానన్న కక్షతోనే తనపై కేసులు నమోదు చేసి అప్రతిష్టపాలు జేసేందుకు ఈ కుట్ర చేస్తున్నారని మండి పడ్డారు. తనపై జరుగుతున్న కుట్రలను కచ్చితంగా ఎదుర్కొంటానని పేర్కొన్నారు. అసలు తనపై ఫిర్యాదు చేసిన వారెవరు? పోలీసులు కేసులో రాసిన వాళ్లు ఎవరు? అవన్నీ ఆరా తీస్తానని చెప్పారు. పూర్తి వివరాలతో మళ్లీ మీడియా ముందుకు వస్తానని తన వీడియో సందేశంలో తెలిపారాయన.



## అందరూ తమకేసులే ముందంటే ఎలా ?


మొదటిపేజీ తరువాయి..

ఒత్తిడి ఉందో కనీసం అర్థం చేసుకోవాలని సీజేఐ అన్నారు. న్యాయవాదులు ఒక రోజు సీజేఐ స్థానంలో కూర్చుంటే ఎంత ఒత్తడితో పని చేస్తున్నామో అన్న విషయం తెలుస్తుందని చంద్రచూడ్ అన్నారు. ఒక్కరోజు తమ స్థానంలో కూర్చుంటే.. మళ్లీ జీవితంలో ఆ స్థానంలోకి రాకుండా పారిపోతారని సీజేఐ వ్యాఖ్యానించారు. ఈ క్రమంలో పలువురు న్యాయవాదుల తీరుపై భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై.చంద్రచూడ్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ప్రతిఒక్కరూ తమ కేసు ముందుగా విచారణ చేపట్టాలని కోరుతున్నారు గానీ.. న్యాయమూర్తుల మీద ఉన్న ఒత్తిడిని ఎవరూ పట్టించుకునే పరిస్థితుల్లో లేరన్నారు. మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ శిందే వర్గానికి చెందిన ఎమ్మెల్యేలపై అనర్హత వేసేందుకు స్పీకర్ నిరాకరించడాన్ని సవాల్ చేస్తూ శివసేన (యూబీటీ) సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. అయితే, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో దీనిపై ముందస్తు విచారణ చేపట్టాలని కౌన్సిల్ ధర్మాసనానికి అభ్యర్థించింది. అయితే, దీనికి సంబంధించిన పత్రాలు అందించేందుకు సమయం కావాలని ప్రతివాదులు కోరడంతో వచ్చే వారానికి వాయిదా వేసింది. దీంతో పిటిషనర్ తరఫు న్యాయబృందం అభ్యంతరం వ్యక్తంచేసింది. అంతకంటే ముందుగానే పిటిషన్‌ను విచారించాలని కోరింది. దీంతో సీజేఐ జస్టిస్ డి.వై.చంద్రచూడ్ ఆగ్రహానికి గురయ్యారు. ముంబై చెంబుర్ కాలేజీలో విద్యార్థినిలు బురఖా, హిజాబ్ రద్దు చేసిన వ్యవహారంపై విచారణ సందర్భంగా సీజేఐ ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రతి ఒక్కరూ తమ కేసు ముందుగా విచారణ చేపట్టాలని కోరుతున్నారని... కానీ న్యాయమూర్తుల మీద ఉన్న ఒత్తిడిని ఎవరూ పట్టించుకునే పరిస్థితుల్లో లేరని తెలిపారు. ప్రతి ఒక్క పిటిషన్‌పై విచారణ చేస్తామని.. దానికి ఒక తేదీని ఇస్తామన్నారు. ఆ విషయాన్ని అర్థం చేసుకోవాలి కానీ న్యాయమూర్తులను, కోర్టును శాసించవద్దు అని జస్టిస్ చంద్రచూడ్ తెలిపారు. దీనిపై కొందరు విద్యార్థులు బాంబే హైకోర్టును ఆశ్రయించగా.. జోక్యం చేసుకోవడానికి నిరాకరించింది. న్యాయమూర్తులు ఎఎస్ చందూర్కర్, రాజేష్ పాటిల్‌లతో కూడిన డివిజన్ బెంచ్ కళాశాల తీసుకున్న నిర్ణయంలో జోక్యం చేసుకోబోమని తెలిపారు. విద్యార్థులు హిజాబ్, నఖాబ్, బుర్కా, స్టోల్స్, క్యాప్‌లు, బ్యాడ్జీలు ధరించరాదని డ్రస్ కోడ్ విధిస్తూ చెంబూర్ ట్రాంబే ఎడ్యుకేషన్ సొసైటీ ఎన్‌జీ ఆచార్య, డీకే మరాఠే ఆదేశాలు జారీ చేశారు. ఈ ఆదేశాలను సవాలు చేస్తూ విద్యార్థులు ఈ నెల ప్రారంభంలో ముంబై హైకోర్టును ఆశ్రయించారు. తమ మతాచారాలను పాటించడం తమ ప్రాథమిక హక్కు అని కానీ చెంబూర్ ట్రాంబే కాలేజ్ నిర్ణయం దీనికి విరుద్ధమని పిటిషనర్లు పేర్కొన్నారు. నఖాబ్, బుర్కా, హిజాబ్‌లపై ఉన్న పరిమితిని ఉపసంహరించుకోవాలని వారు మొదట కళాశాల యాజమాన్యాన్ని, ప్రిన్సిపాల్‌ను అభ్యర్థించారు. అయితే కాలేజీ యాజమాన్యం మాత్రం వివక్ష లేకుండా పౌరులందరికీ విద్యను అందించాలనే స్ఫూర్తిని పెంపొందించడానికి ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలిపింది. బాంబే హైకోర్టు జోక్యం చేసుకోవడానికి నిరాకరించడంతో సుప్రీంకోర్టును ఆశ్రయించారు.

## మరోమారు అస్వస్థతకు గురైన అద్వానీ

మొదటిపేజీ తరువాయి..

వైద్యుల పర్యవేక్షణలో ఉన్నారని ఆసుపత్రి వర్గాలు వెల్లడించాయి. 96 ఏళ్ల అద్వాణీ వృద్ధాప్య సమస్యలతో బాధపడుతున్నారు. జూన్ చివర్లో కూడా ఆయన అస్వస్థతకు గురవడంతో ఎయిమ్స్‌లో చేర్చారు. యూరాలజీ వైద్యులు ఆయనకు చికిత్స అందించారు. ఆ తర్వాత జులై మొదటివారంలో మరోసారి అనారోగ్యానికి గురవడంతో అపోలో ఆసుపత్రిలో రెండు రోజుల పాటు చికిత్స తీసుకున్నారు. నవంబరు 8న అవిభక్త భారత్‌లోని కరాచీలో జన్మించిన అద్వాణీ సుదీర్ఘకాలం పాటు భాజపాలో పనిచేసి రాజకీయ కురువృద్ధుడిగా పేరుగాంచారు. ఈ ఏడాది కేంద్ర ప్రభుత్వం ఆయనను దేశ అత్యున్నత పౌరపురస్కారం 'భారతరత్న'తో సత్కరించిన సంగతి తెలిసిందే.



Truth of News
సూర్య వాస్తవం
http://www.suryavastavam.in

# సంపాదకీయం

## జిఎస్టీతో చేనేతకు ఉరి !

భారతదేశంలో ప్రతి సంవత్సరం ఆగస్టు 7ని జాతీయ చేనేత దినోత్సవంగా జరుపుకుంటారు. చేనేత కార్మికుల ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించడానికి, చేనేత పరిశ్రమను ప్రోత్సహించడానికి జాతీయ చేనేత దినోత్సవాన్ని జరుపుకుంటారు. ఈ రంగంలో ఎక్కువ మంది నేత కార్మికులు మహిళలే కాబట్టి, వారికి మద్దతు,కృతజ్ఞతలు తెలియజేయడానికి ఈ రోజు ఒక ముఖ్యమైన అవకాశం. జాతీయ చేనేత దినోత్సవాన్ని తొలిసారిగా 2015 ఆగస్టు 7న ప్రధాని నరేంద్ర మోదీ చెన్నైలో ప్రారంభించారు. 1905లో ఇదే రోజున కోల్‌కతాలో స్వదేశీ ఉద్యమం ప్రారంభమైన నాటి జ్ఞాపకార్థం ఈ దినోత్సవాన్ని పాటించడం దీనివెనుక ఉద్దేశం. అలాగే, చేనేత ఉత్పత్తుల నాణ్యతను నిర్ధారించడానికి, 'ఇండియా హ్యాండ్లూమ్ ముద్ర' 2015లో ఈ రోజున ప్రవేశపెట్టబడింది. భారతీయ చేనేత కార్మికుల ఆదాయాన్ని పెంచడం ఈ రోజు ప్రాథమిక లక్ష్యం. జాతీయ చేనేత దినోత్సవం సవాళ్లను ఎదుర్కొనే చేనేత నేత కార్మికులకు మద్దతు ఇవ్వడానికి పౌరులందరినీ కలిసి పనిచేయాలని ప్రోత్సహిస్తుంది. 1905లో కలకత్తాలో బాలగంగాధర తిలక్, బిపిన్ చంద్ర పాల్, లాలా లజపతిరాయ్ నాయకత్వంలో ప్రారంభమైన స్వదేశీ ఉద్యమంలో స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించాలనే చారిత్రాత్మక పిలుపుని కూడా జాతీయ చేనేత దినోత్సవం గుర్తు చేస్తుంది. జాతీయ చేనేత దినోత్సవాన్ని తొలిసారిగా 2015లో ప్రధాని నరేంద్ర మోదీ నిర్వహించారు. పశ్చిమ బెంగాల్‌లో ప్రారంభమైన స్వదేశీ ఉద్యమం బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా జరిగిన అతి ముఖ్యమైన తిరుగుబాటు. చేనేత కార్మికులు చేతితో బట్టలు నేస్తారు.ఒక చీర నేయాలంటే ఒక నేత కుటుంబం మొత్తం నెలల తరబడి శ్రమించాల్సి వస్తుంది. చేనేత కార్మికులు కష్టపడి పనిచేసినా వారికి తగిన ప్రతిఫలం లేక ప్రాధాన్యత ఇవ్వలేదు.అందుకే చేనేత పరిశ్రమ కుల్లిపోయే స్థితికి చేరుకుంది. భారతదేశంలో ఉపయోగించే వస్త్రాల్లో 15శాతం మాత్రమే చేనేత వస్త్రాలు. అటువంటి పరిస్థితిలో, నేత కార్మికులకు ప్రాముఖ్యత, ప్రతిఫలాన్ని అందించడానికి భారత ప్రభుత్వం 2015 నుండి ప్రతి సంవత్సరం ఆగస్టు 7వ తేదీని జాతీయ చేనేత దినోత్సవంగా నిర్వహించాలని నిర్ణయించింది. వ్యవసాయం తర్వాత, చేనేత పరిశ్రమ ఆర్థిక వ్యవస్థకు ప్రధాన స్తంభాలలో ఒకటిగా పరిగణించబడుతుంది. 70శాతం భారతీయ మహిళలు నేత కార్మికులుగా తమ సేవలను అందిస్తున్నారు; కాబట్టి ఈ రంగం ఉపాధికి అతిపెద్ద చిహ్నంగా మారుతోంది. జాతీయచేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని చేనేతపై జిఎస్టీ ఎత్తేయాలన్న డిమాండ్ వస్తోంది. జిఎస్టీ వాయింపులను కేంద్రం సవరించేదాకా చర్చించాల్సిన సమయమిది. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం కళ్లు తెరిచే వరకు అన్ని సందర్భాల్లోనూ చర్చించాలి. అలాగే లోక్‌సభలో సభ్యులు అన్నింటిని మించి ఇదే పెద్ద సమస్యగా చర్చకు తెరలేపాలి. జిఎస్టీ అనే పీడనుంచి ప్రజలను బయట పడేసేందుకు ఎన్‌డిఎ పక్షాలతో పాటు, ఇండియా కూటమి నేతలు కూడా పోరాడాల్సిన సమయమిది. జీవిత, ఆరోగ్య బీమా ప్రీమియంలపై వస్తు, సేవల పన్ను జిఎస్‌టి తొలగించాలన్న డిమాండ్ల వేళ ఆసక్తికర గణాంకాలను కేంద్రం పార్లమెంట్ ముందుంచింది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో ఒక్క ఆరోగ్య బీమా ప్రీమియంలపైనే రూ.8,263 కోట్ల జీఎస్టీ రూపంలో వసూలైనట్లు కేంద్రం పార్లమెంట్‌కు తెలిపింది. ఆరోగ్య బీమా, జీవిత బీమా పాలసీలపై జీఎస్టీని తొలగించాలని ఇటీవల కేంద్రమంత్రి గడ్కరీ.. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు లేఖ రాశారు. తృణమూల్ అధినేత్రి మమతా బెనర్జీ సైతం ఇదే తరహా విజ్ఞప్తి చేశారు. ఈ నేపథ్యంలో వీటిని తొలగించా లంటూ పలు విజ్ఞప్తులు వచ్చినట్లు పంకజ్ చౌధరి వెల్లడించారు. ఈ రెండు రకాల బీమా ప్రీమియంలపై ప్రస్తుతం 18 శాతం చొప్పున జీఎస్టీ వసూలు చేస్తున్నారు. జీఎస్టీ తొలగింపుపై కేంద్రం, రాష్ట్రాలతో కూడిన జీఎస్టీ కౌన్సిల్ నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఈ విషయం లో ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రులు తఓణం కౌన్సిల్ సమావేశానికి డిమాండ్ చేయాలి. ఇకపోతే మరో వాత చేనేతపై పడుతోంది. చేనేతపై జీఎస్టీ అనాలోచిత నిర్ణయంగానే చెప్పాలి. చేనేతను ప్రోత్సహించా ల్సిన సమయంలో జిఎస్టీ వేయడం వల్ల కార్మికులకు ఉపాధి కష్టంగా మారింది. మోదీ సర్కార్ నేతన్నల కడుపుకొడుతోందని వారు మండిపడ్డారు. టెక్స్‌టైల్, చేనేత రంగాలపై కేంద్రం నిరాసక్తత చూపుతోందని తప్పుబట్టారు. జౌళి రంగానికి, చేనేత కార్మికులకు బీజేపీ సర్కార్ పైసా సాయం చేయడం లేదనే విమర్శలు ఉన్నాయి. చేనేత, జౌళి రంగాల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని గతంలో తెలంగాణ మంత్రిగా కేటీఆర్ డిమాండ్ చేశారు. చేనేతపై జీఎస్టీ రద్దు చేయాలని, టెక్స్‌టైల్‌పై జీఎస్టీ తగ్గించాలని నేతన్నలు కూడా కోరుతున్నారు. చేనేత, జౌళి రంగాల సమస్యలపై పార్లమెంట్‌లో నిలదీయాల్సి ఉంది. దీనిపై పడుతున్న భారాన్ని చర్చించాలి. వ్యవసాయం తర్వాత అత్యధిక మందికి ఉపాధి కల్పిస్తోన్న రంగం ఏదైనా ఉందంటే అది కేవలం టెక్స్ టైల్ రంగమని చెప్పుకోవాలి. దేశంలో టెక్స్ టైల్, చేనేత రంగాలకు ప్రోత్సాహం కల్పించాల్సిన అసవరం గుర్తించాలి. శుష్క వాగ్దానాలు,రిక్త హస్తాలు అన్నట్టుగా వ్యవహరిస్తున్న మోడీ సర్కార్... తెలంగాణ నేతన్నల కడుపు కొడుతోందని కాంగ్రెస్ నేతలు మండిపడ్డారు. తెలంగాణ టెక్స్ టైల్ రంగానికి సాయం చేశామంటూ ప్రధాని మోడీతో పాటు కేంద్ర మంత్రులు చెప్పేవన్నీ అబద్దాలన్నారు. రాష్ట్ర టెక్స్ టైల్, చేనేత కార్మికులకు కేంద్ర ప్రభుత్వం నయాపైసా అదనపు సాయం చేయలేదని గతంలో కేటీఆర్ ఆరోపించారు. దేశంలోని ఎన్నో రంగాలను చేసినట్టుగానే టెక్స్ టైల్, చేనేత రంగాలను మోడీ నిర్వీర్యం చేశారన్నారు. అందుకే చేనేతపైన జీఎస్టీ వంటి అనాలోచిత నిర్ణయాలు తీసుకున్నారన్నారు. జాతీయ చేనేత అభివృద్ధి కార్యక్రమంలో భాగంగాహ్యాండ్లూమ్ క్లస్టర్ లను ఏర్పాటు చేయాల్సిన అసవరం ఉంది. చేనేత పైన జిఎస్టీ రద్దు చేయాలి లేదా టెక్స్ టైల్స్ పైన జీఎస్టీ తగ్గించాలని డిమాండ్ చేస్తున్నారు. దేశంలోని చేనేత కార్మికులపై కేంద్రానికి ప్రేమ ఉంటే ఈ అగస్టు 7తేదిన జరిగే జాతీయ చేనేత దినోత్సవం నాటికి టెక్స్ టైల్స్, చేనేత రంగంలో ఉన్న అన్ని సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నారు.

## ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టిన వ్యక్తి జగన్

### ప్రజాస్వామ్యాన్ని అమ్ముకున్న చంద్రబాబు
### ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓట్లు కొనేందుకు కుట్ర: బొత్స

అనకాపల్లి,ఆగస్ట్6(సూర్య వాస్తవం): ప్రజాస్వామ్యాన్ని నమ్మిన వ్యక్తి వైఎస్ జగన్ అని.. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిన వ్యక్తి చంద్రబాబు అంటూ వ్యాఖ్యానించారు మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ. మంగళవారం ఆయన నర్సీపట్న నియోజకవర్గ ఎంపీటీసీ, జడ్పీటీసీ సభ్యులతో సమావేశమయ్యారు. ఈ భేటీలో మాజీ మంత్రులు బూడి ముత్యాల నాయుడు, కారుమూరి నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యేలు ధర్మశ్రీ, ఉమా శంకర్ గణేష్ తదితరులు పాల్గొన్నారు.వైఎస్సార్‌సీపీకి 600 పైగా సభ్యుల బలం ఉందని.. కూటమికి 200 మంది సభ్యుల బలం మాత్రమే ఉందని బొత్స అన్నారు. రెండు పార్టీల మధ్య 400 ఓట్లు తేడా ఉందన్నారు. "ఎంపీటీసీ జెడ్పీటీసీల గౌరవాన్ని కాపాడే బాధ్యత మాది. డబ్బుతో ఓట్లు కొనాలని చంద్రబాబు చూస్తున్నారు. ఓట్లు కొనడం ప్రజా స్వామ్యంలో మంచి పద్దతి కాదు. గతంలో టీడీపీ కంటే 50 ఓట్లు తక్కువగా ఉంటే పోటీ నుంచి తప్పుకున్నాము" అని బొత్స పేర్కొన్నారు."సంపద సృష్టిస్తానని చంద్రబాబు చెప్పారు.. ఎన్నికల తరువాత రాష్ట్ర ఖజానా ఖాళీ అయిందని చెపుతున్నారు.. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఎలా ఉందో ఎన్నికలకు ముందు చంద్రబాబుకు తెలియదా?" అంటూ మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ ప్రశ్నించారు.

## ఎపిని ఆర్థికంగా కేంద్రమే ఆదుకోవాలి

న్యూఢిల్లీ,ఆగస్ట్6(సూర్య వాస్తవం): ఆర్థిక కష్టాల్లో ఉన్న ఆంధ్రప్రదేశ్‌కు కేంద్రం చేయూత ఇచ్చి ఆదుకోవాలని తెదేపా పార్లమెంటరీ పార్టీ నేత లావు శ్రీకృష్ణదేవరాయులు కోరారు. రాష్ట్ర ఆర్థిక దుస్థితిని తెలియజేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే శ్వేతపత్రం విడుదల చేసిందని.. ఈ ప్రతులను లోక్‌సభ, రాజ్యసభ సభ్యులందరికీ అందజేస్తామని చెప్పారు. మంగళవారం ఆయన లోక్‌సభలో ప్రసంగిస్తూ.. ఏపీ ఆర్థిక కష్టాలతో కొట్టుమిట్టాడుతోందని.. ఆ కష్టాల నుంచి కేంద్రమే గ్టటెక్కించి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. రైతులు, చేనేత కార్మికులను మరింతగా ఆదుకోవాలని కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. దేశంలో ఆక్వా ఎగుమతులు 70శాతం ఏపీ నుంచే జరుగుతున్నాయన్న ఆయన.. పీఎం మత్స్య సంపద యోజన కింద ఆక్వా రైతులను ప్రోత్సహించాలని కోరారు.

## నాసిరకంగా సాగుతున్న రూ 8 కోట్ల కాజ్ వే పనులు

- ఓవైపు నీరు పారుతున్న సిమెంట్ వర్క్ పనులు
- పనుల వద్ద కానరాని ఇంజనీరింగ్ అధికారులు
- కోట్లాది రూపాయల పనుల వద్ద వర్క్ ఇన్స్పెక్టర్ ఆరా

రాయచోటి (సూర్య వాస్తవం): అన్నమయ్య జిల్లా రాజంపేట నియోజకవర్గ పరిధిలోని వీరబల్లి మండలంలో పుల్లగూర గండి వద్ద మాండవ్య నదిపై సుమారు 8 కోట్ల రూపాయలతో కాజ్ వే పనులు నాసిరకంగా జరుగుతున్నట్లు సమీప గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు. నదిపై కోట్లాది రూ. వెచ్చించి చేసే పనులు పర్మినెంట్ పనులు చేస్తే



బాగుంటుందని, ఆ ప్రాంత రైతులు గత కొన్ని రోజుల క్రితం కూడా సమీప గ్రామ ప్రజలు అక్కడికి వచ్చిన అధికారులతో ఆరోపణలు చేసిన సంఘటనలు తెలిసిందే అయినప్పటికీ సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులు కుమ్మక్కై ఎనిమిది కోట్ల రూ. తో నిర్మించే బొంగులతో కాజ్వే నిలుస్తుందా అంటూ చుట్టు పక్క గ్రామ ప్రజలు పెదవి విరుస్తున్నారు. అంతేకాకుండా నదిలో నిర్మించే కాజ్వే ఓవైపు నీరు పోతున్నప్పటికీ నీటిలోనే సిమెంటు కంకర మిక్స్ చేసి నీటిపైనే కాంక్రీట్ వేస్తూ ఉండడంతో అది ఎన్నాళ్లు నిలబడుతుంది అంటూ ఆ రహదారిన వచ్చి పోయే రైతులు ఆరోపిస్తున్నారు. పనుల వద్ద సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు ఉండాల్సి ఉండగా కేవలం వర్క్ ఇన్స్పెక్టర్ ని మాత్రమే ఏర్పాటు చేసి ఇంజనీరింగ్ అధికారులు వస్తిమయ్య పోతిమయ్య అంటూ ఉండడంతో, పనులు ఎలా నాణ్యతగా ఉంటాయో అధికారులే ఆలోచించుకోవాల్సి ఉంటుందని పలువురు వాపోతున్నారు. గతంలో కూడా వీరబల్లికి సమీపాన పోలుచెన్నారెడ్డి పల్లికి వెళ్లే దారిలో మాండవ్య నదిపై ఇలాంటి బొంగులతోనే కాజ్వే ఏర్పాటు చేయడంతో పూర్తిస్థాయిలో కొట్టుకుపోయిందని, అదేవిధంగా పోలుచెన్నారెడ్డి పల్లె నుంచి వంగిమలకు వెళ్లే రహదారి మధ్యలో నదిపై ఇలాంటి కాజ్ వే





ఏర్పాటు చేయడంతో పూర్తిస్థాయిలో కొట్టుకుపోయిందని, ఇలా కోట్లాది రూ. వెచ్చించి ఇలాంటి బొంగులతో కూడిన కాజీవే చేయకుంటే శాశ్వతంగా బ్రిడ్జి ఏర్పాటు చేస్తే బాగుంటుందని సమీప గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## హిరోషిమా డే

ప్రొద్దుటూరు (సూర్య వాస్తవం): స్థానిక మోడెంపల్లి మున్సిపల్ ఉర్దూ హైస్కూల్ నందు జేవీవీ జిల్లా అధ్యక్షుడు పోలంకి శ్రీరాములు ఆధ్వర్యంలో మంగళవారం హిరోషిమా డే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు హిరోషిమా డే విశిష్ట గురించి, జరిగిన పరిణామాలపై జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. సైన్స్ ఫలితాలను విశ్వ మానవ శాంతి, సౌకర్యమైన అవసరాలకు, పర్యావరణాన్ని పరిరక్షించేందుకు, జీవితాలను సౌకర్యవంతం, శ్రామిక, శ్రమజీ వరకు సహాయపడే యంత్రాలను, విద్య, ఆరోగ్య, రవాణా, విద్యుత్తు రంగాలను మెరుగుపరిచే దిశగా శాస్త్రీయ విజ్ఞానం ఉపయోగ పడాలని తెలిపారు. కొందరి స్వార్ధ ప్రయోజనాల కొరకు, ప్రభుత్వ పాలకులు, పెట్టుబడి వర్గాలు సైన్స్ ఫలితాలను, ఆవిష్కరణలను, ఉత్పత్తులను ప్రపంచ గుత్తాధిపత్యం కొరకు ప్రయత్నమే ఈ హిరోషిమా దినం అని వివరించారు. 1944 ఆగస్టు 6వ తేదీ ఉదయం 8. 15 కు అమెరికన్లు ఫ్లుటోనియం 239 బాంబింగ్ వేయడం జరిగిందని, ఈ దుర్ఘటనలో దాదాపు 1 లక్ష నుండి 1. 6 లక్షల సామాన్య, అమాయక ప్రజలు మరణించారని, 3 లక్షల మంది క్షతగాత్రులు, రోగ పీడితులు, క్షయ వ్యాధితో దీర్ఘ అనారోగ్యంతో ఇప్పటికీ బాధపడుతున్నారని తెలియజేశారు. రెండవ ప్రపంచ యుద్ధ సమయం 1941-45 అప్పటి అమెరికా అధ్యక్షుడు రోజెవెల్ట్, 1921లో నోబెల్ పురస్కారం గ్రహీత సలహా మేరకు, మన్హట్టన్ ప్రాజెక్టు కోసం తీర్మానించి, దానికి "ఓపెన్హీమర్" ఆధ్వర్యంలో అధునాతన న్యూక్లియర్ బాంబ్ కనిపెట్టడం, మెక్సికో ఎడారిలో ప్రయోగం విజయవంతం అవడంతో ముందుకు సాగారని తెలిపారు. ఈ రోజు అన్ని దేశాలు న్యూక్లియర్ ఆయుధాలు తయారు చేసుకొన్నాయని, ప్రతి దేశంలో నిల్వ ఉంచుకొన్నారని, స్వార్థం, ద్వేషాలు, పగలు, ఈర్ష్యలు, ప్రతీకారాలు, దేశ సరిహద్దులలో




నెలకొని, ఇంకా పెంచుకొన్నాయని, యూఎన్ఓ నామ మాత్రంగా తన బాధ్యత వ్యవహరిస్తోందని, సమస్య - పరిష్కారం దిశగా అన్ని దేశాలు కూర్చొని పరిశీలన చేసి, విచారణలు జరపడం సాధ్యం కావడం లేదని, కళ్ల ముందే రష్యా - ఉక్రెయిన్ యుద్ధం జరిగి, పరిణామాలు చూశామని, పాలస్తీనా - ఇస్రేల్ యుద్ధం ఇంకా చూస్తూ ఉన్నామని వివరించారు. మన సైన్స్, శాస్త్రజ్ఞుల ఆవిష్కరణలు, ఫలితాలు మానవ శ్రేయస్సుకు, శాంతికి, సౌకర్య శ్రమజీవుల పారిశ్రామిక ఉత్పత్తికి, విద్యార్థుల మెద్దస్సు పెంచే ప్రయోగాలతో కూడుకొన్న విద్య, మెరుగైన ఆరోగ్య పద్ధతులు, రవాణా, పర్యావరణ కాలుష్యము నివారణ దిశగా అడుగులు ముందుకు సాగాలని సూచించారు. విద్యార్థులైన మన దేశాన్ని మంచి వైపు సాగేలా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి హెడ్ మిస్ట్రెస్ యు మునెమ్మ, సి. అమరావతి, డ్రిల్ మాస్టర్ ప్రశాంత్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

## దాడులు ఆపి పాలనపై దృష్టిపెట్టండి

మొదటిపేజీ తరువాయి..

కోరారు."రాష్ట్రంలో వ్యవసాయం దుర్భర స్థితిలో ఉంది. మేనిఫెస్టోలో చెప్పిన హామీలు ఇప్పటి వరకు ఒక్కటి కూడా అమలు చేయలేదు. రైతులకు ఇవ్వాల్సిన రైతు భరోసా ఇవ్వలేదు. రైతులు,బడులకు పొయే పిల్లలని మోసం చేశాడు.ఫీజు



రీయింబర్స్ మెంట్ తీసుకుంటున్న పిల్లలు ఇబ్బందులు పడుతున్నారు.రాష్ట్రంలో ఫీజులు కట్టలేని పరిస్థితిని ప్రభుత్వం తీసుకువచ్చింది. ఇచ్చిన హామీలు అమలు చేయకుండా దాడులు చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. వైసీపీ అధికారంలో ఉండగా ఇచ్చిన ప్రతి హామీని అమలు చేశాం" అని జగన్ తెలిపారు. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ గాడి తప్పింది. ఏంజరుగుతుందో కూడా తెలియని పరిస్థితి రాష్ట్రంలో వచ్చింది. రౌడీయిజం పెరిగి పోయింది. దాడులు జరుగుతున్నాయి. రాష్ట్రం, దేశం దృష్టికి దాడుల అంశాన్ని తీసుకువెళ్తాను. ఏపీ హైకోర్టు, సుప్రీం కోర్టు తలుపు తడతా. రాష్ట్రంలో జరుగుతున్న అన్యాయాలను అన్ని పక్షాల దృష్టికి తీసుకువెళ్తా" అని జగన్ వార్నింగ్ ఇచ్చారు.కేవలం ఆధిపత్యం చాటడం కోసం ఒక పథకం ప్రకారం నవాబ్‌పేట్ దాడి ఘటన జరిగిందని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. దాడిలో గాయపడిన వైఎస్సార్‌సీపీ కార్యకర్తలిద్దరినీ మంగళవారం సాయంత్రం విజయవాడ ఆస్పత్రిలో జగన్ పరామర్శించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. "నవాబ్‌పేటలో ప్లన్ ప్రకారమే కర్రలతో కొట్టారు. సుమారు 20 మంది కలిసి దాడి చేశారు. ఇలాంటి ఘటనలతో చంద్రబాబు ఏం సాధిస్తారు?. జగన్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మిమ్మల్ని ఆదుకుంటూ వచ్చాడు. కానీ, ఇప్పుడు రాపష్ట్రంలో లా అండ్ ఆర్డర్ పూర్తిగా అదుపు తప్పింది. చివరకు.. మహిళలు, చిన్నారులపైనా అఘాయిత్యాలు జరుగుతున్నాయి. ఇష్టం వచ్చినట్లు దాడులు చేస్తున్నారు. ప్రభుత్వాన్ని మరోసారి హెచ్చరిస్తున్నా.. దాడులు ఆపాలి. ఇప్పటికైనా గవర్నర్ జోక్యం చేసుకోవాలి. గ్రామస్థాయి నుంచి భయానక పరిస్థితి కల్పిస్తున్నారు. ఈ అరాచకాలను రాజకీయ పక్షాలకు వివరించాం. జాతీయ స్థాయి నాయకుల దృష్టికి తీసుకెళ్లాం. ఇప్పుడు గవర్నర్ దృష్టికి తీసుకెళ్తాం. హైకోర్టుకు.. అవసరమైతే సుప్రీం కోర్టు దాకా వెళ్తాం. ప్రజల్లో కొత్తగా ప్రభుత్వం మీద వ్యతిరేకతకు కాస్తో కూస్తో టైం పడుతుంది. కానీ, చంద్రబాబు మీద వ్యతిరేకత చాలా వేగంగా పెరిగిపోతోంది. ముఖ్యమంత్రిగా



ఉన్న వ్యక్తి పాలన మీద దృష్టి పెట్టడం లేదు. మేనిఫెస్టోలో హామీల్ని నెరవేర్చడం లేదు. దాడుల్ని ప్రొత్సహిస్తున్నారు. స్కూళు ,, ఆస్పత్రుల్ని నిర్వీర్యం చేస్తున్నారు. రైతులకు పెట్టుబడి సాయం చేస్తానని మోసం చేశారు. పిల్లలను, అక్కాచెల్లెమ్మలను, తల్లులను.. ఇలా అందరినీ మోసం చేస్తున్నారు. పిల్లలు చదువుకునేందుకు ఇబ్బందులు పడుతున్నారు. జగన్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు.. ఇవేవీ జాప్యం కాలేదు. నంద్యాల ోనూ ఈ మధ్య రాజకీయ హత్య జరిగింది. ఈ శుక్రవారం అక్కడికి వెళ్తున్నా. ఇవాళ మీరు అధికారంలో ఉండొచ్చు. రేపు మేం అధికారంలోకి వస్తాం.ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే.. అప్పుడు ఆగమన్నా మా కార్యకర్తలు ఆగే పరిస్థితి ఉండదని వైఎస్ జగన్ హెచ్చరికలు జారీ చేశారు.

## డీజేఎఫ్ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షుడిగా నారుపల్లె జగన్ మోహన్ రెడ్డి



దువ్వూరు (సూర్య వాస్తవం): డెమోక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జర్నలిస్ట్ యూనియన్ వైఎస్సార్ కడప జిల్లా అధ్యక్షుడిగా సూర్య వాస్తవం పత్రిక జర్నలిస్ట్ నారుపల్లె జగన్ మోహన్ రెడ్డిని నియమించినట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు యరమల కిషోర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా కిషోర్ రెడ్డి మాట్లాడుతూ.. అక్రిడేషన్ కార్డు లేని జర్నలిస్ట్ కి. ఇంటి స్థలాలతో పాటు ప్రభుత్వ పథకాలు అందించాలని, జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలపై అలుపెరగని పోరాటం చేస్తూ చిన్న పత్రిక, పెద్ద పత్రిక అనే బేధం లేకుండా జర్నలిస్టుల హక్కులను కాపాడటమే డెమొక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ యూనియన్ ముఖ్య ఉద్దేశమని అన్నారు. ఏ యూనియన్ తో అయినా కలిసి జర్నలిస్టుల సమస్యలపై పోరాటం చేసేందుకు ముందుంటామని అని ఆయన పేర్కొన్నారు. డీజేఎఫ్ జిల్లా అధ్యక్షుడుగా ఎన్నికైన జగన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ తనను డీజేఎఫ్ యూనియన్ జిల్లా అధ్యక్షుడిగా ఎంపిక చేసిన రాష్ట్ర అధ్యక్షుడు కిషోర్ రెడ్డికి రాష్ట్ర యూనియన్ నాయకులకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని తెలిపారు. జిల్లాలోని జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించేందుకు కలిసి పని చేస్తామన్నారు. వైఎస్ఆర్ జిల్లాలో డెమొక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ యూనియన్ ను బలోపేతం చేసినందుకు కృషి చేస్తానని అన్ని మండలాలలో కమిటీలు నియమిస్తామని తెలిపారు.

## ప్రతిపక్షనేతగా కూడా జగన్ అనర్హుడు

మొదటిపేజీ తరువాయి..

కూడా ఉండటానికి మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి అర్హత లేదని ప్రజలు ప్రజా తీర్పు ఇచ్చారని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు గుర్తుచేశారు. అయినా ప్రతిపక్ష హోదా కావాలని, భారీగా భద్రత కావాలని కోరుకోవడం దుర్మార్గం తప్ప మరోటి కాదన్నారు. ఇప్పటికి జగన్ పద్ధతిలో మార్పు రావడం లేదని మంత్రి నిమ్మల విమర్శించారు. ఆఫ్ఘనిస్తాన్, అమెరికాను బెదిరించినట్లు ప్రభుత్వాన్ని జగన్, వైసీపీ నేతలు బెదిరిస్తున్నారని ఆరోపించారు. జగన్ సింహం అని ఆ పార్టీ నేతలు అన్నారని... వైసీపీ నేత సజ్జల రామకృష్ణారెడ్డి ఒక విషసర్పం ఇద్దరు క్రూరమైన ప్రవృత్తి గలవారని ఆక్షేపించారు. సకల శాఖ మంత్రిగా సజ్జల వైసీపీ ప్రభుత్వంలో పని చేశారని గుర్తుచేశారు. అమరావతిలో నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడారు. జగన్ ఆయన పద్ధతిపై ఆత్మ పరిశీలన చేసుకోవాలని హితవు పలికారు. పరామర్శల పేరుతో ప్రభుత్వాన్ని విమర్శించే హక్కు ఆయనకు లేదని అన్నారు. ఆస సుధాకర్, డ్రైవర్ సుబ్రహ్మణ్యంలను ఎలా చంపారో అందరికీ తెలుసునని చెప్పారు. ప్రజాదర్బార్ ద్వారా ప్రజా సమస్యలను పరిష్కరించే వీలు ఉంటుందని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలు నేరుగా సమస్యలను తెలియజేసే అవకాశం ఉంటుందని వివరించారు. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని వెల్లడించారు. ప్రభుత్వం దగ్గర అభివృద్ధికి సరిపడినంతా నిధులు లేకపోయినా ప్రజా సంక్షేమానికి కట్టుబడి పని చేయాలని అధికారులకు సూచించారు. మంత్రి లోకేష్ తన శాఖలో మంచిపేరు సంపాదించారని తెలిపారు. అందుకే ఆయనపై అక్కసుతో మాజీ మంత్రి పేర్ని నాని విమర్శలు చేస్తున్నారని ధ్వజమెత్తారు.రాష్ట్రంలో రిజర్వాయర్‌లు అన్నీ జలకళను సంతరించుకున్నాయని మంత్రి నిమ్మల రామానాయుడు వెల్లడించారు. జూలై నుంచే పోతిరెడ్డిపాడు ద్వారా నీటిని అందిస్తున్నామని తెలిపారు. రాయల సీమకు తాగు, సాగు నీరు పుష్కలంగా అందిస్తున్నామని అన్నారు. నాగార్జున సాగర్ పరిధిలో సురక్షితమైన తాగునీరు అందిస్తున్నామని చెప్పారు. శ్రీశైలం, నాగార్జునసాగర్, ప్రకాశం బ్యారేజ్ వద్ద జలకళ సంతరించుకుందని వివరించారు. వరద నీరు సముద్రంలోకి వెళ్లకుండా ట్యాంక్‌లు నింపుకోవాలని సూచించారు. కొన్ని కాల్వల్లో వృక్షాలు నిండి ఉన్నాయని తెలిపారు. ఆయా జిల్లాల కలెక్టర్‌లు ఆయకట్టు ఆఖరి ఎకరం వరకు నీరు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇరిగేషన్ శాఖను జగన్ ప్రభుత్వంలో ఐదేళ్లు మూత వేశారని ఆరోపించారు. ఐదేళ్లలో ఇరిగేషన్ అధికారులు తమ పనులే మర్చిపోయిన పరిస్థితి ఉందని మంత్రి నిమ్మల రామానాయుడు ఎద్దేవా



చేశారు. నీటి విడుదల విషయంలో కృష్ణా బోర్డు ఎస్ఈ నిర్లక్ష్యం చేస్తున్నారని చెప్పారు. గతంలో పట్టిసీమ, కృష్ణా, బ్యారేజ్ వద్ద నీటిను రెండు కెనాళ్ల ద్వారా పంపమని, అయితే ఇప్పుడు అలా ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు. ప్రజాప్రతినిధులు, రైతులు వద్ద ఫీడ్ బ్యాక్ వచ్చిందని చెప్పారు. ఎంత నీరు విడుదల చేస్తున్నారని అడిగితే లేని పోని సాకులు చెబుతున్నారని మండిపడ్డారు. నిన్న గట్టిగా అధికారులను ప్రశ్నిస్తే 11 వేల క్యూసెక్కుల నీరు మాత్రమే వదిలామని చెప్పారని అన్నారు. ప్రకాశం బ్యారేజ్‌లో ఉన్న నీటిని ఉపయోగించలేదని పై నుంచి విడుదల చేయలేదని అన్నారు. ఈ విషయంపై సీరియస్‌గా ఉన్నామని, ఎస్ఈ ప్రసాద్ బాబును ఈఎన్సీకి సరెండర్ చేయాలని అదేశించామని అన్నారు. నిర్లక్ష్యంతో ఉన్నఅధికారులను వదిలేది లేదని హెచ్చరించారు. ఈ శాఖకు అనుగుణంగా అధికారులు పని చేయాల్సి ఉందని సూచించారు. నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని వార్నింగ్ ఇచ్చారు. డిపార్ట్‌మెంట్ విషయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎప్పటికప్పుడు తమకు సలహాలు, సూచనలు ఇస్తున్నారని అన్నారు. ప్రతి నీటి చుక్కను సద్వినియోగం చేయాలని చూస్తున్నామని, అయితే కొన్ని చోట్లా గండ్లు పడుతున్నాయని మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు. వర్షాలు బాగా పడడంతో రాష్ట్రంలో అన్ని ప్రాజెక్టులు నిండుతున్నాయని రామానాయుడు అన్నారు. ఎన్నడూ లేనంతగా అన్ని ప్రాజెక్టుల్లో పూర్తి స్థాయి నీటి మట్టాలు ఉన్నాయని తెలిపారు. రాయలసీమకు సాగు, తాగు నీరు అందిస్తున్నాం. ముందుగా రిజర్వాయర్లు, చెరువులు, కుంటలు నింపుతున్నాం. జగన్ ఐదేళ్ల కాలంలో కాల్వల్లో పూడికలు కూడా తీయలేదు. కాల్వలకు మరమ్మతులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించాం. జగన్ ప్రభుత్వంలో ఇరిగేషన్ శాఖ అధికారులకు పనిలేకుండా పోయిందని విమర్శించారు. ఈస్ట్, వెస్ట్ కెనాల్ ఎస్ఈ ప్రసాద్‌బాబుపై మంత్రి అసహనం వ్యక్తం చేశారు. నీటి విడుదలలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఎస్ఈ బదిలీకి మంత్రి ఆదేశించారు.

## కేసీ కెనాల్లో మురుగు నీటిని వదిలితే చర్యలు తప్పవు

చెన్నూరు (సూర్య వాస్తవం): కేసీ కెనాల్ కు ఇరువైపులా ఉన్న కాలనీ వాసులు తమ బాత్రూములకు సంబంధించిన మురుగు నీటిని కేసీ కెనాల్ కాలువలోకి వదలరాదని, అలా వదలడం వల్ల కేసీ కెనాల్ నీరు కలుషితమై పంటలు దెబ్బతిని రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, అలాగే పశువులకు కూడా ఇబ్బందికరంగా ఏర్పడుతుందని, కాలనీ వాసులు తమ బాత్రూములకు సంబంధించిన మురుగు నీటిని డ్రైనేజిలలోనికి కానీ, లేదా



ఇంకుడు గుంతలు తీసుకొని అందులోనికి వదులుకోవడం కానీ చేయాలని, అలా చేయని యెడల చర్యలు తప్పవని కేసీ కెనాల్ ఏఈ, పంచాయతీ కార్యదర్శి రామ సుబ్బారెడ్డి లు కాలనీ వాసులను హెచ్చరించారు. మంగళవారం కమలాపురం శాసనసభ్యుడు పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి ఆదేశాల మేరకు కేసీ కెనాల్ కాలువకు ఇరువైపులా ఉన్న రాజుల కాలనీ, సరస్వతి నగర్, లక్ష్మీ నగర్, గాంధీనగర్, శ్రీరామ్ నగర్ కాలనీల వాసులకు తమ ఇండ్ల నుండి వచ్చే మురుగు నీరు విషయంపై అవగాహన కల్పించారు, తమ బాత్రూముల నుండి వచ్చే మురుగు నీటిని కేసీ కెనాల్ కాలువలలో వదలరాదని, ఆ నీటిని డ్రైనేజీలలో కానీ, లేదా ఇంకుడు గుంతలు తీసుకొని అందులోనికి వదలాలే తప్ప, అలాంటి మురుగు నీటిని కేసీ కెనాల్ లోకి వదలడం మంచిది కాదని, ఈ మురుగు నీటి వల్ల పంటలు దెబ్బతిన్నడమే కాకుండా రైతులు పూర్తిగా నష్టపోవడం జరుగుతుందని, అదేవిధంగా పశువులు కూడా కలుషిత నీటిని తాగి అనారోగ్య పాలు అవుతున్నాయని, ఇకమీదట కాలనీ వాసులు మురుగు నీటిని కేసీ కెనాల్లో వదలరాదని వారు కాలనీ వాసులను హెచ్చరించారు. మురుగు నీటిని వదలడమే కాకుండా వ్యర్థ పదార్థాలు కూడా కేసీ కెనాల్లో వేయడం తగదని వారు కాలనీ వాసులకు తెలియజేశారు.

## కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ ఆస్తుల సవరణ బిల్లును టీడీపీ, జనసేన, వైసీపీ సమర్థించరాదు : ఎంపీజే

ప్రొద్దుటూరు (సూర్య వాస్తవం): కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ ఆస్తుల సవరణ



బిల్లు కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ ఆస్తుల సవరణ బిల్లును టిడిపి, జనసేన, వైసీపీ సమర్థించరాదని ఎంపీజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ సలీం కోరారు. మంగళవారం ఆయన ఈ విషయమై మాట్లాడుతూ.. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ముస్లింల భూ యాజమాన్య హక్కులను హరించేందుకు, ద్వితీయ శ్రేణి పౌరులు మార్చే కుట్రలో భాగంగా వక్ఫ్ బోర్డు ఆస్తులను సైతం కాజేయడానికి ఏకంగా 40 సవరణలు సవరణ బిల్లును పార్లమెంటులోను రాజ్యసభలోను ప్రవేశపెట్టి ఆమోదించుకోవాలని కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు. ఈ బిల్లును తెలుగుదేశం, జనసేన, వైఎస్ఆర్సీపీ పార్టీలు పార్లమెంటులో పెట్టకుండా అడ్డుకోవాలని కోరారు. దేశంలో సాయుధ బలగాలు, రైల్వే ఆస్తులు తర్వాత సుమారు 9 లక్షల ఎకరాలు లక్షల కోట్ల విలువ చేసే మూడో అతిపెద్ద భూ యజమాని వక్ఫ్ బోర్డు అని గుర్తు చేశారు. ప్రస్తుతం వక్ఫ్ ఆస్తులు అన్యాక్రాంతం అవుతున్నాయని, కాపాడటానికి మరిన్ని ఎండోమెంట్ తరహాలో అధికారాలు ఇవ్వాల్సింది పోయి వక్ఫ్ బోర్డు కు ఉన్న అధికారాలను కుదించే విధంగా బిల్లు ప్రవేశ పెట్టడం వక్ఫ్ ఆస్తులను కాజేయాలనే దురుద్దేశంతోనే వక్ఫ్ బోర్డు సవరణ బిల్లును తీసుకువస్తున్నారని ఆరోపించారు. కావున ఈ బిల్లును ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎలాంటి పరిస్థితిలో అయినా పార్లమెంటుకు రాజ్యసభకు బిల్లు రాకుండా అడ్డుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీజే పట్టణ అధ్యక్షుడు హుస్సేన్ భాష, కార్యదర్శి మహ్మద్ రఫీ, మీడియా కార్యదర్శి అస్లాం పాల్గొన్నారు.

## తల్లి పాల ప్రాముఖ్యతపై ఆశా కార్యకర్తలకు అవగాహన

– ప్రభుత్వ వైద్యాధికారులు డా. హేమలత, డా. రోషిణి

దువ్వూరు (సూర్య వాస్తవం): దువ్వూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రభుత్వ వైద్యాధికారులు డా. హేమలత, డా. రోషిణి ఆధ్వర్యంలో ఆశా డే





మీటింగ్ నందు ప్రపంచ తల్లి పాల కార్యక్రమంపై ఆశా కార్యకర్తలకు అవగాహన కల్పించారు. మంగళవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశాడే సందర్భంగా తల్లి పాల గురించి డాక్టర్ హేమలత, డా. రోషిణి మాట్లాడుతూ.. తల్లి పాలు అమృతం, టీకా లాగా పనిచేయడం జరుగుతుంది అని తెలిపారు. తల్లి బిడ్డ కు పాలు బిడ్డ పుట్టిన గంట కే త్రాగించాలని తెలిపారు. తల్లి పాలు బిడ్డకు 2 సం. వరకు త్రాగించి చాలని తెలిపారు. బిడ్డకు ఎలాంటి అంటువ్యాధులు, వాంతులు విరేచనాలు, నిమోనియా లాంటి వ్యాధులు రాకుండా తల్లి పాలు కాపాడుతాయని, తల్లి పాలు ఇవ్వడం వలన తల్లికి రొమ్ము క్యాన్సర్ గర్భాశ య, క్యాన్సర్ వంటి వ్యాధులు రాకుండా నివారిస్తాయని తెలిపారు. నేషనల్ డివర్మింగ్ డే గురించి సాయిల్ ట్రాంనమిటెడ్ హెల్మిత్ ఆగష్టు 20వ తేది న 1 – 19 సం. పిల్లకు అందరికి ఆల్బండాజోల్ మాత్రలు గురించి తెలియజేశారు. రీప్లేనిష్మెంట్ ప్రెగ్నన్సీ కిట్స్ గురించి, మెంటల్ హెల్త్ గురించి అవగహన కార్యక్రమం నిర్వహించారు. మీసేల్స్ వాక్సినేషన్ –2 గ్యాప్స్ గురించి రివ్యూ చేయడం, గర్భవతులు నమోదు ఎర్లీ రిజిస్ట్రేషన్ 1ట్రిమిస్టర్ ఇంపార్టెన్స్, ఇ –ఆశ అప్పస్ గురించి కిల్కరీ మొబైల్ అకడమీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కాన్పులు అయ్యేటట్టు చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది ఆరోగ్య విస్తరణ అధికారి పి. రాజగోపాల్, ఆశ మోడల్ అధికారి శాంతి కుమారి, సూపర్వైజర్ మేరీ సువర్ణ, ఆరోగ్య కార్యకర్తలు హెల్త్ అసిస్టెంట్, ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# పారిశుధ్యాన్ని పరిరక్షించండి: అదనపు కమిషనర్ రాజేష్ చంద్రం మార్కింగ్ విజిట్

కడప బ్యూరో (సూర్య వాస్తవం): కడప నగరంలో పారిశుధ్య కార్మికులు రోడ్లపై చెత్తా, చెదారం లేకుండా పారిశుధ్యాన్ని పరిరక్షించాలని కడప నగర అదనపు కమిషనర్ రాజేష్ చంద్రం సూచించారు. ఈ సందర్భంగా అయన మాచుపల్లి బస్టాండ్, ఓల్డ్ బస్టాండ్, జడ్పీ ఆఫీస్ మున్సిపల్ ఆఫీస్ వద్ద జరుగుతున్నటువంటి అన్నా క్యాంటీన్ నిర్మాణ పనులను సంబంధిత ఇంజనీర్ విభాగ అధికారులు శానిటేషన్ విభాగ అధికారులతో కలిసి పరిశీలించారు. బళ్లారి రోడ్డు నందు పారిశుధ్య కార్మికులతో మాట్లాడుతూ.. వారి యొక్క హాజరు పట్టికలను పరిశీలించారు/ అనంతరం మంగళవారం ఉదయాన్నే మెయిన్ రోడ్స్ అంతయు కూడా శుభ్రం చేసుకుని అనంతరం వీధిలో నందు చెత్తను శుభ్రం చేసేలా చర్యలు తీసుకోవాల్సిందిగా సానిటేషన్ విభాగ అధికారులకు ఆదేశించారు. నగరం నందు ఎక్కడ కూడా చెత్త పాయింట్లు ఉండకుండా వాటికి కేటాయించిన సమయానికి శుభ్రం చేసుకునేలా చర్యలు



తీసుకోవాల్సిందిగా శానిటేషన్ విభాగ అధికారులకు ఆదేశించారు. అదేవిధంగా గ్రీనరీ కాపాడుకుంటూ రావాలని, అక్కడ నాటినటువంటి చెట్ల యొక్క భాగోవులు చూసుకునేలా చర్యలు తీసుకోవాల్సిందిగా ఇంజనీరింగ్ విభాగ అధికారులకు ఆదేశించారు. అక్కడ ఉన్నటువంటి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చిన్నారులు ఆ యొక్క గోడలపై వెళ్లకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ విభాగ అధికారులకు ఆదేశించారు. పాత బస్టాండ్ వద్ద నిర్మిస్తున్నటువంటి అన్నా క్యాంటీన్ యొక్క నిర్మాణ పనులను పరిశీలిస్తూ జ్ఞానేత లోపాలు లేకుండా ఆ యొక్క నిర్మాణ పనులను పూర్తి చేయాలని, వాటికి కేటాయించిన సమయానికి ప్రజలకు అందుబాటులోకి వచ్చేలా తగిన చర్యలు తీసుకోవాల్సినదిగా ఇంజనీర్ విభాగ అధికారులకు ఎస్సీ రత్నాల రాజు కు ఆదేశించారు. జిల్లా పరిషత్ పరిసరాల నందు ఉన్నటువంటి అన్నా క్యాంటీన్ పలు మరమ్మతులను తక్షణమే పూర్తి చేసుకునేలా చర్యలు తీసుకోవాలని, అందుకు కావలసినటువంటి పరికరాలు త్వరగా సమకూర్చుకునేలా చర్యలు తీసుకోవాల్సిందిగా ఇంజనీరింగ్ బాగా అధికారులకు ఆదేశించారు. మున్సిపల్ ఆఫీస్ పక్కన నిర్మిస్తున్నటువంటి అన్నా క్యాంటీన్ యొక్క పనులను పరిశీలిస్తూ నాణ్యత లోపాలు లేకుండా పనులను పూర్తి చేయాలని, ఎక్కడ కూడా ఎటువంటి లోపాలు జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పనులందు ఎటువంటి నిర్లక్ష్య వైఖరి ఉండకుండా తగు చర్యలు తీసుకోవాల్సిందిగా ఇంజనీరింగ్ విభాగ అధికారులకు సూచించారు. ప్రభుత్వం ఆదేశించిన సమయానికి అన్న క్యాంటీన్లు అన్నీ కూడా నాణ్యత లోపాలు లేకుండా పనులను పూర్తి చేసుకునేలా చర్యలు తీసుకోవాల్సిందిగా ఇంజనీరింగ్ విభాగ అధికారులకు సూచించారు.

# ఓపెన్ స్కూల్ అడ్మిషన్ల ప్రక్రియను వేగవంతం చేయాలి

– అన్నమయ్య జిల్లా విద్యాశాఖ అధికారి శివ ప్రకాష్ రెడ్డి

రాయచోటి (సూర్య వాస్తవం): ఓపెన్ స్కూల్ అడ్మిషన్ల ప్రక్రియను వేగవంతం చేయాలని అన్నమయ్య జిల్లా విద్యాశాఖ అధికారి శివ ప్రకాష్ రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం రాయచోటి పట్టణంలోని డైట్ స్కూల్ హాల్లో అన్నమయ్య జిల్లా ఓపెన్ స్కూల్ ఏఐ కోఆర్డినేటర్ల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా అన్నమయ్య జిల్లా విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ.. ఓపెన్ స్కూల్ పరీక్షల ద్వారా 14 సం. వారు చదువగలిగిన, వ్రాయగలిగిన, పదవ తరగతి ఫెయిల్ అయిన, చదువు మధ్యలో మానేసిన వారికి ఓపెన్ స్కూల్ ద్వారా పదవ తరగతి చదువుకునే అవకాశం ఉందన్నారు. అలాగే ఇంటర్ చదువుకోవాలనుకున్న వారు 15 సం. నిండిన, ఇంటర్ ఫెయిల్ అయిన మధ్యలో చదువు మానేసిన వారు ఓపెన్ స్కూల్ ద్వారా ఇంటర్మీడియట్ చదువుకునే అవకాశం ఉందన్నారు. ఓపెన్ స్కూల్ అనేది సరళమైన సార్వత్రిక విద్యా విధానం ద్వారా మహిళలు వృత్తి విద్యా కోర్సుల్లో పూర్తి కోర్సుల్లో ఉండేవారు రాజకీయ నాయకులు పలు రంగాలలో పనిచేసే వారు, వివిధ సంఘాలలో పనిచేసే వారు, సామాజికంగా ఆర్థికంగా వెనుకబడిన వారికి ఈ ఓపెన్ స్కూల్ పరీక్షలు అనేవి ఒక గొప్ప సదవకాశం అని ఆయన అన్నారు. అనంతరం ఓపెన్ స్కూల్స్ రాష్ట్ర పరిశీలకుల అక్బర్ అలీ మాట్లాడుతూ ఓపెన్ స్కూల్ చదివేవారికి సెలవు దినాల్లో తరగతులు ఉంటాయని, ప్రభుత్వమే సరళమైన భాషలో స్వీయ బోధన కోసం తయారుచేసిన పుస్తకాలు అందజేయబడతాయన్నారు. అలాగే మహిళలు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు, దివ్యాంగులతో పాటు మాజీ సైనిక ఉద్యోగులకు అడ్మిషన్ ఫీజులో రాయితీ ఉంటుందన్నారు. అభ్యాసకులు ఓపెన్ స్కూల్లో ప్రవేశం పొందినప్పటి నుండి ఐదు సంవత్సరాల లోపు తొమ్మిది పర్యాయాలు పరీక్షలకు





హాజరయ్యే సౌలభ్యం ఉందన్నారు. అనంతరం అన్నమయ్య జిల్లా ఓపెన్ స్కూల్ కో ఆర్డినేటర్ కొండూరు శ్రీనివాసరాజు మాట్లాడుతూ ఓపెన్ స్కూల్లో ప్రవేశం పొందాలనుకునే అభ్యర్థులకు రిజిస్ట్రేషన్ ఫీజు రూ. 200 లతో పాటు అడ్మిషన్ ఫీజు జనరల్ కేటగిరి అభ్యర్థులకు రూ. 1400 లు, మహిళలు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు, మాజీ సైనిక ఉద్యోగులకు రూ. 900 ఉంటుందన్నారు. అలాగే అడ్మిషన్ ఫీజు రాయితీ పొందే వారు సంబంధిత ధ్రువీకరణ పత్రాలను అప్లికేషన్లో అప్లోడ్ చేయాలని ఆయన సూచించారు. పరీక్షకు హాజరయ్యే వారికి ప్రతి సబ్జెక్టుకు రూ. 100 పరీక్ష ఫీజు ఉంటుందని, దివ్యాంగ విద్యార్థులకు పరీక్ష ఫీజులో రాయితీ ఉంటుందన్నారు. అనంతరం ఐఈడి కో ఆర్డినేటర్ జనార్దన్ మాట్లాడుతూ.. ఓపెన్ స్కూల్ పరీక్షలలో క్రెడిట్ ఆక్యుములేషన్ పరీక్ష విధానం ఉంటుందన్నారు. పరీక్షకు హాజరయ్యే అభ్యాసకులు వారి సౌలభ్యం మేరకు ఒక సబ్జెక్టు లేక రెండు సబ్జెక్టులు పరీక్షకు హాజరు కావచ్చునని, వారికి ఇచ్చిన ఐదు సంవత్సరాల గడువు లోపు అన్ని సబ్జెక్టులు పాసైన వెంటనే సర్టిఫికెట్ అందజేయడం జరుగుతుందన్నారు. పరీక్షలు సంవత్సరంలో రెండు పర్యాయాలు ఉంటాయని మార్చి, ఏప్రిల్లో ఒకసారి, జూన్, జూలై మాసాలలో రెండవ సారి జరుగుతాయన్నారు. కావున అభ్యాసకులు ఓపెన్ స్కూల్ పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. అనంతరం డైట్ ఇన్చార్జి ప్రిన్సిపాల్ అజయ్ కుమార్ మాట్లాడుతూ.. ఎంతో మంది చదువు మధ్యలో మానేసిన వారికి, పాఠశాలలకు వెళ్లి చదువుకునే అవకాశం లేని వారికి, ఇతర వృత్తులలో ఉన్న వారికి, వివిధ సంఘాలలో పనిచేసే వారికి, ఇంటి వద్ద నుండి చదువుకునే వారికి, సెలవులలో చదువుకునే వారికి ఈ ఓపెన్ స్కూల్ పరీక్షలు అనేవి చాలా ఉపయోగపడతాయన్నారు.

# మంచి చెడులైన చేయాలంటే మీతోనే సాధ్యం : ముక్కా రూపానంద రెడ్డి

రైల్వే కోడూరు (సూర్య వాస్తవం): రైల్వే కోడూరు నియోజకవర్గంలో పనిచేస్తున్న ఉద్యోగస్థులందరూ



ప్రభుత్వానికి మంచి పేరు తేవాలన్నా, చెడ్డ పేరు తేవాలన్నా మీతోనే సాధ్యమవుతుందని రైల్వే కోడూరు టీడీపీ ఇన్చార్జ్ ముక్కా రూపానందరెడ్డి అన్నారు. మంగళవారం రైల్వే కోడూరు ఎంపీడీవో కార్యాలయం నందు అధికారులతో పరిచయ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఉద్యోగస్థులతో మాట్లాడుతూ.. ప్రభుత్వానికి మంచి చేయాలన్నా చెడు చేయాలన్నా ఉద్యోగస్థులదే బాధ్యత అని ఆయన గుర్తు చేశారు. ముఖ్యంగా గత వైసీపీ ప్రభుత్వం ఉద్యోగస్థులను పట్టించుకోకపోవడంతో గద్దెను దింపారని ఆయన అన్నారు. ముఖ్యంగా ప్రభుత్వం సుపరిపాలన చేయాలంటే ఉద్యోగస్థులదే ప్రముఖ ప్రాధాన్యత అని అన్నారు. భవిష్యత్తులో ఉద్యోగస్థులకు అవసరమైన ప్రతి పనిని చేస్తామని, వారి సమస్యలను గుర్తించి అన్ని విధాల ఆదుకునే దిశగా పనిచేస్తామని ఆయన అన్నారు. కేవలం ఉత్తుత్తి మాటలు చెప్పకుండా చేసేదే చెబుదామని, అందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాట ప్రకారం పని చేస్తామని ఆయన అన్నారు. ఇటీవల ఒక ప్రజాప్రతినిధి ఉద్యోగస్థుల విషయములో చేతివాటం ప్రదర్శించారని, కొంతమంది అమాయక ఉద్యోగస్థులు తనతో వచ్చి చెప్పారని, మా ఉద్యోగాలు తొలగించవద్దు అంటూ తనను అడిగారని అయితే అందుకు ఆయన బదులిస్తూ ఉద్యోగస్థులకు ఎప్పుడు అండగా ఉంటామని అండగా ఉంటామని వారి కడుపు కొట్టే పనులు ఎప్పటికీ చేయనని ఆయన ఘంటాపథంగా తెలిపారు. అభిమానం తనపై చూపిస్తున్న ఆదరణ పూర్వజన్మల సుకృతమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే అరవ శ్రీధర్, ఎంపీడీఓ సుబ్రహ్మణ్యం, ఏపిఓ ఉమామహేశ్వరరావు, వెలుగు రవి, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ఉత్కంఠ భరితంగా మండల సర్వసభ్య సమావేశం

రైల్వే కోడూరు (సూర్య వాస్తవం): రైల్వే కోడూరు పట్టణంలో మంగళవారం వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే అరవ శ్రీధర్ పాల్గొన్నారు. అనంతరం 21 పంచాయతీలలోని సర్పంచులు ఎంపీటీసీలు పాల్గొని ఆయా ప్రాంతాలలో ఉన్న ప్రజా సమస్యలను ఎమ్మెల్యే అరవ శ్రీధర్ దృష్టికి తీసుకొచ్చారు. అనంతరం ఎమ్మెల్యే అరవ శ్రీధర్ మాట్లాడుతూ.. ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం ఉన్నదని. పూర్తి స్థాయిలో ప్రజా సమస్యలను పరిశీలిస్తామని పరిష్కరిస్తామని అన్నారు. వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి మాట్లాడుతూ.. గత కొంతకాలంగా ఎన్నికల సమయంలో ప్రజా సమస్యలు ఎలక్షన్ కోడ్ అమలలో ఉన్నందున పరిష్కరించలేక పోయామని. రానున్న రోజుల్లో ఎమ్మెల్యే అరవ శ్రీధర్ సహకారంతో ప్రజా సమస్యలను పరిష్కరిస్తామని అన్నారు. ముఖ్యంగా ఆరోగ్య ఆర్డబ్ల్యూఎస్, ఐసీడీఎస్ ఆర్ అండ్ బి, సమస్యలు వివరాలను ఎమ్మెల్యే ఆరవ శ్రీధర్ పరిశీలించి పెండింగ్లో ఉన్న మౌలిక వసతులను వెంటనే పూర్తి చేసేందుకు సహాయ సహాకారాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సుబ్రహ్మణ్యం, జడ్పీటీసీ పాలకోట రత్నమ్మ, మండల స్థాయి అధికారులతో పాటు సర్పంచులు దార్ల చంద్రశేఖర్, దొమ్మ రాజు సుబ్రహ్మణ్యరాజు, రామకృష్ణ, సుబ్బయ్య, బుదుగు శివయ్యతో పాటు ఎంపీటీసీలు బాల ఆంజనేయులు, రౌవూఫ్, వైయస్ అన్వర్ భాష,



మంజుల, మహేశ్వర్ రెడ్డి, లత, తదితరులు పాల్గొన్నారు, అనంతరం రైల్వే కోడూరు సీఐలు బాబు, సురేందర్ రెడ్డి, ఎస్సై డాక్టర్ నాయక్ ఆధ్వర్యంలో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లను ఏర్పాటు చేశారు.

# మొదలైన శ్రావణ మాసం

– శ్రావణ మాసంలో విశేషంగా వరలక్ష్మి వ్రతం, రక్షా బంధనం
– శ్రావణ సోమవారం, శుక్రవారం, శనివారం ప్రసిద్ధి

ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం): శ్రావణ మాసం.. ఈ పేరు వినగానే పెళ్ళిళ్ళ సీజన్ అందరికీ గుర్తొస్తుంది. కాగా శ్రావణ మాసంలో వివాహ శుభ ముహూర్తాలతో పాటు మరింతగా గుర్తుకు వచ్చేది వరలక్ష్మి వ్రతం, రక్షా బంధనం పర్వ దినాలు. కాగా శ్రావణ సోమవారం, శుక్రవారం, శనివారం విశేష పూజా ఫలితాలు అందిస్తాయి. కాగా ఇంతటి ప్రసిద్ధమైన శ్రావణ మాసంలో వచ్చే విశిష్ట పర్వదినాలను ఒకసారి తెలుసుకుందాం. దుర్వా గణపతి వ్రతం: శ్రావణ శుద్ద చవితి నాడు ఈ దుర్వా గణపతి వ్రతం ఆచరిస్తారు. సకల విఘ్నాలు తొలగించి శుభాలను కలిగించే విఘ్నేశ్వరుని పూజించే వ్రతం విఘ్నేశ్వరుని బొమ్మ (తమ శక్తి కొలది బంగారముతో నైనను, వెండితో నైనను లేక మట్టితో నైనను తీసుకొనవలెను) పసుపు, కుంకుమ, గంధం, హారతి కర్పూరం, అక్షతలు, అగ్గి పెట్టె, అగరువత్తులు, వస్త్ర, యజ్ఞోపవీతములు, ముఖ్యముగా గరిక చిగుళ్ళు నైవేద్యము కొరకు ప్రత్యేక పదార్థములతో పూజించాలి.



నాగుల చవితి, నాగ పంచమి: ఈ రెండు పర్వ దినాలు కూడా శ్రావణ శుద్ధ చవితి, పంచమి నాడు వస్తాయి. ఈ పర్వ దినాలలో మొదటిగా చవితి నాడు మహిళలు నాగుపాము పుట్టలకు గానీ, నాగ శిలలకు గాని గో క్షీరం సమర్పించి, నువ్వుల వుంట, చలిమిడి వుంట, నైవేద్యంగా సమర్పించి, ఉపవాసం వహించి, పంచమి నాడు పూజ చేసి ఉపవాసం వదిలేస్తారు. వరలక్ష్మీ వ్రతం: శ్రావణమాస శుక్లపక్షంలో పున్నమికి ముందు వచ్చే శుక్రవారాన్ని వరలక్ష్మీవ్రతంగా జరుపుకుంటాం. ఇది ప్రతి ముత్తయిదువ తమ కుటుంబ సౌభాగ్యం కోసం విధిగా ఆచరించాల్సిన వ్రతం. ఈ వ్రతం ఆచరిస్తే సకల శుభాలు, అష్టైశ్వర్యాలు, దీర్ఘ సుమంగళి యోగం కలుగుతాయని నమ్ముతారు. రాఖీ పూర్ణిమ: శ్రావణ మాస పౌర్ణమి నాడు ఈ పర్వ దినాన్ని ఆచరిస్తారు. ఈ పర్వదినం సోదర, సోదరీ ప్రేమకు ప్రతీకగా నిర్వహిస్తారు. ఈ పర్వదినం రోజు సోదరీమణులు తమ సోదరులకు రక్షాబంధన్ కట్టి తమను రక్షించాలని కోరతారు. శ్రీ కృష్ణాష్టమి: శ్రావణ మాసంలో వచ్చే మరో విశేష పర్వదినం ఈ శ్రీ కృష్ణాష్టమి. ఈ పర్వదినాన్ని శ్రీకృష్ణ జన్మాష్టమిగా కూడా పేర్కొంటారు. ఈ పర్వదినం రోజున శ్రీ కృష్ణుల వారి ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించడంతో పాటు, అన్న సంతర్పణ, ఉట్టి కొట్టడం, రాధా కృష్ణుల గ్రామోత్సవం నిర్వహిస్తారు. పొలాల అమావాస్య: శ్రావణ మాసంలో చివరి రోజున, భాద్రపదంలో మొదటగా వచ్చే రోజును పోలాల అమావాస్య అంటారు. ఆ పర్వ దినాన గోమాత పేడతో అలికి పసుపు, కుంకుమతో రాసి, కంద మొక్కను రాసి, కంద మొక్కను అమ్మగా భావించి 9 వరుసల దారంతో పసుపు కొమ్ము కట్టి, ఆ తోరాన్ని కందమొక్కకు కట్టి పూజ చేయాలి. 9 వరుసల తోరం పేరాంటాలకు ఇచ్చి మనం కట్టించుకోవాలి.

# జగన్ రెడ్డి ! 59 మంది గన్ మెన్లు చాలరా ?

తులసి రెడ్డి సూటి ప్రశ్న

ప్రస్తుతం తనకు 59 మంది గన్ మెన్లను ప్రభుత్వం ఇచ్చింది. వారు చాలరు. 139 మంది గన్ మెన్లను ఇవ్వమని ప్రభుత్వాన్ని ఆదేశించండి అని జగన్ హైకోర్టులో పిటిషన్ వేయడం హాస్యాస్పదం. ఇది జగన్ పిరికితనానికి దర్పణం. చఅయినా 59 మందిని ఇవ్వడమే తప్పు. అందరు ఎమ్మెల్యేలు లాగా జగన్ కూడా ఒక ఎమ్మెల్యే మాత్రమే. ఎమ్మెల్యేలకు 1o1గానీ, 2o2గానీ గన్ మేన్లను ప్రభుత్వం కల్పిస్తుంది. అలాగే జగన్ కు కూడా కల్పించాలి. జగన్ 139 మంది గన్ మె న్లను అడుగుతున్నది భద్రత కోసం కాదు, స్టేటస్, హంగు, ఆర్భాటం కోసం. చస్టేటస్ కోసం గన్ మేన్లను ఇవ్వడం సరి కాదు. ప్రతిపక్ష నాయకుని హెూదా కోసం జగన్ హైకోర్టులో పిటీషన్



వేయడం విడ్డూరం. ప్రతిపక్ష నాయకుని హెూదా ఇవ్వాలంటే అసెంబ్లీలో ఎమ్మెల్యే ల మొత్తం సంఖ్యలో 10 శాతం ఎమ్మెల్యేలు ఆ పార్టీకి వుండాలని నిబంధనలు చెబుతున్నాయి. వైకాపా ఎమ్మెల్యేల సంఖ్య 11 మాత్రమే. అందుకే రాలేదు. శ్రీయుతులు వెంకయ్య నాయుడు, జైపాల్ రెడ్డి లాంటి వారు కేవలం ఎమ్మెల్యే హెూదాలో రాణించ లేదా ? చ చాక్లెట్ ఇస్తే బడికి పోతా, లేకుంటే పోను అని చిన్న పిల్లలు మారాము చేసినట్టుంది జగన్ వైఖరి.

# మామిడి తోటలలో కత్తిరింపులతో మంచి దిగుబడులు

– ఉద్యాన అధికారి జయ భరత్ రెడ్డి

సిద్దవటం (సూర్య వాస్తవం): మామిడి తోటలలో కొమ్మ కత్తిరింపులతో మంచి దిగుబడులు వస్తాయని ఉద్యాన అధికారి జయ భరత్ రెడ్డి తెలిపారు. సిద్దవటం మండలంలో పొన్నవోలు, వంతాటి పల్లె ఎస్. రాజంపేట గ్రామాలలోని మామిడి రైతులకు మంగళవారం ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మామిడి తోటలలో కొమ్మ కత్తిరింపులు అనివార్యమని, తద్వారా చీడ పురుగులు తగ్గి మంచి దిగుబడులు సాధించవచ్చన్నారు. 10 సంవత్సరాల పైబడి మామిడి తోటలతో జూలై, ఆగష్టు నెలాఖరు వరకు కొమ్మి కదిరింపులు చేసుకోవచ్చునన్నారు. కత్తిరింపు చేయని యడల కేవలం 15 శాతం సూర్యరశ్మి మాత్రమే కొమ్మలకు అందటం, మిగిలిన 85 శాతం సూర్యరశ్మి అందకపోవటం మున ఆకులు కిరణ జన్య సంయోగక్రియ ద్వారా ఆహారం తయారు చేసుకోలేక పూత రావటం జరగదన్నారు. కొమ్మ కత్తిరింపులలో భాగంగా ఎండు కొమ్మలు, తెగుళ్ళ ఆశించన కొమ్మలు, అడ్డదిడ్డంగా ఉన్న కొమ్మలను కత్తిరించటం వలన చాలా శాతం తెగుళ్ళను అరికట్టవచ్చునన్నారు. చాలా నుండి మామిడి రైతులు సరైన కత్తరింపులు చేయక దిగుబడి తగ్గిపోతుందన్నారు.



ఉద్యాన అధికారి కత్తిరింపులు చేసిన తర్వాత సెప్టెంబర్ లోపు ఒక్కో చెట్టుకు 2 కిలోల యూరియ, 4 కిలోల సూపర్, 1. 5 కేజీ ల పోటోషాపై పాటుగా వేసుకోవాలన్నారు. అలాగే కత్తిరించిన కొమ్మలు, కాండంపై మైలుతుత్తి, సున్నం పేస్టుగా చేసి పూసుకోవాలన్నారు. అక్టోబరు లోపల చెట్ల మధ్యలో చెట్ల దగ్గర దుక్కులు చేసుకోవచ్చునన్నారు. నవంబరు నుండి ఎటువంటి దుక్కులు దున్నకూడదని తెలిపారు. అలాగే ఉద్యాన రైతులందరూ ఏపీఎంజేపీ క్రింద డ్రిప్ స్ప్రింక్లర్ల కొరకు సంబంధిత రైతుసేవా కేంద్రంలో రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన సహాయకులు శ్రీనాథ్, సందీప్, మామిడి రైతులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రులతో సమావేశమైన అనంతపురం జిల్లా కలెక్టర్, ఎస్పీ

అనంతపురం, (సూర్య వాస్తవం): అమరావతి రాష్ట్ర సచివాలయం 5వ భవనంలో నిర్వహించిన కలెక్టర్ల కాన్ఫరెన్స్ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి





నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కె. పవన్ కళ్యాణ్ లతో అనంతపురం జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వి, ఐఏఎస్, జిల్లా ఎస్పీ కెవి. మురళీకృష్ణ సమావేశం అయ్యారు. వారు జిల్లాకు సంబంధించి పలు విషయాలపై ఇరువురుతో కలిసి చర్చించారు.

## ఆంధ్రప్రదేశ్ ఎరుకుల ప్రజా పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా మారెప్ప



పామిడి, (సూర్య వాస్తవం): ఆంధ్రప్రదేశ్ ఎరుకుల ప్రజా పోరాట సమితి రాష్ట్ర నూతన కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎద్దులపల్లి మారెప్ప ను ఏకగ్రీవంగా ఉపాధ్యక్షులుగా ఎన్నుకున్నారు. రాష్ట్ర అధ్యక్షుడు సాకే గోవింద్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు మారెప్ప మాట్లాడుతూ.. నాపై నమ్మకం ఉంచి నాకు బాధ్యతలు అప్పగించినందుకు రాష్ట్ర కమిటీ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గంగులప్ప, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల సురేష్, మహిళ అధ్యక్షురాలు ముత్యాలమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ నిరుద్యోగులకు ఉచిత డీఎస్సీ కోచింగ్ ఇవ్వాలి

అనంతపురం టౌన్, (సూర్య వాస్తవం): అనంతపురం జిల్లాలో ఎస్టీ బీసీలకు ఉచిత డీఎస్సీ కోచింగ్ ఇచ్చిన విధంగా నే ఎస్సీలకు పూజిత కోచింగ్ ఇవ్వకుండా సాంఘిక సంక్షేమ శాఖ నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని ఆల్ ఇండియా ఎస్సీ, ఎస్టీ ఐక్య వేదిక నాయకులు ఆక్షేపించారు. దీంతో




జిల్లాలో నిరుపేద ఎస్సీ అభ్యర్థులు విద్యార్థులు ప్రైవేట్ కోచింగ్ సెంటర్లలో డీఎస్సీ తర్ఫీదు తీసుకునేందుకు 20 వేల నుండి 30 వేల వరకు ఖర్చు పెట్టాల్సి వస్తుందన్నారు. అంత ఆర్థిక స్తోమత లేని అభ్యర్థులు డీఎస్సీ కోచింగ్ కు వెళ్లలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు. గిరిజన సంక్షేమ శాఖ బీసీ సంక్షేమ శాఖ ఉచిత డీఎస్సీ ప్రకటించి కోచింగ్ ఇస్తుంటే, సాంఘిక సంక్షేమ శాఖ ఎస్సీ నిరుద్యోగుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరైంది కాదన్నారు. అనంతరం సాంఘిక సంక్షేమ శాఖ కార్యాలయం వద్ద ధర్నా చేసి అధికారులకు వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో ఆల్ ఇండియా ఎస్సీ, ఎస్టీ నాయకులు మధు ప్రసాద్, శాంత కుమార్, రాజశేఖర్, అప్ప అధ్యక్షుడు మద్దెలచెరువు వెంకీ, ఎమ్మార్పీఎస్ రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## వక్ఫ్ బోర్డు అస్తులను మెక్కయడానికే కేంద్రం కుట్ర

- సవరణ బిల్లును ఎన్డీయే మిత్ర పక్షాలు తిప్పి కొట్టండి
- కేంద్రంపై సంఘ సేవకులు సయ్యద్ సలావుద్దీన్ ధ్వజం

కడప బ్యూరో (సూర్య వాస్తవం): వక్ఫ్ బోర్డు ఆస్తులను మెక్కేయడానికి కేంద్ర ప్రభుత్వం ఎన్నో కుట్రలు పన్నుతుందని సంఘ సేవకుడు సయ్యద్ సలావుద్దీన్ ధ్వజమెత్తారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడి 55 రోజులు కాలేదు. అప్పుడే బీజేపీ తన నిజ రూపాన్ని బయట పెట్టింది. ముస్లింలపై కక్ష సాధింపుకై నేరుగా వక్ఫ్ అస్థులనే దిగమింగాలని ఆలోచిస్తుందన్నారు. వక్ఫ్ అస్తులు



భారత రాజ్యాంగం షరియయత్ అప్లికేషన్ యాక్ట్ 1937 ద్వారా రక్షింపబడుతున్నాయన్నారు. వక్ఫ్ ఆస్తులు, హెరీదాను మార్చే ప్రయత్నంలో వక్ఫ్ బోర్డును నిర్వీర్యం చేసేందుకు ఎన్డీయే కూటమిలోని బీజేపీ బిల్లు ద్వారా పన్నాగం పన్నుతుందన్నారు. ఎన్డీయే కూటమిలోని మిత్రపక్షాలు తమ స్వార్థ పూరిత రాజకీయాలకు స్వస్తి పలకాలన్నారు. కళ్ళు తెరిచి బీజేపీకి బుద్ధి చెప్పాలంటే మద్దతును విరమించుకోవాలని పిలుపునిచ్చారు. ఏపీ రాష్ట్రంలోని టీడీపీ, జనసేన పార్టీలు వెంటనే ఎన్డీయేలో నుండి వైదొలగాలన్నారు. ఇక ముస్లిం సోదరులు, ముస్లిమేతర సోదరులకు విజ్ఞప్తి ఏమంటే బీజేపీ, ఆరెస్సెస్ వల్ల ప్రతి ఒక్కరికీ ప్రమాదం ఉందన్నారు. ఈ రోజు వక్ఫ్ చట్టాలు మార్చాలంటున్నారని, రేపు మను ధర్మం అంటు అన్ని వర్గాలను బానిసలు చేస్తారన్నారు. బీజేపీ ప్రవేశపెట్టే ప్రజా వ్యతిరేక బిల్లులపై కలిసి కట్టుగా పోరాడుదాం. వర్ఫ్ బోర్డు చట్టాలతో పాటు అన్ని చట్టాలను కాపాడుకుందాం అని పిలుపునిచ్చారు. అందరూ ఐక్యతతో ఎదుర్కొందామన్నారు. ఈ విషయంపై కర్నూలులో రౌండ్ సమావేశం త్వరలో ఏర్పాటు చేసే కార్యాచరణ రూపొందిస్తామన్నారు.

# శ్రావణ మాస మహోత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి



నల్లచెరువు, ఆగస్ట్ 06(సూర్య వాస్తవం): మండల పరిధిలో వెలసిన ప్రసిద్ధి పుణ్యక్షేత్రం శ్రీ పాలపాటి దిన్నె ఆంజనేయ స్వామి వారి



శ్రావణ మాస మహోత్సవాలలో భాగంగా స్వామివారి దర్శనం భక్తులకు సకల సౌకర్యాల నడుమ ఉంటుందని ఆలయ కార్య నిర్వహణ అధికారి రవీంద్ర రాజు తెలిపారు. శ్రావణ మాసం ప్రారంభం సందర్భంగా పాలపాటి దీన్నే ఆంజనేయ స్వామి మహోత్సవాల ఏర్పాట్లపై మంగళవారం ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శ్రావణ మాసం ప్రారంభోత్సవం సందర్భంగా మంగళవారం శ్రీ పాలపాటి దీన్నే ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించామన్నారు. వచ్చే మొదటి శనివారం స్వామివారిని దర్శించుకుని భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్లు తెలిపారు. ఇతర ప్రాంతాల నుండి స్వామివారి దర్శనార్థం వచ్చే భక్తులకు కదిరి ఆర్టీసీ బస్టాండు నుండి ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేశామన్నారు. ఈ ప్రత్యేక బస్సులలో స్వామివారి దర్శనానికి వచ్చే భక్తులకు అధిక టికెట్ ధర లేకుండా సాధారణంగా ఉన్న ధరలకే టికెట్ ఇవ్వాలని ఆర్టీసీ అధికారులను సూచించినట్లు తెలిపారు. వాహనాలలో వచ్చే భక్తులకు వాహనాల పార్కింగ్ కొరకు ఆలయ సమీపంలోనే ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. శ్రావణ మాసం ప్రతి శనివారం భక్తుల సౌకర్యార్థం ఉచిత అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. కదిరి నియోజకవర్గ శాసనసభ్యుడు కందికుంట వెంకటప్రసాద్ ఆధ్వర్యంలో మొదటి శనివారం భక్తులకు అన్నదానం ఉంటుందన్నారు. ఆయన ఆదేశాల మేరకు ప్రతి శనివారం భక్తులకు ఉచిత దర్శనం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఉచిత దర్శనం తో పాటు అన్నప్రసాదాలు కూడా ఉచితంగా అందజేయడం జరుగుతుందన్నారు. మహోత్సవాలలో భక్తులు ఇబ్బందులు పడకుండా ప్రత్యేక క్యూ లైన్ లను ఏర్పాటు తాగునీటి సౌకర్యాన్ని కూడా కల్పిస్తామని తెలిపారు. అనంతరం మండల సబ్ ఇన్స్పెక్టర్ కేయం లింగన్న మాట్లాడుతూ.. మహోత్సవాలలో భక్తులు ఎటువంటి ఇబ్బందులకు గురి కాకుండా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వంద మంది పోలీసుల బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. వాహనాల పార్కింగ్ వద్ద, క్యూలైన్ల వద్ద, వాహనాలు వచ్చి పోవు రహదారుల వద్ద తదితర చోట్ల పోలీసుల బందోబస్తు ఉంటుందన్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్లు తెలిపారు. మహోత్సవాలలో ఎవరైనా అగంతకులు భక్తులకు ఇబ్బందులు కలిగిస్తే ఎటువంటి వారినైనా ఉపేక్షించేది లేదన్నారు. భక్తులు నిర్భయంగా వచ్చి స్వామివారిని దర్శించుకుని ఆయన కృపకు పునీతులు అవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, తదితరులు పాల్గొన్నారు.

## తాగునీరుని ఎక్కడ వృథా కానివ్వం

– మేయర్ మహమ్మద్ వసీం

అనంతపురం, (సూర్య వాస్తవం): అనంతపురం నగరంలో ప్రతి నీటి చుక్క ప్రజలకు చేరే విధంగా చర్యలు చేపడుతున్నామని ఎక్కడ తాగునీరు వృథా కాకుండా పాలకవర్గం, నగరపాలక అధికార యంత్రాంగం అంతా తగు అప్రమత్తంగా ఉందని అనంతపురం నగర మేయర్ మహమ్మద్ వసీం తెలియజేశారు. అనంతపురం నగరంలోని గుల్జార్ పేటలో తాగునీరు వృథా అవుతోందని ఫిర్యాదు రావడంతో మేయర్ మహమ్మద్ వసీం అధికారులతో కలిసి పరిశీలించారు. డీఐ పైపుల ద్వారా ఇంటింటికి తాగునీరు సరఫరా చేయడం కోసం ట్రయల్ రన్ ద్వారా చివర్లో ఉన్నటువంటి ఇళ్లకు కూడా నీరు వెళుతుందా లేదా అని పరిశీలించడానికి డీఐ పైపులను బయట ఉంచి నీటిని వదిలారన్నారు. ట్రయల్ రన్ పూర్తి అయిన తర్వాత నీరు ఎక్కడ వృధా కాదన్నారు. ట్రయల్ రన్ తర్వాత కొళాయిని ఇంటి లోపల ఉంచుకుంటారన్నారు. అనంతపురం నగరపాలకలో ఏ విధమైన సమస్య వచ్చినా నాతో పాటు డిప్యూటీ మేయర్లు, పాలకవర్గం, అధికారులు, సిబ్బంది రాత్రి వేళల్లో కూడా పనిచేసి అనేక సార్లు సమస్యలను పరిష్కరించామని మేయర్ గుర్తు చేశారు. రెండు రోజుల క్రితం పీఏబీఆర్ డ్యామ్లో మోటార్లు మరమ్మతులకు రావడంతో వెంటనే చేపట్టి నగర ప్రజలకు తాగునీరు అందించాము అన్నారు.



అనంతపురంలోని ప్రజల సమస్యలు పరిష్కారం కోసం నిత్యం అందుబాటులో ఉన్నందువల్లే వెంటనే సమస్యలు పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. కేవలం వాట్సాప్ ద్వారా సమస్యను తెలియజేసినా అధికారులు తక్షణమే వెళ్లి పరిష్కరిస్తున్నారు. నగరంలోని 39వ డివిజన్ పరిధిలో ఉన్నటువంటి వడ్డే వారి కాలనీలో రోడ్డు సక్రమంగా లేదని ప్రజలు తెలియజేయడంతో వడ్డే వారి కాలనీని మేయర్ పరిశీలించారు. సిమెంటు రోడ్డు నిర్మాణానికి వెంటనే ప్రతిపాదన సిద్ధం చేయాలని ఇంజనీరింగ్ అధికారులను మేయర్ వసీం ఆదేశించారు. అనంతపురం నగరంలో ఏ తరహా సమస్య ఉన్న వాట్సాప్ నెంబర్ : 7075414888 కు సమస్యను తెలియజేయవచ్చని మేయర్ సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు అనిల్ కుమార్ రెడ్డి, వైఎస్ఆర్సీపీ నాయకులు దాదు, చింతకుంట మధు, ఈఈ సూర్యనారాయణ, డీఈ సుభాష్, ఏఈ బాబావలి, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ తల్లిపాల వారోత్సవాల ర్యాలీ

– తల్లి పాలు బిడ్డకు సంపూర్ణ ఆహారం : డీఎంహెచ్ఓ. ఈబి దేవి

అనంతపురం, (సూర్య వాస్తవం): ప్రపంచ తల్లి పాల వారోత్సవాలలో భాగంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జిల్లా కార్యాలయం నుండి. తెలుగుతల్లి విగ్రహం వరకు ర్యాలీ జరిగింది. ఈ ర్యాలీని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఈ



బి దేవి జెండా ఊపి ప్రారంభించారు ఈ ర్యాలీకి ముఖ్య అతిథులుగా సర్వజన ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ వెంకటేశ్వరరావు, మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ మాణిక్య రావు, ఆర్ఎంఓ డా. హేమలత, ఐసీడీఎస్ పీడీ డాక్టర్ శ్రీదేవి హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి తల్లి కాన్పు అయిన గంటలోపు ముర్రు పాలు తన బిడ్డకు తాగించాలని, దీనివల్ల బిడ్డకు వ్యాధి నిరోధక శక్తి పెరిగి ఎటువంటి అంటూ వ్యాధులు రాకుండా తోడ్పడుతాయని, బిడ్డ అన్ని దశల్లోనూ ఆరోగ్యంగా ఉండడానికి అవకాశం ఉంటుందని, బిడ్డ మానసికంగా ఎదుగుదలకు తల్లి పాలు ఎంతో తోడ్పడతాయని, తల్లి పాలకు మించిన శక్తి, ఆహారం ఎందులోనూ ఉండదని తెలియజేశారు. అంతేకాక పుట్టినది మొదలు ఆరు నెలలు పాటు కేవలం తల్లి పాలే తాగించాలని, ఆరు నెలల తర్వాత రెండు సం. తల్లి పాలు తోపాటు అనుబంధ ఆహారం ఇవ్వాలని దీనివల్ల బిడ్డ తల్లి యొక్క ఆరోగ్యం సంపూర్ణంగా ఉంటుందని తెలియజేశారు. ముఖ్యంగా వైద్య ఆరోగ్య శాఖలో పనిచేసే క్షేత్రస్థాయి సిబ్బంది ముఖ్యంగా ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, హెల్త్ సూపర్వైజర్స్, అంగన్వాడీ టీచర్స్ అంగన్వాడీ ఆయాలు, ప్రతి గర్భిణీ స్త్రీకి, ప్రసవించిన ప్రతి తల్లికి, వారి ఇంటి నందు కుటుంబ సభ్యులకు తల్లి పాలు ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించాలని తెలియజేశారు. ఆరోగ్య శాఖ క్షేత్రస్థాయి సిబ్బంది ప్రతి గ్రామంలోనూ అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని, ఇది డ్యూటీలో ఒక భాగముగా భావించి పని చేయాలనీ తెలియజేశారు. కార్యక్రమం చివర్లో ప్రపంచ తల్లి పాల వారోత్సవాలకు సంబంధించి కార్యక్రమానికి హాజరైన సిబ్బంది చేత తల్లి పాలపై ప్రజలలో అవగాహన కల్పిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో చిన్నపిల్లల విభాగం అధికారి డాక్టర్ రవికుమార్, జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ యుగంధర్, డా రవి శంకర్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పుష్పలత, డెమో త్యాగరాజు, ఆరోగ్య బోధనా అధికారి గంగాధర్, చిన్నపిల్లల విభాగం డాక్టర్స్ వారి సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశాలు వివిధ నర్సింగ్ కాలేజీ విద్యార్థినిలు, మొదలగు వారు పాల్గొన్నారు.

## కుష్టు వ్యాధి ఏ దశలోనైనా నయమవుతుంది

– జాయింట్ డైరెక్టర్ డా. దేవసాగర్

అనంతపురం, (సూర్య వాస్తవం): జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా కుష్టి వ్యాధిగ్రస్తులను గుర్తించే కార్యక్రమం ఆగష్టు 18వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా జరుగుతున్నందున రాష్ట్ర కుష్టు వ్యాధి నివారణ జాయింట్ డైరెక్టర్ డా. దేవసాగర్ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఇదే సందర్భంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. ఈ బి దేవి, మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ డా. మాణిక్య రావు, ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ డా. వెంకటేశ్వరరావు ను, ప్రభుత్వ ఆసుపత్రి చర్మ వ్యాధుల



విభాగం వైద్యుల తో కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమం పై సంబంధిత అధికారులకు తగు సూచనలు, ఆదేశాలు అందజేశారు. ఈ సందర్భంగా డా. దేవసాగర్, జెడి మాట్లాడుతూ.. జిల్లాలోని ప్రతి ఇంటిని ఏఎన్ఎం, వాలంటీర్స్, సందర్శించడం జరుగుతుందని ఇంటి నందు ఉన్న ప్రతి ఒక్కరూ కుష్టి వ్యాధి లక్షణాలు ఉన్న, చర్మంపై స్పర్శ జ్ఞానం లేని నొప్పి లేదా దురద లేని మచ్చలు, చర్మంపై ఎర్రని లేదా రాగి రంగు మచ్చలు, చేతులు పాదాలు తిమ్మిర్లు, కలిగి ఉన్న కనుబొమ్మ కనురెప్పల వెంట్రుకలు రాలిపోవడం ఉన్న ఇతర ఏ రకమైన అనుమానిత లక్షణాలు ఉన్న మీ ఇంటి వద్దనే వైద్య సిబ్బందికి చూపించాలని కుష్టు వ్యాధిని నిర్ధారించుకోవాలని కోరారు. ప్రాథమిక దశలో కుష్టు వ్యాధిని గుర్తించి చికిత్స తీసుకున్నచో కుష్టు వ్యాధి ఏ దశలోనైనా నయమవుతుందని అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల నందు ఉచితంగా మందులు లభిస్తాయని ప్రజలు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. కుష్టు వ్యాధి ఒక సాధారణమైన వ్యాధి అని ప్రజలు భయపడాల్సిన అవసరం లేదని తెలిపారు కుష్టి వ్యాధి పట్ల నిర్లక్ష్యంగా వుంటే అంగవైకల్యం వచ్చే ప్రమాదం ఉందని తెలిపారు. కాబట్టి ఎవరికైనా కుష్టు వ్యాధి లక్షణాలు ఉన్నట్లయితే మందులు సక్రమంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ గంగాధర్ రెడ్డి, పీఎంఓ నాగన్న, హెచ్ఈఓ సత్యనారాయణ పాల్గొన్నారు.

## గుడ్ టచ్, బ్యాడ్ టచ్, మొదలగు అంశాలపై న్యాయ విజ్ఞాన సదస్సు

కడప బ్యూరో (సూర్య వాస్తవం): కడప జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ, సీనియర్ సివిల్ జడ్జ్ ఎస్. బాబా కడప నగరం అలంఖాన్ పల్లి లోని కడప పబ్లిక్ స్కూల్లో మంగళవారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గుడ్ టచ్, బ్యాడ్ టచ్, స్నేహపూర్వక స్వభావం సోదర భావం, దేశభక్తి, బాల్య వివాహాలు చట్ట రీత్యా నేరం, గౌరవ జాతీయ న్యాయ సేవాధికార సంస్థ వారి బాలల సంరక్షణ కొరకు స్నేహపూర్వక న్యాయ సేవలు పథకం 2015, క్రమశిక్షణతో విద్యను అభ్యసించి చదివిన సంస్థకు, తల్లిదండ్రులకు మంచి పేరును తీసుకుని రావాలన్నారు. జాతీయ న్యాయ సేవాధికార సంస్థ యొక్క నేషనల్ టోల్ ఫ్రీ హెల్ప్ లైన్ నెంబర్ 15100 మొదలగు అంశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో కడప పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ పుత్త శ్రీకాంత్ రెడ్డి, కడప పబ్లిక్ స్కూల్ చైర్మన్ సి. మధుసూదన్ రెడ్డి, కడప పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపల్ పి. రామమోహన్ రెడ్డి, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



## జీవో నెంబర్ 77ను రద్దు చేయాలంటూ రోడ్డెక్కిన విద్యార్థులు

– ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ కార్యాలయం దగ్గర మహా ధర్నా

అనంతపురం, (సూర్య వాస్తవం): ప్రభుత్వ హాస్టల్ విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించాలని, హాస్టల్ విద్యార్థుల సమస్యలు



పరిష్కరించాలని వేలాది విద్యార్థులు రోడ్డెక్కారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని, ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా కలెక్టరేట్ కార్యాలయాల వద్ద ఆందోళనలో భాగంగా అనంతపురం నగరంలో కలెక్టరేట్ కార్యాలయం ఎదురుగా విద్యార్థులతో మహా ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కుల్లాయి స్వామి, జిల్లా అధ్యక్షుడు రమణయ్య, జిల్లా కోశాధికారి హనుమంతులు మాట్లాడుతూ.. అనంతపురం జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ హాస్టల్స్ లో మౌలిక వసతులు కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. కనీసం విద్యార్థులకు మరుగుదొడ్లు గాని స్నానపు గదులు గాని లేనటువంటి పరిస్థితి జిల్లాలో నెలకొంది అన్నారు. అనంతపురం జిల్లా వ్యాప్తంగా 100కు పైగా ప్రభుత్వ హాస్టల్స్ ఉంటే, దాదాపు 70% హాస్టల్లో పాతబడినవి కూలిపోవడానికి సిద్ధంగా ఉన్న భవనాలు ఉన్నాయని తెలిపారు. తక్షణమే విద్యార్థుల ప్రాణాలు దృష్టిలో పెట్టుకొని హాస్టల్ విద్యార్థులకు నూతన భవనాలు ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. గత ఎనిమిది నెలల నుంచి ప్రభుత్వ బీసీ, ఎస్సీ, ఎస్టీ హాస్టల్ విద్యార్థులకు పెండింగ్లో ఉన్న మెస్ ఛార్జీలు కాస్మోటిక్ ఛార్జీలు విడుదల చేయాలని పేర్కొన్నారు. ప్రభుత్వ హాస్టళ్లకు సొంత భవనాలు లేక అద్దె భవనాలలో నిర్వహిస్తున్నారు. తక్షణమే సొంత భవనాలు నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లాలో చాలా హాస్టల్స్ లో పరిమితికి మించి ఎక్కువమంది విద్యార్థులు ఉంటున్నారు. ఉదాహరణకు గుత్తి పట్టణంలో 276 మంది విద్యార్థులకు పైగా కేవలం 6 గదులలో మాత్రమే ఉంటున్నారని, తక్షణమే జిల్లా వ్యాప్తంగా విద్యార్థులకు అనుగుణంగా హాస్టల్ గదులు పెంచాలని విజ్ఞప్తి చేశారు. జిల్లావ్యాప్తంగా ప్రభుత్వ హాస్టల్స్ లో పనిచేస్తున్న ట్యూటర్లకు గత సంవత్సరం నుంచి జీతాలు రాష్ట్ర ప్రభుత్వం నుంచి అందలేదని, తక్షణమే జీతాలు చెల్లించాలని తెలిపారు. ప్రభుత్వ హాస్టల్స్ లో ఖాళీగా ఉన్న వార్డెన్ ట్యూటర్ అటెండర్ కమాటి కుక్ పోస్టులు భర్తీ చేయాలని కోరారు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేసి విద్యార్థులను పెంచేందుకు కృషి చేయాలని పేర్కొన్నారు. డిగ్రీ అడ్మిషన్లు ఆన్లైన్ విధానాన్ని రద్దుచేసి ఆఫ్లైన్లో నిర్వహించాలని తెలిపారు. ఉన్నత చదువులకు శాపంగా మారిన జీవో నెంబర్ 77ను రద్దు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాల జూనియర్ డిగ్రీ కేజీబీవీపీ గురుకుల మోడల్ స్కూల్లో విశ్వవిద్యాలయాలలో ఖాళీగా ఉన్న బోధన బోధనేతర సిబ్బంది పోస్టులు తక్షణమే భర్తీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. విద్యార్థులకు పెద్దపీట వేస్తానని చెప్పి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు నాయుడు ప్రభుత్వం తక్షణమే విద్యార్థులకు ఇచ్చినటువంటి హామీలు అమలు చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులను ఏకం చేసి పెద్ద ఎత్తున కార్యక్రమాలకు శ్రీకారం చుడతామని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు నరసింహ యాదవ్, వంశీ, జిల్లా సహాయ కార్యదర్శిలు వెంకట్ నాయక్, ఆంజనేయులు, నగర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మంజునాథ్, ఉమా మహేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు వినోద్, చందు, నవీన్, హారున్, నవీన్, సిద్దు, నగర నాయకులు సమీర్, ఆనంద్, హర్ష, నాని, పవన్, తారక్, రారాజు, జిల్లాలోని ఎనిమిది నియోజకవర్గాల నుంచి ఏఐఎస్ఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

## గణితశాస్త్రంలో మల్లీశ్వరికి వైవీయూ డాక్టరేట్



కడప బ్యూరో (సూర్య వాస్తవం): గణిత శాస్త్ర శాఖ స్కాలర్ అందెల మల్లీశ్వరికి మంగళవారం వైవీయూ డాక్టరేట్ ను ప్రదానం చేసింది. ఆ శాఖ సహ ఆచార్యులు డా. బి. శ్రీనివాస రెడ్డి పర్యవేక్షణలో "హీట్ ట్రాన్స్ఫర్ క్యారెక్టరెస్టిక్స్ ఆఫ్ నానోఫ్లూయిడ్స్ ఇన్ డిఫరెంట్ కాన్ఫిగరేషన్స్"పై ఈమె పరిశోధన చేసి సిద్ధాంత గ్రంథాన్ని వైవీయూకు సమర్పించారు. ఈ మేరకు మల్లీశ్వరికి డాక్టరేట్ను కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ప్రొ ఎన్. ఈశ్వర్ రెడ్డి ప్రకటించారు.

## ఈ - పంట నమోదు తప్పనిసరి

– సిద్ధవటం వ్యవసాయ అధికారి కే. రమేష్ రెడ్డి

సిద్ధవటం (సూర్య వాస్తవం): రైతులు పండించిన ప్రతి పంటలను ఈ –



పంట నమోదు తప్పనిసరిగా చేయించుకోవాలని సిద్ధవటం వ్యవసాయ అధికారి కే రమేష్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన మాట్లాడుతూ.. ప్రతి రైతు, రైతు సేవ కేంద్రంలోని వ్యవసాయ సిబ్బంది రెవెన్యూ సిబ్బందితో కలిసి ఈ పంట నమోదు తప్పనిసరిగా చేయించుకోవాలన్నారు. ప్రతి రైతు తప్పనిసరిగా సాగు చేసిన పంటను ఈ – పంట నమోదు చేస్తేనే అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ సన్మానిది, పంట నష్ట పరిహారం, ఇన్పుట్ సబ్సిడీ, సబ్సిడీ విత్తనాలు లబ్ధి, పంట ఉత్పత్తుల కొనుగోలు, పంటల భీమా వంటి ప్రభుత్వ పరమైన ప్రయోజనాలు వర్తిస్తాయి కాబట్టి ప్రతి ఒక్క రైతు ఈ పంట నమోదు ప్రక్రియను సద్వినియోగ పరచుకోవాలని ఆయన తెలిపారు.

## పథకాల అమలుకు ఎన్డీయే ప్రభుత్వానికి ఏడాదిన్నర సమయం

– ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా



కడప బ్యూరో (సూర్య వాస్తవం): ఎన్నికలకు ముందు ఎన్డీయే ప్రభుత్వం ప్రజలకిచ్చిన పథకాల అమలుకు ఏడాదిన్నర సమయాన్ని ఇస్తూ ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా సంచలన నిర్ణయం తీసుకున్నారని తెలుస్తోంది. వచ్చే ఏడాది ఆమె రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర చేపడతారని టాక్ నడుస్తోంది. ప్రస్తుతం ఏపీలో ఎన్డీయే ప్రభుత్వం ఉంది. ప్రభుత్వానికి ఇచ్చిన హామీలను అమలు చేయడానికి ఏడాదిన్నర సమయం ఇవ్వాలని షర్మిలా నిర్ణయించినట్టు తెలుస్తోంది. అప్పటికి కూడా హామీలను అమలు చేయకపోతే ప్రజల్లో ఆ రెండు పార్టీలను ఎండగట్టాలని షర్మిలా నిర్ణయించినట్టు సమాచారం.

## ఖరీఫ్ సీజన్ గాను పంటల నమోదు చేసుకోవాలి

– మండలం వ్యవసాయ అధికారి. కే శ్రీదేవి

చెన్నూరు (సూర్య వాస్తవం): ఖరీఫ్ సీజన్2024 సంవత్సరం గాను పంటల నమోదు ప్రక్రియ ప్రారంభించడం జరిగిందని మండలం వ్యవసాయ అధికారి. కే శ్రీదేవి తెలిపారు. పంట వేసిన రైతులందరూ ఈ – పంట ద్వారా ఆయా పంటలను నమోదు చేసుకోవాలని ఆమె రైతులకు



సూచించారు.దీని కొరకు మీ గ్రామం పరిధిలో రైతు సేవ కేంద్రాలను సంప్రదించాలని ఆమె తెలియజేశారు. మినుము పంట వేసిన రైతులు పంట 45– 50 రోజుల వయసులో ఉన్నందున త్వరితిగతిన పంట నమోదు చేసుకోగలరని తెలిపారు. మండలంలో ముండ్ల పల్లి, శివాలపల్లి, రామనపల్లి, రాచినాయపల్లి. దుగ్గనపల్లి, రెవెన్యూ గ్రామాల రైతులు మినుము పంటను నమో చేసుకోవాలన్నారు. పంట నమోదు చేసుకోవడం వలన రైతులు పంట నష్టం, పరిహారం, అలాగే సున్నా వడ్డీ, వంటి పంట రుణాలు పొందవచ్చని తెలిపారు. కావున రైతులు దగ్గర్లో ఉన్న రైతు సేవ కేంద్రాల్లో ఆధార్ కార్డు, పట్టాదారు పాస్ పుస్తకం తీసుకెళ్లి ఏఈఓ లను సంప్రదించాలని ఆమె రైతులను కోరారు.

## రచయిత బొమ్మిశెట్టికి కేతు తలపులలో పుస్తకం అందజేత

మైదుకూరు (సూర్య వాస్తవం): కడప పట్టణం రాష్ట్ర రవాణా రహదారి సంస్థ ప్రాంగణంలో మైదుకూరుకు చెందిన రచయిత, చరిత్ర పరిశోధకుడు బొమిశెట్టి రమేష్ కు ప్రముఖ రచయిత పాలగిరి విశ్వ ప్రసాద్ రెడ్డి సంపాదకత్వం వహించిన కీర్తిశేషులు ఆచార్య కేతు విశ్వనాథ రెడ్డి పై వచ్చిన కేతు తలపులలో పుస్తకాన్ని సోమవారం అందజేశారు.



# కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమ నిర్మించాలి

– పీఆర్ఎస్ వైఎఫ్ రాష్ట్ర కన్వీనర్ కన్నెలూరు శంకర్ డిమాండ్

– పీఆర్ఎస్ వైఎఫ్ ఆధ్వర్యంలో మండల ఇంచార్జ్ తహశీల్దార్ కి వినతి పత్రం అందజేత

మైదుకూరు (సూర్య వాస్తవం): కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమను నిర్మించి, నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి కల్పించి వలసలను కరువును నివారించాలని నూతన ఎన్డీఏ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ, మంగళవారం మైదుకూరు పట్టణంలోని మండల ఇంచార్జ్ తహశీల్దార్ మల్లిఖార్జున కి, ప్రగతిశీల రెవల్యూషనరీ విద్యార్థి యువజన సంఘం(పీఆర్ఎస్ వైఎఫ్) ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మైదుకూరు మండల ఇంచార్జ్ తహశీల్దార్ మల్లిఖార్జున స్పందిస్తూ, ఈ సమస్యను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి జిల్లాలో ఉక్కు పరిశ్రమ నిర్మాణానికి కృషిచేసి నిరుద్యోగ, యువతీ యువకులకు ఉపాధి కల్పనకు తోడ్పాటు ఇస్తామని వారు తెలిపారు. ఈ సందర్భంగా పీఆర్ఎస్ వైఎఫ్ రాష్ట్ర కన్వీనర్ కన్నెలూరు శంకర్ మాట్లాడుతూ.. రాయలసీమ ప్రాంతం కరువు, వలసలు, రైతుల ఆత్మహత్యలకు నిలయం. ఇలాంటి రాయలసీమ ప్రాంతంలోని కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమను స్థాపించి, ఈ సమస్యలన్నింటినీ పరిష్కరించాలని, గత కేంద్ర ప్రభుత్వం విభజన చట్టంలో సెక్షన్ 8(%××%) పొందుపరచి పార్లమెంటు సాక్షిగా ప్రకటించారు. 2014 ఎన్నికల ప్రచారం సందర్భంగా మేము కేంద్రంలో అధికారంలోకి వచ్చిన ఒక సంవత్సర కాలంలో కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమను పూర్తి చేసి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పిస్తామని నేటి మన దేశ ప్రధాని నరేంద్ర మోది తిరుపతిలో వెంకన్న సాక్షిగా హామీ ఇచ్చారు. కేంద్రంలో అధికారంలోకి వచ్చిన మోది సర్కార్ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీని అమలు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న తరుణంలో కడప



జిల్లాలోని అన్ని రాజకీయ పార్టీలు, విద్యార్థి, యువజన, ప్రజా సంఘాలు ఆధ్వర్యంలో ఒక పెద్ద చర్యగా పలు రకాల ఉద్యమాలు, ఆందోళనలు, రిలే నిరాహార దీక్షలు, ఆమరణ నిరాహార దీక్షలు చేయడం జరిగిందన్నారు. ఈ విశాల ఉక్కు ఉద్యమాల వత్తిడితో గతంలో (2018)లో చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు ఉక్కు పరిశ్రమకు శంకుస్థాపన చేయడం జరిగిందని, ఎన్నికల తరువాత ప్రభుత్వం మారారు. అలాగే గతంలో (2018) ప్రతిపక్షంలో వున్న వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర, ఎన్నికల ప్రచార సందర్భంలో మేము అధికారంలోకి వచ్చిన తరువాత ఆరు నెలల లోపు శంకుస్థాపన చేసి సంవత్సరం కాలంలో పూర్తి చేస్తామని కడప జిల్లా ప్రజానీకానికి హామీ ఇచ్చారని, 2019లో అధికారంలోకి వచ్చిన తరువాత వైఎస్ జగన్మోహన్ రెడ్డి శంకుస్థాపనకే పరిమితమై ఉక్కు పరిశ్రమ పనులను ప్రారంభించకుండా, నిధులను కేటాయించకుండా జగన్ సర్కార్ 5 సం. పాటు నిర్లక్ష్యంగా వ్యవహరించి జిల్లా ప్రజానీకాన్ని నిరుద్యోగ యువతీ, యువకులను ఘోరంగా మోసం చేసిందని ఆయన ఆవేదనను వ్యక్తం చేశారు. ఈ ఉక్కు పరిశ్రమ నిర్మాణం పూర్తి అయితే ప్రత్యక్షంగా 10000 వేలు మంది నిరుద్యోగులకు పరోక్షంగా 25000 వేలు మంది నిరుద్యోగులకు ఉపాధి లభిస్తుందని, అలాగే ఈ పరిశ్రమకు అనుబంధంగా మరీ కొన్ని పరిశ్రమలు వచ్చే అవకాశం ఉంటుంది,

వీటి చుట్టూ రవాణా వ్యవస్థ (లారీలు, బస్సులు, ట్యాక్సీలు, ఆటోలు మొదలగునవి) హోటల్స్, లాడ్జీలు, టూరిజం, కార్పొరేట్, ప్రైవేట్ విద్యా సంస్థలు, వివిధ కార్పొరేట్, ప్రైవేట్ సంస్థలు బాగా అభివృద్ధి చెంది, వీటి ద్వారా కూడా కొన్ని వేల మంది నిరుద్యోగులకు ఉపాధి దొరికే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు, కాబట్టి ఇప్పటికైనా నూతనంగా ఏర్పడిన ఎన్డీఏ రాష్ట్ర ప్రభుత్వం తక్షణం స్పందించి వెంటనే ఉక్కు పరిశ్రమను నిర్మించి, నిరుద్యోగ యువతీ యువకుల వలసలను నివారించి వారికి ఉద్యోగ ఉపాధి కల్పన అవకాశం కల్పించి, కడప జిల్లా ప్రజల చిరకాల కళ స్వప్నాన్ని నెరవేర్చాలని, జిల్లా ప్రజల నిరుద్యోగ యువతీ, యువకుల ఆకాంక్షలకు అనుగుణంగా ఉక్కు పరిశ్రమ నిర్మాణానికి నిధులు కేటాయించి, ఉక్కు పరిశ్రమను పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి ప్రగతిశీల రెవల్యూషనరీ విద్యార్థి యువజన సంఘం (పీఆర్ఎస్ వైఎఫ్)గా ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పీఆర్ఎస్ వైఎఫ్ జిల్లా కన్వీనర్ ఓ. నాగేంద్రబాబు, పీఆర్ఎస్ వైఎఫ్ మైదుకూరు పట్టణ పీఆర్ఎస్ వైఎఫ్ నాయకులు హేమంత్, సుబ్బారాయుడు, అహ్మద్, రాము, గణేష్, సప్తగిరి, కొండల నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## మానసిక ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలి

– జిల్లా మానసిక ఆరోగ్య జిల్లా అధికారులు డా. కవితా ప్రసన్న, డా. రమేష్

మైదుకూరు (సూర్య వాస్తవం): ప్రపంచ మానసిక ఆరోగ్య అవగాహన దినోత్సవం మైదుకూరు నియోజకవర్గం లోని చాపాడు మండలం నక్కలదిన్నె ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు డా. శ్రీవాణి,





డా. కావ్య మాధురి, డా. ఓబులేసు గార్ల ఆధ్వర్యంలో జిల్లా మానసిక ఆరోగ్య అవగాహన దినోత్సవం "ఆశా సమావేశంలో" ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా చాపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరిగిన ఆశా మీటింగ్లో జిల్లా ప్రోగ్రాం అధికారులు డాక్టర్ కవితా ప్రసన్న, జిల్లా ఎన్సీడీసీడీ, ఆర్బీఎస్కే ప్రోగ్రాం అధికారి డాక్టర్ రమేష్ లు మాట్లాడుతూ.. మానసికంగా ఇబ్బంది పడేవారిని గుర్తించి ఎప్పటికప్పుడు వారి ఆరోగ్య పరిస్థితులు గమనిస్తూ వారిని మానసిక వైద్యుల పర్యవేక్షణలో చికిత్స చేసే విధంగా చూడాలన్నారు. ఒక వ్యక్తి తనలో తాను మాట్లాడుతూ ఏకాగ్రతలో ఆకస్మిక మార్పులు, స్పష్టంగా ఆలోచించడం లోను, రోజువారీ కార్యకలాపాలు చేయడంలో ఇబ్బంది పునరాలోచన అహేతుకమైన ఆలోచనలు, కోపం, భయం, బాధ, విచారం, మొదలగు భావాలు నిరంతరంగా ఉండు,ట ఎవరితోనూ కలవకపోవడం మొబైల్ చూడటం వలన పిల్లల్లో వచ్చే శారీరక, మానసిక, రుగ్మతల గురించి వివరించారు. చాపాడు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ప్రపంచ మానసిక ఆరోగ్యం గూర్చి డాక్టర్ కవిత ప్రసన్న వివరించారు. ఇలాంటి లక్షణాలు ఉన్న వారిని వెంటనే గుర్తించాలన్నారు. ఈ ప్రోగ్రాంలో కేంద్ర ప్రభుత్వం వారు ప్రజల కోసం 14416 లేక 1800–89–14416 అనే నెంబర్ కు కాల్ చేయడం ద్వారా దేశ వ్యాప్తంగా సమగ్ర డిజిటల్ మెంటల్ హెల్త్ కౌన్సిలింగ్ సంరక్షణ సేవలు లభిస్తాయని డాక్టర్ కవిత ప్రసన్న తెలియజేశారు. ప్రొద్దుటూరు ప్రభుత్వ వైద్య శాలలో ఓపి నెంబర్ 06 లో మానసిక వైద్య సేవలకు కౌన్సిలింగ్ చేస్తారని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్స్ ఓబులేసు, శ్రీవాణి, కావ్య మాధురి, మండల ఆరోగ్య విస్తరణ అధికారి యం. రాఘవయ్య, ఆశా నోడల్ పర్సన్ సుకన్య, సూపర్ వైజర్స్ బాబూరెడ్డి, సరస్వతీ, జడ్పీహెచ్ఎస్ హెడ్ మాస్టర్ గౌస్ మొద్దీన్, పాఠశాల ఉపాధ్యాయులు, ఆర్బీఎస్కే మేనేజర్ నవీన్ సైకీయాలజిస్ట్ శిల్పా, రాధిక, సోషల్ వర్కర్ భాస్కర్, సుమన్ బాబు, కేస్ వర్కర్ పవన్ కుమార్, ఎంఎల్హెచ్పీలు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## దోమలతోనే పలు రోగాలు

– డాక్టర్ పి. కావ్య మాధురి

మైదుకూరు (సూర్య వాస్తవం): మైదుకూరు నియోజకవర్గంలోని చాపాడు మండలంలోని నక్కలదిన్నె ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని ఎన్. ఒబాయపల్లె గ్రామంలో ప్రజలకు



ఆరోగ్యంపై డాక్టర్ పి. కావ్య మాధురి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ పి. కావ్య మాధురి మాట్లాడుతూ.. గ్రామంలోని ప్రజలతో మమేకమై ఈ కాలం వర్షా కాలం కాబట్టి ఎక్కడ పడితే అక్కడ నీరు నిల్వ ఉంటుందని, ఆ నీటిలో దోమలు గుడ్లు పెట్టి లార్వాగా తయారై ప్యూపా దశకు వచ్చి చివరగా దోమగా వచ్చి ప్రజలకు దోమ కాటు వేస్తుందని అప్పుడు మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, ఫైలేరియా, మెదడు వాపు వ్యాధి లాంటి జబ్బులు వస్తాయని అన్నారు. ఇలా రాకుండా ఉండాలంటే ప్రతి ఒక్కరూ దోమతెరలు వాడాలని, వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత, ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రైడే పాటించాలని, కాచి చల్లార్చిన నీటినే తాగాలని, తాజాగా ఉండే ఆహారం తినాలని ఆమె ప్రజలకు తెలియజేశారు. ప్రపంచ తల్లి పాల వారోత్సవాలు గురించి బాలింతలకు, గర్భిణీ మహిళలకు తెలియజేశారు. ఎవరికైనా ఆరోగ్య పరంగా సమస్యలు వస్తే వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చి పరీక్షలు చేయించుకొని చికిత్సలు పొందాలన్నారు. గ్రామంలో ఎవరికైనా స్పర్శ లేని మచ్చలు అంటే కుష్టు వ్యాధి కావచ్చని, కాబట్టి ఉంటే వెంటనే ఆశా కార్యకర్తకు గానీ వైద్య సిబ్బందికి గానీ తెలిపి, తర్వాత డాక్టర్ తో నిర్ధారించుకోవాలి. గ్రామంలో అన్ని గృహాలలో లార్వా, ఫీవర్ సర్వేలను చేపించారు. గ్రామంలో ఎక్కడ కూడా లార్వాలు లేవన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఆరోగ్య విస్తరణ అధికారి యం. రాఘవయ్య, హెల్త్ సూపర్ వైజర్ బాబురెడ్డి, ఏఎన్ ఎం సుజాత, ఆశా కార్యకర్తలు పోతులూరమ్మ, ఓబులమ్మ, అంగన్వాడీ కార్యకర్త రేణుకా, ప్రజలు పాల్గొన్నారు.

## రైతుల పొలాల వద్దే ఈ – పంట బుకింగ్ చేయాలి : తహశీల్దార్

సిద్దవటం (సూర్య వాస్తవం): రైతుల పొలాల వద్దకు వెళ్లి ఈ – పంట బుకింగ్ నమోదు కార్యక్రమాన్ని చేయాలని వ్యవసాయ సహాయకులకు, వీఆర్వోలకు తహశీల్దార్ మురాషావలి



సూచించారు. సిద్దవటం మండలంలోని నేకనాపురం గ్రామంలో జరుగుతున్న ఈ – పంట బుకింగ్ కార్యక్రమాన్ని మంగళవారం తహశీల్దార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ – పంట బుకింగ్ చేసుకోవడం వల్ల ప్రభుత్వం రైతులకు అందజేస్తున్న ఇన్పుట్ సబ్సిడీ, పంట భీమా, పంట రుణాలు, తదితర పథకాలు వస్తాయన్నారు. ప్రభుత్వం నుంచి వచ్చే లాభాల గురించి రైతులకు వివరించామన్నారు. ప్రతి రైతు ఈ – పంట బుకింగ్ తప్పనిసరిగా చేయించుకోవాలన్నారు. ఇలా చేయించు కోవడం వల్ల ప్రభుత్వం ద్వారా వచ్చే పథకాలకు అర్హులవుతారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఈశ్వర్ రెడ్డి, వ్యవసాయ సిబ్బంది, ఎంవీఆర్వో రేణుక, రైతులు పాల్గొన్నారు.

## పుల్లంపేట మండల టీడీపీకి సరైన నాయకుడు

– కాపెర్ల చంద్రశేఖర్ నాయుడు

పుల్లంపేట (సూర్య వాస్తవం): అన్నమయ్య జిల్లా పుల్లంపేట మండలానికి తెలుగు దేశం పార్టీ కార్యకర్తలకు ఏమైనా జరిగితే నేను



ఉన్నాను అని భరోసా ఇచ్చే నాయకుడు లేడు ప్రభుత్వం లేనప్పుడు, ఏమయినా అధిష్టానం చేసే కార్యక్రమంలో పాల్గొనాలి అంటే వైసీపీ నుండి తప్పు డు కేసులు పెడుతారని భయపడే వారు. ఇప్పుడు ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. కాబట్టి, మేము నాయకులమంటూ కాలర్ ఎగరవేస్తున్నారు. కొంతమంది నాయకులు పార్టీలో ఉంటూ పార్టీ కార్యకర్తలకు ద్రోహం చేస్తున్నారు అధికారులకు తాము చెబితే నే మా గ్రామంలో పనులు చేయాలి వేరే ఎవరు వచ్చిన పనులు చేయకూడదు అని చోటా నాయకులు హంగా మా చేస్తున్నారు. ఇలాంటి తరుణములో సూర్య వాస్తవం చేసిన పరిశీలనలో ప్రస్తుతం పుల్లంపేట మండలం ఉపాధ్యక్షుడిగా ఉన్న కాపీర్ల చంద్ర శేఖర్ నాయుడు 2000 సంవత్సరంలో పుల్లంపేట మండల తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడిగా కట్టా నారాయణయ్య ఆధ్వర్యంలో పనిచేసి జన్మభూమి కార్యక్రమంలో గాని, శ్రమదానం కార్యక్రమంలో గానీ, పార్టీ సభ్యత్వం చేపించడంలో గాని, మండలంలో మొట్టమొదటి వ్యక్తిగా కొనియాడ పడ్డారు. అప్పటినుంచి నుంచి ఇప్పటివరకు తెలుగుదేశం పార్టీలో ఉన్నటువంటి ఇన్చార్జి లు అందరి దగ్గర కూడా మంచి పేరు ప్రతిష్టలతో, బాగా పనిచేసి మధ్యలో తన జీవనోపాధి కోసమై గల్ఫ్ దేశమైన కువైట్ కెళ్ళి అక్కడి విమానాశ్రయంలో పనిచేస్తూ అక్కడ ప్రవాసాంధ్ర తెలుగుదేశం కువైట్ విభాగంలో కూడా చురుగ్గా పనిచేస్తూ ఇక్కడి నుంచి కువైట్ కు మహా నాడు అనే కార్యక్రమానికి వెళ్లిన ప్రముఖుల అందరితోనూ కలసి వారందరినీ గౌరవిస్తూ, తెలుగుదేశం పార్టీ కోసం సోషియల్ మీడియాలో వీర సైనికుడిలా పని చేస్తాడనే గౌరవం పొందారు. తర్వాత 2018లో ఇండియాకు తిరిగి వచ్చి 2019లో తెలుగుదేశం పార్టీ రూలింగ్లో లేనప్పటికీ ఇంచార్జ్ కస్తూరి విశ్వనాథ నాయుడు ఆదేశాల మేరకు మండల ఉపాధ్యక్షుడిగా, క్లస్టర్ ఇంచార్జిగా పనిచేస్తూ ముఖ్యంగా 2019 – 24 మధ్యలో తెలుగుదేశం పార్టీ కష్టాల్లో ఉన్నప్పుడు బాదుడే బాదుడు కార్యక్రమం గాని, ఇంటింటా సాధికార సర్వే గానీ, ఇదేమి కర్మ కార్యక్రమం గాని, బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం గాని, పార్టీ సభ్యత్వం చేపించడంలో గాని, చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా నిరాహార దీక్షలో గానీ, పట్టభద్రుల గ్రాడ్యుయేషన్ ఎలక్షన్స్లో గాని చాలా చురుకుగా పని చేశారు అనే దానికి గతంలో చేసిన కార్యక్రమాలు దిన పత్రికల ద్వారా సాక్ష్యంగా నిలిచాయి. అంతేకాకుండా నియోజకవర్గంలో ఏ కార్యక్రమం జరిగిన కూడా స్వంత ఖర్చులతో, తన యొక్క టి. కమ్మ పల్లి గ్రామపంచాయతీకి సంబంధించిన వాహనాలకు కూడా, ఏ ఒక్క ఇన్చార్జి మీద కూడా భారం పెట్టకుండా తన భారం తానే మోసాడు అని చెప్పుకోవచ్చు. అంతేకాకుండా ప్రస్తుతం ఉన్న రైల్వే కోడూరు తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ముక్కారూపానంద రెడ్డి ఆధ్వర్యంలో, వారి కుటుంబంలో తాను కూడా ఒకరిగా పుల్లంపేట మండలంలో ప్రతి గ్రామములో పర్యటించి ప్రస్తుత రైల్వే కోడూరు ఉమ్మడి కూటమి ఎమ్మెల్యే అరవ శ్రీధర్ గెలుపు కోసం, శ్రీధర్ తోను, ముక్క రూపనంద రెడ్డి తోను, ముక్కా వరలక్ష్మి తోను, ముక్కా శిరీష తోను, రిషిక తోను, విశాల్ రెడ్డి తోను వికాస్ రెడ్డి తో కలిసి నిస్వార్థంగా ఉమ్మడి జనసేన అభ్యర్థి గెలుపు కోసం అద్భుతంగా పనిచేశారు. అంతేకాక తెలుగుదేశం పార్టీ ఘనవిజయం తర్వాత పార్టీ విజయోత్సవ సంబరాలు కూడా చురుగ్గా పాల్గొని, కార్యకర్తలను ఉత్తేజ పరుస్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ప్రతి నెల ఒకటో తేదీ ఇంటింటికి పెన్షన్ కార్యక్రమంలో పాల్గొంటూ అటు ప్రజలకు ఇటు కార్యకర్తలకు మంచి సపోర్ట్ ఇస్తున్నారు. ఇటువంటి వ్యక్తిని పుల్లంపేట మండలాధ్యక్షుడుగా ఎన్నుకుంటే ప్రజలకు కార్యకర్తలకు సరైన న్యాయం జరుగుతుందని కార్యకర్తలు, ప్రజలు భావిస్తున్నారు.

## నేటి నుంచి హర్ ఘర్ తిరంగా ..

బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతు గుంట రమేష్ నాయుడు

రాజంపేట డివిజన్ ప్రతినిధి (సూర్య వాస్తవం): రాజాధికా అమృత మహోత్సవాల్లో భాగంగా ఈ నెల 13వ తేదీ వరకు జిల్లాలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతు గుంట రమేష్ నాయుడు తెలిపారు. ఈనెల 6న హార్ఘర్ తిరంగా కార్యక్రమంపై ఎగ్జిబిషన్, 7న ర్యాలీలు, 8న డ్రాయింగ్ పెయింటింగ్ చర్చ వేదికలు పోస్టర్ మేకింగ్ జంగిల్స్ రూపొందించడంపై పోటీలు నిర్వహించాలని తెలిపారు. 9న సాంస్కృతి కార్యక్రమాలు 10న స్వాతంత్ర సమరయోధుడు వి. వి గురించి జయంతి నిర్వహణ, సాయంకాలం హారతులు 11న వారసత్వ నడకలు, 12న క్రీడా పోటీలు 13న జాతీయ పతాకంతో సెల్ఫీ దిగుట తదితర దేశ సమగ్రత జాతీయ భావం పెంపొందించే కార్యక్రమాలు నిర్వహించాలని అన్ని జిల్లాల



కలెక్టర్లకు ఇప్పటికే ఆదేశాలు వచ్చాయని చెప్పారు. ఇందులో భాగంగా ప్రతి ఇంటిపై మువ్వన్నెల జెండా రెపరెపలాలే చర్యలు చేపట్టాలన్నారు. ప్రజలంతా హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో విరివిగా పాల్గొనాలని పిలుపునిచ్చారు.

## టీటీడీలో బకాయి ఉద్యోగాలను భర్తీ చేయండి

తిరుపతి ప్రతినిధి (సూర్య వాస్తవం): తిరుమల తిరుపతి దేవస్థానంలో ఖాళీగా ఉన్న బకాయి ఉద్యోగాలను భర్తీ చేయాలని బంజారా రాష్ట్ర నేత మూడే హరి చౌహాన్ నాయక్ కోరారు. ఈ మేరకు మంగళవారం టీటీడీ



పరిపాలన భవనంలో ఈవో జె. శ్యామలరావును మర్యాదపూర్వకంగా కలిసి వినతి అందజేశారు. టీటీడీలోని ఎస్సీ, ఎస్టీ బకాయి ఉద్యోగాల దాదాపు 25 వేలు ఉన్నాయన్నారు. చదువుకున్న నిరుద్యోగ యువత ఉపాధి కోసం ఎదురు చూస్తున్నారని, తక్షణమే ఉద్యోగాల భర్తీకి చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఉద్యోగుల భర్తీ విషయంలో సానుకూలంగా స్పందించిన ఈవో నెల రోజులు వ్యవధిలో కమిటీ వేసి నోటిఫికేషన్ విడుదల చేసేందుకు చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. అనంతరం ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు.

## నిజాయితీ చాటుకున్న విద్యార్థి జోసవా

– పోగొట్టుకున్న పర్సు స్విమ్స్ సెక్యూరిటీకి అందజేత

తిరుపతి ప్రతినిధి (సూర్య వాస్తవం): స్విమ్స్ ఆసుపత్రిలో పోగొట్టుకున్న పర్సును సెక్యూరిటీ రోగికి అందజేశారు. అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరుకు చెందిన మన్నూరు పార్వతమ్మ ఈనెల మూడో తేదీ స్విమ్స్ ఆస్పత్రిలో చికిత్స అందుకుంటూ తన హ్యాండ్ పర్స్ ను



జారవిడుచుకున్నారు. దీనిని గమనించిన స్విమ్స్ బిఎస్సీ విద్యార్థిని పి. జోషవి పర్సును చూసి అక్కడ వారిని విచారించారు. తర్వాత అక్కడ విధులు నిర్వహిస్తున్న సెక్యూరిటీ సిబ్బందికి పర్సును అందజేశారు. పర్సను తనిఖీ చేయగా అందులో రూ. 2025 నగదు, ఒక ఏటీఎం, ఇంటి తాళాలు గుర్తించారు. రోగి వివరాలు తెలుసుకుని, వారిని మంగళవారం సహాయకులను పిలిపించి, పర్సను నగదును ఇంటి తాళాలు అందజేసి, వారి నుంచి అంగీకార పత్రం స్వీకరించారు. ఈ సందర్భంగా పార్వతమ్మ సహాయకురాలు సుస్మిత తన సంతోషాన్ని వ్యక్తం చేస్తూ.. స్విమ్స్ యాజమాన్యానికి, సెక్యూరిటీ సిబ్బందికి, విద్యార్థిని జోషవి కి కృతజ్ఞతలు తెలియజేశారు. స్విమ్స్ సెక్యూరిటీ ఆఫీసర్ ఇళంగోవన్ రెడ్డి, సూపర్వైజర్ వై. జగన్నాథం, సెక్యూరిటీ గార్డు యం. దేవేంద్ర కుమార్ లను స్విమ్స్ సంచాలకులు ఉపకులపతి డా. ఆర్. వి. కుమార్ ప్రశంసించారు.

## నేడు ఆండాళ్ తిరువడిపురం ఉత్సవం

తిరుపతి ప్రతినిధి (సూర్య వాస్తవం): శ్రీ గోవిందరాజ స్వామి వారి ఆలయంలో బుధవారం శ్రీ ఆండాళ్ అమ్మవారి తిరువడిపురం ఉత్సవం ఘనంగా జరుగనుంది. ఈ సందర్భంగా శ్రీ ఆండాళ్ అమ్మవారి శాత్తుమొర ఉదయం 9. 30 నుండి 10. 30 గంటల వరకు శ్రీ గోవిందరాజ స్వామి, శ్రీఆండాళ్ అమ్మవారి ఉత్సవ మూర్తులకు స్నపన తిరుమంజనం నిర్వహిస్తారు. అలాగే సాయంత్రం 4 నుండి రాత్రి 8 గంటల వరకు శ్రీ గోవిందరాజ స్వామి, శ్రీ ఆండాళ్ అమ్మవారిని అలిపిరి ఊరేగింపుగా తీసుకెళ్లి అక్కడ ఆస్థానం నిర్వహిస్తారు. ప్రత్యేకపూజల అనంతరం అలిపిరి నుండి రామనగర్ క్వార్టర్స్ గీతా మందిరం, ఆర్ ఎస్ మాడ వీధులగుండా వైఖానసాచార్యుల వారి ఆలయం, చిన్న జీయర్ మఠం మీదుగా ఊరేగింపు తిరిగి ఆలయానికి చేరుకుంటుంది. రాత్రి 8 గంటలకు శ్రీఆండాళ్ అమ్మవారి సన్నిధిలో శాత్తుమొర నిర్వహిస్తారు.

## 12 నుంచి సెల్ ఫోన్, వాచీల టెండర్, వేలం

తిరుపతి ప్రతినిధి (సూర్య వాస్తవం): తిరుమల శ్రీవారి ఆలయంతో పాటు ఇతర అనుబంధ ఆలయాలకు భక్తుల కానుకగా సమర్పించిన సెల్ ఫోన్లు, వాచీలను ఈనెల 12 నుంచి రెండు రోజులు పాటు టెండర్, వేలం ఆఫ్ లైన్ ద్వారా నిర్వహిస్తున్నారు. ఇందులో ఉపయోగించినవి, పాక్షికంగా దెబ్బతిన్న సెల్ ఫోన్లు (22 లాట్లు) మైక్రోసాఫ్ట్, ఆసస్, జీఒజీ, హువే, ఎల్జీ, మోటోరోలా, సోనీ, రెడ్ మీ, ఎంఐ, ఐటెల్, లెనోవా, రియల్ మి, పోకో, ఆనర్, మైక్రోమాక్స్, నోకియా, కార్బన్, లావా, జీఓ, సెల్కాన్, యెల్ యెఫ్ వై ఇతర సెల్ ఫోన్లు ఉన్నాయి. అలాగే ఉపయోగించినవి, పాక్షికంగా దెబ్బతిన్న వాచీలు (13 లాట్లు) టైటాన్, ఫాస్ట్ ట్రాక్, సోనాటా, హెచ్ఎంటీ, కాసియో, టైమెక్స్, స్వాచ్, సిటిజెన్, టైమ్స్, టైమ్ వెల్, ఫోస్సిల్ మొత్తం (35) లాట్లు ఉన్నాయి. ఆసక్తి కలిగిన వారు పూర్తి వివరాలు జనరల్ మేనేజర్ వేలం, ఏఈఓ టీటీడీ, హరేకృష్ణ మార్గ్ 08772264429 ఫోన్ నెంబర్, టీటీడీ వెబ్‌సైట్ ఎ.ఎ.ఎ. ఉద్యోగులు/చిరునామా ద్వారా సంప్రదించగలరు.

## గద్దర్ కి జర్నలిస్టు ప్రతినిధుల నివాళి

తిరుపతి ప్రతినిధి (సూర్య వాస్తవం): ప్రజా గాయకుడు గద్దర్ విగ్రహానికి జర్నలిస్టు ప్రతినిధులు నివాళులర్పించారు. గద్దర్ ప్రథమ వర్ధంతి సందర్భంగా ట్యాంకు బండ్ పై దగ్గర ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద ఆయన చిత్రపటానికి జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (జాప్) రాష్ట్ర కార్యదర్శి కల్లుపల్లి సురేంధర్ రెడ్డి, ఏపీయూడబ్ల్యూజే తిరుపతి జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి మబ్బు నారాయణ రెడ్డి పూలమాల వేసి పుష్పాంజలి ఘటించి, నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గద్దర్ విప్లవోద్యమ నాయకుడే కాదని, సామాజిక వర్గాల విప్లవ మహోద్యమ నేత అన్నారు.




# అనధికార ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తే చర్యలు : కమిషనర్ హెచ్చరిక

తిరుపతి ప్రతినిధి (సూర్య వాస్తవం): అనుమతులు లేకుండా, ప్రజలకు ఇబ్బంది కలిగేలా నగరంలో హోర్డింగులు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్. మౌర్య హెచ్చరించారు.

మంగళవారం తెల్లవారి నుంచి పారిశుద్ధ్య పనులను, అన్నా క్యాంటీన్లు పునః ప్రారంభోత్సవ పనులను, డ్రైనేజీ కాలువలను, ఇంజినీరింగ్, హెల్త్ అధికారులు, సిబ్బందితో కలిసి కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. నగరంలో ఎక్కడబడితే అక్కడ, డివైడర్ల మధ్యలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తున్నారని, దీంతో ప్రజలకు, వాహన చోదకులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. నగరంలోని కొన్ని ప్రాంతాల్లో తెల్లవారుజామున కవర్లు, గోతాల్లో చెత్త రోడ్లపై వేస్తున్నారని, వీటి వలన అంటువ్యాధులు ప్రబలే అవకాశం ఎక్కువగా ఉందన్నారు. ప్రతి రోజు తమ సిబ్బంది మీ ఇంటి వద్దకే వస్తున్నారని, వారికి తడి, పొడి చెత్త వేర్వేరుగా ఇచ్చి సహకరించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. అలాగే భవన నిర్మాణ వ్యర్థాలను నగరంలో రోడ్లపైనే, పక్కనే పడేస్తున్నారన్నారు. భవన నిర్మాణ వ్యర్థాలను నిర్వహణ చేసే ప్లాంట్ తమ వద్ద ఉ



ందని, టౌన్ ప్లానింగ్ సిబ్బందికి సమాచారం ఇస్తే ప్లాంట్ కు తరలిస్తారన్నారు. చెత్త, భవన నిర్మాణ వ్యర్థాలు ఎక్కడబడితే అక్కడ వేసి నగరంలో పరిశుభ్రతను పాడు చేయవద్దని కమిషనర్ విజ్ఞప్తి చేశారు. చెత్త, భవన నిర్మాణ వ్యర్థాలు రోడ్లపై వేస్తే జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు. నగరంలో స్తంభాల మధ్య కేబుల్స్ ఎక్కువగా ఉన్నాయని, వాటిని సంబంధిత సంస్థలతో మాట్లాడి తొలగిస్తామన్నారు. భవన నిర్మాణాలకు అన్ని పర్మిషన్లు ఉంటే నిర్దిష్ట సమయంలో అనుమతులు మంజూరు చేయాలని టౌన్ ప్లానింగ్ అధికారులను ఆదేశించామన్నారు. నగరంలో ఖాళీ స్థలాలను గుర్తించామని, వెంటనే శుభ్రం చేసేలా యజమానులకు నోటీసులు ఇవ్వాలని ఆదేశించారు. వినాయక సాగర్ ఆహ్లాదంగా, శుభ్రంగా ఉంచుతామని, వాకర్స్ కోసం మరుగుదొడ్లు ఏర్పాటు చేస్తామన్నారు. నగరంలో ఎక్కడా వర్షపు నీరు నిలవకుండా తగు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

నగరంలో డ్రైన్ల మధ్యలో వెళ్లే పైపులను గుర్తించామని, అక్కడ నీరు కలుషితం కాకుండా తగు చర్యలు చేపడుతున్నామని అన్నారు. నగరంలో అక్కడక్కడ రోడ్లపై ఉన్న గుంతలు పూడ్చమని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ మోహన్, మునిసిపల్ ఇంజినీర్ వెంకట్రామి రెడ్డి, డిఈలు విజయకుమార్ రెడ్డి, శ్రావణి, శానిటరీ సూపర్ వైజర్లు చెంచయ్య, సుమతి ఉన్నారు.

## సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన

తిరుపతి ప్రతినిధి (సూర్య వాస్తవం): విద్యార్థి దశ నుంచే క్రమశిక్షణ, సత్ప్రవర్తనతో పాటు సమాజంలో జరుగుతున్న నేరాలు, వాటి నివారణపై విద్యార్థులకు అవగాహన ఎంతో అవసరం అని వెస్ట్ మహిళా రక్షక్ పోలీసులు తెలిపారు. జిల్లా ఎస్పీ ఎల్ సుబ్బారాయుడు ఆదేశాల మేరకు మంగళవారం తుమ్మలగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్, సైబర్ క్రైమ్, ఈవ్ టీజింగ్, ర్యాగింగ్, బాల కార్మికులు, పిల్లల దుర్వినియోగం, సోషల్ మీడియా క్రైమ్, బాల్య వివాహాలు, ఆన్‌లైన్ గేమ్ మోసాలు వంటి నేరాల గురించి వాటి పర్యవసానాలు వాటి నివారణ మార్గాలు, ట్రాఫిక్ నియమ నిబంధనలు, వ్యక్తిత్వ వికాసం గురించి తెలియజేస్తూ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మహిళా రక్షక్ పోలీసులు మాట్లాడుతూ.. సైబర్ క్రైమ్ ఒక మహమ్మారి సమాజాన్ని పట్టి పీడిస్తుంది, ఈ విషయం మనందరికీ తెలిసిందేనని, సైబర్ నేరాళ్ళు ఎక్కువగా చదువుతున్న విద్యార్థులనే టార్గెట్ చేసుకొని సైబర్ నేరాలకు పాల్పడతారన్నారు. అవగాహనతో సైబర్ క్రైమ్ బారిన పడకుండా ఉండాలన్నారు. సైబర్ నేరగాళ్ల మాటలకు ప్రలోభాలకు గురై వ్యక్తిగత సమాచారం ఆధార్ పాన్ వంటి వివరాలు ఎట్టి పరిస్థితుల్లో



అపరిచిత వ్యక్తులకు ఇవ్వరాదని సూచించారు. ఈవ్ టీజింగ్, ర్యాగింగ్ వంటి వాటికి పాల్పడితే వారిపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పట్ల మర్యాదపూర్వకంగా నడుచుకుని, సమాజం పట్ల నిబద్ధతతో నడుచుకుని మీ ఉన్నత భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలన్నారు. బాల కార్మికులు, బాల్యవివాహాలు పిల్లలతో తప్పుగా ప్రవర్తించే వారి గురించిన డయల్ 100 ద్వారా పోలీసులకు సమాచారం ఇస్తే సకాలంలో వారిపై పోలీసులు చర్యలు తీసుకుంటారని మహిళా రక్షక్ పోలీసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెస్ట్ మహిళా రక్షక్ పోలీసులు, తుమ్మలగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## తల్లి పాలపై అవగాహన

తిరుపతి ప్రతినిధి (సూర్య వాస్తవం): శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలోని ఓం సైన్స్ విభాగం ఆధ్వర్యంలో తల్లి పాలు వారోత్సవాలను నిర్వహించి శిశువుల తల్లుల ఆరోగ్యం శ్రేయస్సును నిర్ధరించి తల్లి పాలు ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. తల్లి పాలు వారోత్సవాలలో భాగంగా మంగళవారం హోమ్ సైన్స్ విభాగం న్యూట్రిషన్ అండ్ హెల్త్ కేర్ సైన్సెస్, ఎన్ఎస్ఎస్ యూనిట్ సహకారంతో పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం విద్యార్థులు స్ఫూర్తిదాయకమైన రచన, పోస్టర్, మేకింగ్ పోటీలను నిర్వహించారు. పోటీలలో పాల్గొన్న విద్యార్థులు తమ సృజనాత్మకతను థీమ్‌పై అవగాహనను నినాదాలు పోస్టర్ల ద్వారా



ప్రదర్శించారు. తల్లి నవ జాత శిశువులకు తల్లి పాలు ఇవ్వడం వల్ల కలిగే అనేక ప్రయోజనాలను ప్రాముఖ్యతను తెలియజేశారు. మాతా శిశు ఆరోగ్యాన్ని పెంపొందించడంలో విద్యార్థులు తమ ప్రతిభను, నిబద్ధతను ప్రదర్శించేందుకు వేదికను కల్పించింది. తల్లి పాల ప్రాముఖ్యతను పెంపొందించడానికి సమాజంపై దాని సానుకూల ప్రభావాన్ని పెంపొందించడానికి వివిధ విభాగాలకు చెందిన విద్యార్థుల కృషితో ఈ కార్యక్రమం విజయవంతమైంది. ఈ కార్యక్రమంలో హోమ్ సైన్స్ హెడ్, ఫ్యాకల్టీ ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రామ్ ఆఫీసర్, చురుకుగా పాల్గొన్న విద్యార్థులను ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను అభినందించారు.

## సీపీఆర్‌పై విద్యార్థులకు శిక్షణ

తిరుపతి ప్రతినిధి (సూర్య వాస్తవం): శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం, మహిళా అధ్యయన విభాగం, నర్సింగ్ కాలేజీ ఎన్ఎస్ఎస్ యూనిట్ 3 ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ ఆర్ట్స్ కళాశాలలో మంగళవారం విద్యార్థులకి సీపీఆర్‌పై శిక్షణ కార్యక్రమాన్ని




నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కమ్యూనిటీ మెడిసిన్ విభాగ అసోసియేట్ ప్రొఫెసర్, డా. చంద్రశేఖర్ సీపీఆర్ విధానాన్ని వివరిస్తూ, వ్యక్తి గుండె కొట్టుకోవడం స్తంభించినప్పుడు లేదా ఊపిరి తిత్తులు శ్వాస తీసుకోని స్థితిలో ఉన్నప్పుడు వాటిని పునరుద్ధరణకు చేసే అత్యవసర ప్రక్రియని సీపీఆర్ అంటారన్నారు. కాకపోతే దీనిని ఒక ప్రత్యేక పద్ధతిలో చేయాలని సూచించారు. ఈ పద్ధతులను వివరిస్తూ, స్పృహ తప్పి పడిపోయిన వ్యక్తి పరిసరాలను ముందుగా గమనించి, సురక్షితమైన చదునైన ప్రాంతానికి తరలించి, స్పృహ కోల్పోయిన వ్యక్తి రెండు భుజాలను పట్టుకుని ఊపుతూ లేపే ప్రయత్నం చేయాలన్నారు. అప్పటికీ లేవకపోతే, గొంతు దగ్గర చేతి వేళ్లతో పల్స్ పరిశీలించాలన్నారు. కదలికలను శ్వాసను గమనించి, ఎలాంటి స్పందనా లేని యెడల మరొక వ్యక్తిని సహాయానికి పిలిచి, అంబులెన్స్ కి కాల్ చేయమని చెప్పి, తను సీపీఆర్ మొదలు పెట్టాలని తెలియజేశారు. నిమిషానికి 100 -120 సార్లు ఛాతి మీద ఐదంటి లోపలికి వెళ్ళి వచ్చేలాగా ఈ పద్ధతులను ఇవ్వాలని డెమాన్‌స్ట్రేషన్ ద్వారా వివరించి, విద్యార్థులతో మనిక్యూన్ ద్వారా ప్రాక్టీస్ చేయించారు. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యయన విభాగ ఇన్‌ఛార్జ్ హెడ్ డా. నీరజ, ఎన్ఎస్ఎస్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ సత్యనారాయణ, వైస్ ప్రిన్సిపాల్ పరమేశ్వర్, నర్సింగ్ కాలేజీ అధ్యాపకులు ముని చంద్రిక, జ్యోత్స్న, విద్యార్థులు పాల్గొన్నారు.

## కోనేటికి బళ్లారి రాఘవ జాతీయ అవార్డు ప్రదానం

– ఘనంగా సత్కరించిన కళా రంగ ప్రముఖులు

తిరుపతి ప్రతినిధి (సూర్య వాస్తవం): విశ్వ నట చక్రవర్తి రంగస్థల రత్నం బళ్లారి రాఘవ జాతీయ అవార్డు గ్రహీత ఎస్వీ నాట్య కళా పరిషత్ కార్యదర్శి కోనేటి సుబ్బరాజును



తిరుపతి కళాకారులు మంగళవారం ఘనంగా సత్కరించి అభినందించారు. కళాకారుడిగా, కళాపోషకుడిగా కోనేటి సుబ్బరాజు శ్రీనివాస కళ్యాణం, పార్వతి కళ్యాణం, నర్తనశాల, అహో ఆంధ్ర భోజ, సిద్ధి సాయిబాబా మహత్యం, లవకుశ, మాయాబజార్, దానవీరశూరకర్ణ వంటి నాటకాలను అద్భుత సెట్టింగ్ ల మధ్య సుమారు 60 మంది కళాకారుల బృందంతో దేశ వ్యాప్తంగా నాటకాలు ప్రదర్శించి, నాటక కళతో పాటు కళాకారులను ప్రోత్సహిస్తూ కళామతల్లికి అందిస్తున్న సేవలను గుర్తించి బళ్లారి రాఘవ మెమోరియల్ ట్రస్ట్ ఆయనను ఈ అవార్డుకు ఎంపిక చేశారు. ఈ మేరకు బళ్లారి రాఘవ జయంతి సందర్భంగా నిర్వహించిన అవార్డు ప్రధానోత్సవంలో ఆయనను బళ్లారి రాఘవ జాతీయ అవార్డుతో ఘనంగా సత్కరించి అభినందించారు. రెండు తెలుగు రాష్ట్రాలలో కోనేటి సుబ్బరాజు ఈ ప్రతిష్టాత్మక అవార్డు అందుకోవడంతో తిరుపతి కళాకారులు శ్రీవెంకటేశ్వర నాట్య కళ కళా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయనను సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాకారులు బొందు రామచంద్రారెడ్డి, ఆమూరి సుబ్రమణ్యం, శాంతోలు హరినాథ్, గోపాల్‌రావు, రంగస్థలి చైర్మన్ గుండాల గోపినాథ్ రెడ్డి, చంద్రారెడ్డి, విజయబాబు, ముని సుబ్రమణ్యం పాల్గొన్నారు.

## ఘనంగా కిరణ్ రాయల్ పుట్టినరోజు వేడుకలు

– పలు ప్రాంతాల్లో అన్నదానం, ప్రత్యేక పూజలతో కేక్ కట్ చేసి సంబరాలు

– పలువురు కూటమి నేతలు, నాయకులు కార్యకర్తలు సత్కరించి శుభాకాంక్షలు

తిరుపతి ప్రతినిధి (సూర్య వాస్తవం): నియోజకవర్గ జన సేన పార్టీ



ఇన్‌ఛార్జి కిరణ్ రాయల్ పుట్టినరోజు వేడుకలు మంగళవారం నగరంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్డీఏ కూటమి నాయకులు కిరణ్ రాయల్ పుట్టినరోజు సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి, పలువురు నాయకులు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆంధ్రాబ్యాంక్ కాలనీ లోని ఆయన నివాసం వద్ద జనసేన, టీడీపీ, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఏర్పాటు చేసిన భారీ కేకును కట్ చేసి టపాకాయలు పేల్చి సంబరాలు చేసుకున్నారు. పలువురు నాయకులు నేరుగా వచ్చి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కూటమి ముఖ్య నేతలు చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, నరసింహ యాదవ్, ఎన్. వి ప్రసాద్, సైకం జయ చంద్రారెడ్డి, చిన్నం రమణ, పులివర్తి నాని, పూకా విజయ్ కుమార్, చిన్న బాబు, భాను ప్రకాష్ రెడ్డి, కోలా ఆనంద్, సామంచి శ్రీనివాసులు, పలువురు వ్యాపారవేత్తలు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని కిరణ్ రాయల్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జన సైనికులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


# విద్యార్థులూ.. మాదకద్రవ్యాల జోలికి వెళ్ళకండి..

ఆకర్షణలకు లోను కాకుండా యువత అప్రమత్తంగా ఉండాలి..

తల్లిదండ్రుల ఆశయాల లక్ష్యసాధనకు కృషి చేయండి..

మదనపల్లె సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ డి కొండయ్య నాయుడు...

మదనపల్లె క్రైమ్ సూర్య వాస్తవం న్యూస్ : విద్యార్థులు మాదకద్రవ్యాల జోలికి వెళ్ళకండి.. ఆకర్షణలకు లోను కాకుండా యువత అప్రమత్తంగా ఉండాలి, తల్లి దండ్రుల ఆశయాల కోసం లక్ష్యసాధనకు కృషి చేయండని మదనపల్లె సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ డి కొండయ్య నాయుడు పిలుపునిచ్చారు. మదనపల్లె పుంగనూరు రోడ్డులోని ఓ ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం సాయంత్రం కళాశాల విద్యార్థులకు డ్రగ్స్, గంజా, మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై అవగాహన సదస్సు తాలూకా సీఐ ఎస్ శేఖర్ అధ్యక్షతలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన డీఎస్పీ మాట్లాడుతూ.. విద్యార్థులు, యువతను పట్టి పీడిస్తున్న ప్రధాన సమస్య మత్తు పదార్థాల వినియోగం అన్నారు. మత్తు వల్ల యువత చాలామంది తీవ్ర అనారోగ్య సమస్యలకు లోనై జీవితాలను పాడు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తద్వారా ఎన్నో ఆశలు పెట్టుకున్న కుటుంబాలు వీధిన పడుతున్నాయన్నారు. యువతకు యువ్వన దశ చాలా కీలక మైనదని దురలవాట్లకు, ఆకర్షణలకుగురికావద్దన్నారు. తల్లిదండ్రుల ఆశలు, ఆశయాలను నెరవేర్చుకోవాలని కోరారు. మాదకద్రవ్యాల విషయంలో అప్రమత్తంగా ఉంటామనిడీఎస్పీ గారు విద్యార్థులచేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో తాలూకా సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ శేఖర్ గారు విద్యార్థుల బంగారు భవిష్యత్తు కోసం కొన్ని సలహాలు సూచనలు అందజేశారు కళాశాల డైరెక్టర్ శ్రీ రామలింగారెడ్డి గారు ప్రసంగిస్తూ విద్యార్థులు క్రమశిక్షణతో ఉన్నత శిఖరాల అధిరోహించాలని మాదకద్రవ్యాల మత్తులో పడి భవిష్యత్తును చిత్తు చేసుకోవద్దని సూచించారు ఈ కార్యక్రమంలో మదనపల్లె టూ టౌన్ హెడ్ కానిస్టేబుల్ జీజీ రామమూర్తి, అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.






Truth of News
సూర్య వాస్తవం
http://www.suryavastavam.in





## మనసులో మాట బయటపెట్టిన హరీష్ శంకర్

సాధారణ కథకు కమర్షియల్ ఎలిమెంట్స్ జోడించి తన టేకింగ్‌తో ప్రేక్షకులను అలరించే దర్శకుడు హరీశ్ శంకర్. రవితేజ కథానాయకుడిగా ఆయన దర్శకత్వంలో రాబోతున్న చిత్రం 'మిస్టర్ బచ్చన్' .భాగ్యశ్రీ బోర్సే కథానాయిక. తాజాగా ఓ కార్యక్రమంలో పాల్గొన్న హరీశ్ శంకర్ పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. మల్టీస్టారర్ తీయాల్సి వస్తే ఎవరితో తీస్తారని అడగ్గా, పవన్‌కల్యాణ్, రవితేజతో చేస్తానని అన్నారు. ఈ ఇద్దరిలో ఏ ఒక్కరు తెరపై కనిపించినా మాస్ ప్రేక్షకులు విజిల్స్ హోరెత్తిస్తారు. అలాంటిది ఇద్దరు హీరోలు ఒకే ఫ్రేమ్‌లో కనిపిస్తే, పూనకాలతో ఊగిపోవడం ఖాయం. ఈ విషయం సామాజిక మాధ్యమాల వేదికగానూ ట్రెండ్ అవుతుండటంతో ఓ ట్వీట్‌కు కూడా హరీశ్ రిప్లై ఇచ్చారు. 'చాలా మంది చాలాసార్లు అడిగారు. అది కార్యరూపం దాల్చాలని ఆశిద్దాం' అన్నారు. అలాగే, మహేశ్‌బాబుతోనూ ఒక సినిమా చేయాలని ఉందని అన్నారు. అది తన చిరకాల కోరిక అని అభిప్రాయపడ్డారు. అలాగే, కొన్ని సందర్భాల్లో దర్శకుడిగా తాను ఫెయిల్ అయి ఉండవచ్చు. కానీ, తన సినిమాల విషయంలో మ్యూజిక్ డైరెక్టర్ తమన్ ఎప్పుడూ ఫెయిల్ కాలేదని హరీశ్ శంకర్ చెప్పుకొచ్చారు. ఇక 'మిస్టర్ బచ్చన్' విషయానికొస్తే, హిందీలో విజయవంతమైన 'రైడ్'కు రీమేక్‌గా దీన్ని తీసుకొస్తున్నారు. ఇప్పటికే విడుదల చేసిన పాటలు, ప్రచార చిత్రాలు సినిమాపై ఆసక్తిని పెంచాయి. రవితేజ నటన, హరీశ్ శంకర్ టేకింగ్‌తో పాటు, భాగ్యశ్రీ బోర్సే అందాలు సినిమాపై అంచాలను పెంచాయి. తొలి సినిమాతోనే సామాజిక మాధ్యమాల వేదికగా యువ హృదయాలను భాగ్యశ్రీ కొల్లగొడుతోంది.

## పోలీస్‌గా విశ్వక్‌సేన్ కొత్త మూవీ


టాలీవుడ్ హీరో విష్వక్ సేన్ వరుస సినిమాలతో అలరించేందుకు సిద్ధమయ్యారు. రెండు చిత్రాలు సెట్స్‌పై ఉండగా.. తాజాగా మరో ప్రాజెక్ట్‌ను ప్రకటించారు. వీఎస్13 వర్కింగ్ టైటిల్‌తో ఓ పోస్టర్ విడుదల చేశారు. శ్రీధర్ గంట దర్శకత్వంలో ఇది తెరకెక్కనుంది. 'కాంతార' మ్యూజిక్ డైరెక్టర్ అజనీష్ దీనికి స్వరాలు అందించనున్నారు. పోస్టర్ చూస్తే ఇందులో విష్వక్ పోలీస్‌గా కనిపించనున్నట్లు తెలుస్తోంది. యాక్షన్ డ్రామాగా ఇది రానుంది. త్వరలోనే ఈ సినిమాకు సంబంధించిన మరిన్ని వివరాలను వెల్లడించనున్నారు. ప్రస్తుతం విష్వక్ రెండు సినిమాలతో బిజీగా ఉన్నారు. రవితేజ ముళ్లపూడి దర్శకత్వంలో 'మెకానిక్ రాకీ'లో నటిస్తున్నారు. రాకీగా ఆయన మాస్ లుక్‌లో కనిపించనున్న ఈ చిత్రంలో మీనాక్షి చౌదరి కథానాయిక. కామెడీ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ఇది రానుంది. దీనితో పాటు ఇటీవల 'లైలా' అనే కొత్త సినిమాను ప్రకటించిన సంగతి తెలిసిందే. ఇందులో ఆయన అమ్మాయిగా కనిపించనున్నారు. రామ్‌నారాయణ్ దర్శకత్వంలో రూపొందుతోన్న చిత్రమిది. ÷న్ స్క్రీన్స్ పతాకంపై సాహు గారపాటి నిర్మిస్తున్నారు. ఈ సినిమాను వచ్చే ఏడాది ఫిబ్రవరి 14న విడుదల చేయనున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. విభిన్నమైన రొమాంటిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రానున్నట్లు ఈ చిత్రంలో కథానాయిక పాత్రకు కూడా ప్రాధాన్యముందని సమాచారం.




## బాలకృష్ణ సరసన ముగ్గరు హీరోయిన్లు

స్టార్ హీరో బాలకృష్ణకు ఉన్న ఫాలోయింగ్ అంతాఇంతా కాదు. ఆయన సినిమాల గురించి ఏ అప్‌డేట్స్ వచ్చినా అవి క్షణాల్లో వైరల్‌గా మారతాయి. ప్రస్తుతం వరుస సినిమాలతో బిజీగా ఉన్న బాలయ్య పేరు సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతోంది. ఆయన సినిమాలకు సంబంధించిన కొన్ని వార్తలు తెగ షేర్ అవుతున్నాయి. బాలకృష్ణ –బాబీ కాంబినేషన్‌లో ఓ సినిమా (ఎన్‌బికె109) తెరకెక్కుతోన్న విషయం తెలిసిందే. ఈ చిత్రానికి సంబంధించిన ఒక వార్త నెట్టింట సందడి చేస్తోంది. ఇందులో బాలకృష్ణ సరసన ముగ్గురు హీరోయిన్లు నటించనున్నట్లు తెలుస్తోంది. ఊర్వశీ రౌతేలా, ప్రగ్యా జైస్వాల్, శ్రద్దా శ్రీనాథ్ ఇందులో కీలకపాత్రల్లో కనిపించనున్నారని టాక్ వినిపిస్తోంది. ఇదే నిజమైతే బాలయ్య సరసన ప్రగ్యాలను తెరపై రెండోసారి చూడొచ్చని అభిమానులు అనుకుంటున్నారు. ఇందులో బాబీదేవోల్ విలన్‌గా కనిపించనున్నారు. మాస్ యాక్షన్ కథాంశంతో రూపొందుతోన్న ఈ సినిమాలో బాలయ్య రెండు కోణాలున్న పాత్రలో కనువిందు చేయనున్నట్లు తెలుస్తోంది. చాలా సంవత్సరాల తర్వాత ఆయన క్లాసీ లుక్‌లో కనిపించనున్నారట. అలాగే దీనిలో పొలిటికల్ బ్యాక్‌డ్రాప్ నేపథ్యం ఉంటుందని టాక్. ఈ ఏడాది సూపర్ హిట్‌ను సొంతం చేసుకున్న చిత్రాల్లో ఫహద్ ఫాజిల్ నటించిన 'ఆవేశం' ఒకటి. జీతూ మాధవన్ దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రం మంచి కలెక్షన్లు సొంతం చేసుకుంది. కేవలం రూ.30 కోట్లతో నిర్మించిన ఈ యాక్షన్ కామెడీ ఫిల్మ్ ప్రపంచవ్యాప్తంగా రూ.150కోట్లు వసూలుచేసింది. ఇప్పుడీ చిత్రాన్ని బాలకృష్ణ రీమేక్ చేయనున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఈ సినిమా హక్కులను కూడా టాలీవుడ్‌కు చెందిన ఓ ప్రముఖ నిర్మాణ సంస్థ కొనుగోలు చేసినట్లు టాక్ వినిపిస్తోంది. దీనికి సంబంధించిన అధికారిక సమాచారం త్వరలోనే రానున్నట్లు తెలుస్తోంది.






## ఎన్టీఆర్..ప్రశాంత్ నీల్ మూవీకి 9న ముహూర్తం

జూనియర్ ఎన్టీఆర్ ప్రస్తుతం పాన్ ఇండియా ప్రాజెక్ట్ దేవరతో ఫుల్ బిజీగా ఉన్న విషయం తెలిసిందే. ఇప్పటికే విడుదల చేసిన చుట్టమల్లె సాంగ్ నెట్టింటిని షేక్ చేస్తోంది. సెప్టెంబర్ 27న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఇదిలా ఉంటే తారక్ మరోవైపు ప్రశాంత్ నీల్ డైరెక్షన్‌లో ఎన్టీఆర్ 31 కు కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. చాలా రోజుల తర్వాత తాజాగా ఈ భారీ సినిమాకు సంబంధించిన వార్త ఒకటి నెట్టింట వైరల్ అవుతూ అభిమానులను ఖుషీ చేస్తోంది. తారక్ ఎన్టీఆర్ 31 సినిమా లాంచింగ్‌కు ముహూర్తం ఖరారైంది. ఈ మూవీని ఆగస్టు 9న ఘనంగా ప్రారంభించేందుకు రెడీ అయ్యారు మేకర్స్. ప్రశాంత్ నీల్ ప్రాజెక్ట్‌కు డ్రాగన్ అనే టైటిల్‌ను పరిశీలిస్తున్నట్టు ఇప్పటికే ఆన్‌లైన్‌లో వార్తలు హల్ చల్ చేస్తున్నాయి. ఇక ప్రశాంత్ నీల్ సలార్‌తో బాక్సాఫీస్‌ను షేక్ చేశాడని తెలిసిందే. ప్రస్తుతానికి ఈ ఫ్రాంచైజీ ప్రాజెక్ట్ సీక్వెల్ సలార్ 2పై ఫోకస్ పెట్టాడని ఇన్‌సైడ్ టాక్ నడుస్తోంది. తారక్ కూడా దేవర, వార్ 2 సినిమాలతో బిజీగా ఉన్నాడు. ఈ రెండు సినిమాల షూటింగ్‌పై క్లారిటీ వచ్చిన తర్వాత ఎన్టీఆర్ 31 రెగ్యులర్ షూటింగ్ షెడ్యూల్ పై స్పష్టత రానుందని తెలుస్తోంది.



### సెమీస్‌కు దూసుకెళ్లిన వినేష్ ఫోగట్

పారిస్ ఒలింపిక్స్‌లో భారత మహిళా రెజ్లర్ వినేష్ ఫోగట్ అద్భుత ప్రదర్శన కనబరిచింది. క్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌లో విజయం సాధించి సెమీ ఫైనల్స్‌లోకి దూసుకెళ్లింది. ఉక్రెయిన్ కు చెందిన ప్రొవోకేషన్‌ను 7–5తో ఓడించింది. దీంతో.. సెమీస్ లోకి ప్రవేశించింది. ఇప్పుడు తను పతకాన్ని సాధించేందుకు కేవలం ఒక గెలుపు దూరంలో ఉంది. కాగా.. ఈరోజు రాత్రి 10:15 గంటలకు సెమీ ఫైనల్ మ్యాచ్ జరగనుంది. కాగా.. ఇంతకుముందు జరిగిన క్వార్టర్ ఫైనల్స్ మ్యాచ్ లో ప్రపంచ నంబర్ వన్, 2020 టోక్యో ఒలింపిక్స్ ఛాంపియన్ జపాన్ రెజ్లర్ సుసాకితో తలపడి 3–2 తేడాతో విజయం సాధించి.. క్వార్టర్ ఫైనల్స్ లోకి అడుగుపెట్టింది.



## టీ20 ప్రపంచకప్ 2024పై నీలినీడలు

మహిళల టీ20 ప్రపంచకప్ 2024 ఆరంభానికి రెండు నెలల కన్నా తక్కువ సమయం మాత్రమే ఉండగా.. ప్రస్తుతం బంగ్లాదేశ్‌లో రాజకీయ సంక్షోభం నెలకొంది. రిజర్వేషన్ల వ్యతిరేక ఆందోళనల నేపథ్యంలో జరిగిన ఘర్షణలు హింసాత్మకంగా మారడంతో అక్కడి పరిస్థితి చేజారింది. దాంతో బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనా తన పదవికి రాజీనామా చేశారు. దాంతో టీ20 ప్రపంచకప్‌పై నీలినీడలు కమ్ముకున్నాయి. ప్రస్తుతం బంగ్లా పరిస్థితులపై ఐసీసీ ఓ కన్నేసింది. బంగ్లాదేశ్‌లోని పరిస్థితులను ఐసీసీ పర్యవేక్షిస్తున్నట్లు తెలుస్తోంది. బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డుతో ఐసీసీ అధికారులు మాట్లాడినట్లు



తెలుస్తోంది. 'ఐసీసీ తన సభ్య దేశాలన్నింటిలో స్వతంత్ర భద్రతా పర్యవేక్షణ వ్యవస్థను కలిగి ఉంది. బంగ్లాదేశ్‌లోని పరిస్థితిని ఐసీసీ నిశితంగా పరిశీలిస్తోంది. టోర్నమెంట్ ఆరంభానికి ఇంకా ఏడు వారాలు మిగిలి ఉన్నాయి. అప్పుడే టోర్నీ మార్పు గురించి నిర్ణయం తీసుకోవడం చాలా తొందరపాటు అవుతుంది. అయితే ఆటగాళ్ల భద్రతే మా మొదటి ప్రాధన్యత. అందుకోసం మేము ఏ నిర్ణయం తీసుకోవడానికైనా సిద్ధం' అని ఐసీసీ బోర్డు సభ్యుడు ఒకరు చెప్పినట్లు ఓ జాతీయ మీడియా పేర్కొంది. బంగ్లాదేశ్‌లో ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా మహిళల టీ20 ప్రపంచకప్‌కు ప్రత్యామ్నాయ వేదికలు కూడా పరిశీలిస్తోందని తెలుస్తోంది. భారత్, శ్రీలంక, యూఏఈలను బ్యాకప్ ఆప్షన్స్‌గా ఐసీసీ ఉంచినట్లు సమాచారం. మెగా టోర్నీకి ఇంకా 7 వరాల సమయం ఉన్నా.. 2 వారాల ముందే టీమ్స్ అక్కడికి చేరుకొని ప్రాక్టీస్ చేస్తాయన్న విషయం తెలిసిందే. పురుషుల టీ20 ప్రపంచకప్‌కు శ్రీలంక సెప్టెంబర్ మరియు అక్టోబర్ మధ్య ఆతిథ్యం ఇచ్చింది. కాబట్టి బంగ్లాలో కుదరకుంటే.. శ్రీలంకలో టోర్నీ జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ఇప్పటికే నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం అక్టోబర్ 3 నుంచి 20 వరకు మహిళల టీ20 ప్రపంచకప్‌కు బంగ్లాదేశ్ ఆతిథ్యం ఇవ్వాల్సి ఉంది.



## మళ్లీ బ్యాట్ పట్టనున్న దినేశ్ కార్తీక్

గత జూన్‌లో అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించిన టీమిండియా మాజీ వికెట్ కీపర్ దినేష్ కార్తీక్ మళ్లీ బ్యాట్ పట్టనున్నాడు. సౌతాఫ్రికా టీ20 లీగ్‌లో పార్ల్ రాయల్స్ జట్టు తరఫున కార్తీక్ బరిలోకి దిగనున్నాడు. ఈ విషయాన్ని పార్ల్ రాయల్స్ మేనేజ్‌మెంట్ ఓ ప్రకటనలో తెలిపింది. సౌతాఫ్రికా టీ20 లీగ్‌లో ఆడనున్న మొదటి భారత ఆటగాడిగా డీకే రికార్డుల్లో నిలవనున్నాడు. 2004 సెప్టెంబర్‌లో అంతర్జాతీయ అరంగేట్రం చేసిన దినేష్ కార్తీక్.. భారత్ తరఫున చివరగా టీ20 ప్రపంచకప్ 2022లో ఆడాడు. భారత్ తరఫున 26 టెస్టుల్లో 1025, 94 వన్డేల్లో 1752, 60 టీ20ల్లో 686 పరుగులు చేశాడు. కీపర్‌గా 172 ఔట్లలో పాలు పంచుకున్నాడు. డీకే ఐపీఎల్‌లో తనదైన ముద్ర వేశాడు. 257 మ్యాచ్‌లాడి 4842 పరుగులు సాధించాడు. ఐపీఎల్ 2024లో ఆర్‌సీబీ తరఫున ఆడిన డీకే.. సీజన్ అనంతరం రిటైర్మెంట్ ఇచ్చాడు.ఐపీఎల్‌లో అత్యధిక మ్యాచ్‌లు ఆడిన ఆటగాళ్ల జాబితాలో దినేష్ కార్తీక్ రెండో స్థానంలో ఉన్నాడు. ఇప్పటివరకు జరిగిన 17 ఎడిషన్‌లలో పాల్గొన్న డీకే.. కేవలం రెండు మ్యాచ్‌లను మాత్రమే మిస్ అయ్యాడు. ఐపీఎల్‌లో ఢిల్లీ డేర్ డెవిల్స్ (2008, 2009, 2010), కింగ్స్ ఎలెవెన్ పంజాబ్ (2011), ముంబై ఇండియన్స్ (2012, 2013), ఢిల్లీ క్యాపిటల్స్ (2014), ఆర్‌సీబీ (2015), గుజరాత్ లయన్స్ (2016, 2017), కేకేఆర్ (2018, 2019, 2020, 2021), ఆర్‌సీబీ (2022, 2023, 2024)కి ఆడాడు. ఇక ఐపీఎల్ 2025లో ఆర్‌సీబీ జట్టుకు బ్యాటింగ్ కోచ్‌గా, మెంటార్‌గా బాధ్యతలు చేపట్టనున్నాడు. ప్రస్తుతం స్కై స్పోర్ట్స్ తరఫున 100 ఫార్మట్ మ్యాచ్‌లకు కామెంటేటర్‌గా ఉన్నాడు.

## నేడు కొలంబో వేదికగా శ్రీలంకతో మూడో వన్డే

ఆగస్టు 7న కొలంబో వేదికగా శ్రీలంకతో వన్డే సిరీస్‌లో భారత్ చివరిదైన మూడో మ్యాచ్ ఆడాల్సి ఉంది. ఈ మ్యాచ్ కోసం, టీం ఇండియా ప్లేయింగ్ 11కి సంబంధించి ఖచ్చితంగా కొన్ని కఠినమైన నిర్ణయాలు తీసుకోవలసి ఉంటుంది. మొదటి రెండు వన్డేలలో ప్రదర్శన ప్రత్యేకంగా లేని ఆటగాళ్లను మినహాయించవలసి ఉంటుంది. వీరు టీమిండియా ఓటమికి కారణం అయ్యారు. శ్రీలంకతో జరిగిన వన్డే సిరీస్ ఇప్పటివరకు భారత్ అంచనాలకు విరుద్ధంగా సాగింది. యువ ఆటగాళ్లతో కూడిన టీమ్ ఇండియా టీ20 సిరీస్‌లో అద్భుత ప్రదర్శన చేసి శ్రీలంకను క్లీన్‌స్వీప్ చేసి 3–0తో గెలిచింది. అయితే, వన్డే సిరీస్‌లో కీలక ఆటగాళ్లు ఉన్నప్పటికీ భారత్ 0–1తో వెనుకంజలో ఉంది. ఆదివారం జరిగిన రెండో మ్యాచ్‌లో భారత జట్టు 32 పరుగుల తేడాతో శ్రీలంక చేతిలో ఓడిపోయింది. తొలి వన్డే టై అయింది. ఇలాంటి పరిస్థితుల్లో మూడో వన్డేలో టీమిండియా ఎలాగైనా గెలవాల్సిందే.. లేకుంటే ఓటమితో సిరీస్ కోల్పోవడం ఖాయం. ఆగస్టు 7న కొలంబో వేదికగా శ్రీలంకతో వన్డే సిరీస్‌లో భారత్ చివరిదైన మూడో మ్యాచ్ ఆడాల్సి ఉంది. ఈ మ్యాచ్ కోసం, టీం ఇండియా ప్లేయింగ్ 11కి సంబంధించి ఖచ్చితంగా కొన్ని కఠినమైన నిర్ణయాలు తీసుకోవలసి ఉంటుంది. మొదటి రెండు వన్డేలలో ప్రదర్శన ప్రత్యేకంగా లేని ఆటగాళ్లను మినహాయించవలసి ఉంటుంది. వీరు టీమిండియా ఓటమికి కారణం అయ్యారు.శ్రీలంకతో వన్డే సిరీస్‌కు హార్దిక్ పాండ్యా గైర్హాజరీలో అవకాశం దక్కించుకున్న శివమ్ దూబే చాలా సాధారణ ప్రదర్శన చేశాడు. బ్యాటింగ్ చేస్తున్నప్పుడు స్పిన్ బౌలర్లపై తన సత్తాను బట్టి భారీ హిట్స్ కొడతాడని అతడి నుంచి ఆశించారు. కానీ, అది జరగలేదు. టీమ్ ఇండియాను విజయానికి చేరువ చేసిన తర్వాత మొదటి వన్డేలో దూబే అవుట్ అయ్యాడు. మ్యాచ్‌ను ముగించలేకపోయాడు. రెండవ వన్డేలో అతను 4 బంతులు మాత్రమే ఆడాడు. కానీ, తన ఖాతా తెరవడంలో విఫలమయ్యాడు. ఇలాంటి పరిస్థితుల్లో టీమిండియా అతడికి మూడో వన్డే నుంచి నిష్క్రమించే మార్గం చూపాల్సి ఉంటుంది. స్ట్ బౌలర్ అర్ష్‌దీప్ సింగ్ ఇటీవలి కాలంలో టీ20 ఇంటర్నేషనల్స్‌లో అద్భుత ప్రదర్శన చేసినా వన్డే మ్యాచ్‌లలో తన లయను చూపించలేకపోయాడు. శ్రీలంకతో జరిగిన తొలి, రెండో వన్డేలో అర్ష్‌దీప్ సింగ్ చివరి ఓవర్లలో చాలా పరుగులు ఇచ్చాడు. రెండో వన్డేలో అర్ష్‌దీప్‌కు ఒక్క వికెట్ కూడా దక్కలేదు. అతను 9 ఓవర్లలో 58 పరుగులు ఇచ్చాడు. ఇటువంటి పరిస్థితిలో, కెప్టెన్ రోహిత్ శర్మ, ప్రధాన కోచ్ గౌతం గంభీర్ ప్లేయింగ్ 11లో బయట కూర్చున్న ఫాస్ట్ బౌలర్లలో ఒకరికి అవకాశం ఇవ్వాల్సి ఉంటుంది. ప్రపంచకప్ ఫైనల్‌లో నెమ్మదిగా ఇన్నింగ్స్‌తో పలు విమర్శలను ఎదుర్కొన్న కేఎల్ రాహుల్. మరోసారి అభిమానుల టార్గెట్‌లో పడ్డాడు. తొలి వన్డేలో రాహుల్ 31 పరుగుల ఇన్నింగ్స్ ఆడాడు. కానీ, అతను మ్యాచ్‌ని పూర్తి చేయలేకపోయాడు. అదే సమయంలో, రెండవ వన్డేలో అతని ఖాతా కూడా తెరవలేకపోయాడు. అతను కేవలం 2 బంతుల్లో ఔటయ్యాడు. రాహుల్ ఆత్మవిశ్వాసం తక్కువగా ఉన్నట్లు కనిపిస్తోంది. ఇలాంటి పరిస్థితుల్లో నిర్ణయాత్మక మ్యాచ్‌లో రిషబ్ పంత్‌ను వికెట్ కీపర్ బ్యాట్స్‌మెన్‌గా ఆడించే ఆలోచనలో టీమిండియా ఉంది.



PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG,ON BEHALF OF IRS PUBLICATIONS.13-2-819-2 RAMBOW RESIDENCE,RTC BUS STAND ROAD. SRINIVASA NAGAR ANANTAPUR,ANDHRA PRADESH-515001. GSTIN:37AAJF15233N1ZY.TEL:7672042522.VIJ ADDRESS:SHEETAL APARTMENT,TF2 DR NO:39-2-15/IE VIJAYAWADA-10.CHIEF EDITOR MD. SHAFEE AHAMED, MOB NO:9948461699.-EDITOR-M.IRSHAD BAIG.CELL: 918500425222 (FOUNDER- N.ARIF ALI).



## ఫైళ్ల దగ్ధం కేసులో నిందితులను అరెస్టు చేయండి

**మదనపల్లె క్రైమ్ సూర్య వాస్తవం :** మదనపల్లె సబ్ కలెక్టరేట్లో ఫైళ్ల దగ్ధం కేసులో నిందితులను అరెస్టు చేయాలని మదనపల్లె కాంగ్రెస్ నియోజక వర్గ ఇన్‌ఛార్జ్ రెడ్డి సాహెబ్ డిమాండ్ చేశారు. సబ్ కలెక్టరేట్లో నిరసన తెలిపారు. గత నెల 21న గుర్తుతెలియని వ్యక్తులు రెవెన్యూ రికార్ధులు దగ్ధం చేసిన విషయం తెలిసిందే. ఫైళ్ల దగ్ధం జరిగి 15 రోజులు గడుస్తున్న నిందితులను గుర్తించడం, అరెస్టు చేయడంగానిచేయలేదని అన్నారు. అనంతరం ఏవోకు వినతి పత్రం ఇచ్చారు.

## కురబలకోట తహసీల్దార్ కార్యాలయం ఆకస్మికంగా తనిఖీ చేసిన సబ్ కలెక్టర్



**మదనపల్లె క్రైమ్ సూర్య వాస్తవం :** మదనపల్లె సబ్ కలెక్టర్ మేఘ స్వరూప్ మంగళవారం సాయంత్రం కురబలకోట తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యాలయంలోని అన్ని రకాల రెవిన్యూ రికార్డులను పరిశీలించారు. రైతుల నుంచి ముటేషన్లు ఎన్ని వచ్చాయి. వాటిలో ఎన్ని పరిస్కారం అయ్యాయి. ఎన్ని పెండింగ్ ఉన్నాయో అడిగి తెలుసు కున్నారు. గతంలో ఉన్న తహసిల్దార్ ఎన్ని ఎన్ ఓసీలు ఇచ్చారు. ఎన్ని పట్టాలు పంపిణీ జరిగింది. తహసిల్దార్ ను వివరంగా అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠినమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. వారి పనితీరును అడిగి తెలుసుకుని, లాగ్ బుక్కు తనిఖీ చేశారు.

## సారవ కూలి భవన కార్మికునికి తీవ్ర గాయాలు



**మదనపల్లె క్రైమ్ సూర్య వాస్తవం:** సార్వ కోలడంతో భవన నిర్మాణ పనులు చేస్తున్న ఓ కార్మికుడు కిందపడి కాళ్ళు విరిగి తీవ్రంగా గాయపడ్డాడు. ఘటనకు సంబంధించి చౌడేపల్లి పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. చౌడేపల్లె మండలం, పందిళ్లపల్లెకు చెందిన భవన నిర్మాణ కార్మికుడు సుబ్రహ్మణ్యం(46) అదే గ్రామంలో జరుగుతున్న ఓ ఇంటికి ప్లాస్టింగ్ పనులు చేస్తున్నాడు. ఈ క్రమంలో సారవ కూలడంతో కింద పడి కాళ్ళు, చేతులు విరిగి తీవ్రంగా గాయపడ్డాడు. సహచరులు గుర్తించి వెంటనే బాధితున్ని 108 సాయంతో కుటుంబీకులు మదనపల్లెకు జిల్లా ఆస్పత్రికి తరలించి వైద్యం అందించారు.

## భారీ స్థాయిలో క్రియాశీలక సభ్యత్వం నమోదు

**- జనసేన శ్రేణులకు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు కృతజ్ఞతలు**

తిరుపతి ప్రతినిధి (సూర్య వాస్తవం): నియోజక వర్గంలో భారీ స్థాయిలో జనసేన క్రియాశీలక సభ్యత్వం నమోదు చేసి టార్గెట్ పూర్తి చేశారు. ఇందులో 16, 065 మంది జనసేన సభ్యత్వం తీసుకున్నారు. గత ఏడాది 4, 700 మంది సభ్యత్వం తీసుకున్నారు. గత ఏడాదితో పోలిస్తే మూడింతలు జనసేన క్రియాశీలక సభ్యత్వం పెరిగింది. తిరుపతిలో రికార్డు స్థాయిలో జనసేన సభ్యత్వ నమోదు పెరగడంలో క్రియాశీలకంగా వ్యవహరించిన జన సైనికులు, నాయకులు, వీరమహిళలు, యువతకు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసలు కృతజ్ఞతలు తెలిపారు. గత నెల 18వ తేది ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తన నివాసంలో జనసేన క్రియాశీలక సభ్యత్వ నమోదును ప్రారంభించారు. 18వ తేదీ నుంచి 28వ తేది వరకు సభ్యత్వ నమోదుకు గడవు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ నిర్ణయించారు. అయితే పార్టీ శ్రేణుల నుంచి వచ్చిన ఒత్తిడి మేరకు జూలై 28 నుంచి ఈనెల 5వ తేది వరకు క్రియాశీలక సభ్యత్వ నమోదు కు అవకాశం జనసేన కల్పించింది. జనసేన సభ్యత్వ నమోదు సమయంలో అసెంబ్లీ సమావేశాలు జరగడంతో ఎమ్మెల్యే అమరావతికి వెళ్ళగా సభ్యత్వ నమోదు బాధ్యతను ఆరణి మదన్ తీసుకున్నారు. పార్టీ శ్రేణులను సభ్యత్వ నమోదులో క్రీయాశీలకంగా చేయడంతో పాటు స్వయంగా మదన్ 1050 మందిని పార్టీ సభ్యులుగా చేర్చి నియోజక వర్గంలో ఎక్కువ మందిని సభ్యులుగా చేర్చిన వారిలో మొదటి వ్యక్తిగా నిలిచారు.

## చెరువు ఆక్రమణపై కడ పీడీ కి ఫిర్యాదు

శాంతిపురం (సూర్య వాస్తవం): శాంతిపురం మండల పరిధిలోని నంజంపేట చెరువు ఆక్రమణకు గురైందని కడ ప్రాజెక్టు డైరెక్టర్ వికాస్ మర్మత్ కు మంగళవారం ఆ ఊరి గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. దీంతో ఆయన మంగళవారం నంజంపేట చెరువు ను పరిశీలించారు. అనంతరం రెవెన్యూ అధికారులకు చెరువును సర్వేచెయ్యాలని ఆదేశాలు జారీ చేశారు. చెరువు ఆక్రమణకు గురై ఉంటే ఆక్రమణ చేసిన వారికి నోటీసులు అందించి చర్యలు తీసుకుంటామని చెప్పారు. చెరువులో అభివృద్ధి పనులను చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ సిబ్బంది, రెవెన్యూ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## వ్యవసాయానికి సదుపాయాలు కల్పించండి



**తిరుపతి ప్రతినిధి (సూర్య వాస్తవం):** రాష్ట్రంలో ప్రస్తుతం అధికారంలో కూటమి ప్రభుత్వం జిల్లాలో వ్యవసాయ రంగానికి మూలిక సదుపాయాలు కల్పించడంలో చర్యలు తీసుకోవాలని కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు తిరకాల మోహన్ బాబు కోరారు. మంగళవారం ప్రెస్క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత వైసీపీ ప్రభుత్వంలో రైతులు తీవ్రంగా నష్టపోయారని నీటి సమస్య విత్తన సమస్యలతో సతమతమయ్యారని ఆరోపించారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జిల్లా రైతుల సమస్యలను పరిష్కరించడం న్యాయం చేస్తారని ఆయన కోరారు. వైసీపీ ప్రభుత్వంలో విత్తన సేకరణ పంపిణీలో అవినీతి కారణంగా సరైన విత్తనం లభించక రైతులు తీవ్రంగా నష్టపోయారని విమర్శించారు. జిల్లా వ్యాప్తంగా సాగునీటి కాలువలు మురుగు నీటి పారుదల వ్యవస్థ చాలా అధ్వానంగా ఉందని తెలిపారు. వెంటనే జిల్లాలోని అన్ని ప్రాంతాలలోని మురుగు నీటి కాలువలు పోటీకి తీసే కార్యక్రమం చేపట్టాలని, సాగునీటి నీరు పారుదల వరుసటకు సమగ్ర కార్యాచరణ చేపట్టాలని సాగునీటి సంఘాలను పునరుద్ధరించి, ప్రాంతాలవారీగా కాలువలు ఆధునీకరణ చేపట్టాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో కిసాన్ మోర్చా రైతు నాయకులు పాల్గొన్నారు.

# వయనాడ్ విషాదంపై కేంద్ర హోం మంత్రి
# తప్పుడు ప్రచారం మానాలి

**- బంగ్లాదేశ్ హసీనా అవినీతి నిరంకుశ ప్రభుత్వాన్ని విద్యార్థులు తొలగించారు**
**- సుప్రీంకోర్టు ఎస్సీ ఉప కులాల వర్గీకరణకు సీపీఎం మద్దతు**
**- బీజేపీకి దేశ ప్రజలు సంపూర్ణ మెజార్టీ వ్యతిరేకించిన మోడీలో మార్పు రాలేదు**
**- సీపీఎం జిల్లా కార్యదర్శి జి. చంద్రశేఖర్**




**కడప బ్యూరో (సూర్య వాస్తవం):** వయనాడ్ విషాదం కేరళలో ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు, సవాళ్లను అధిగమించడానికి ప్రజలు ఒక వ్యక్తిగా ఏకతాటిపైకి వచ్చారనే వాస్తవాన్ని కేంద్ర బీజేపీ ఎన్డీఏ ప్రభుత్వం గుర్తించకపోవడం దురదృష్టకరమన్నారు. ఉపశమనం అందిస్తూనే ప్రజల పునరావాసం కోసం ఎల్డీఎఫ్, సీపీఎం ప్రభుత్వం చేస్తున్న విస్తృత ప్రయత్నాలపై ఒక నివేదికను ప్రజల ముందు పెట్టిందన్నారు. ప్రభుత్వం కృషిని ప్రశంసించాల్సిన కేంద్ర ప్రభుత్వం దానికి భిన్నంగా, కేరళ ఎల్డీఎఫ్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా కేంద్ర హోంమంత్రి వ్యాప్తి చేసిన తప్పుడు ప్రచారాన్ని సీపీఎం జిల్లా కమిటీ ఖండిస్తున్నదన్నారు. ఆయన చేసిన వాదనలు తప్పుడు, అసత్యమైనవిగా నిరూపించ బడ్డాయన్నారు. ప్రత్యేక బ్యాంకు ఖాతాతో పార్టీ ఏర్పాటు చేసిన వయనాడ్ సహాయ నిధికి ఉదారంగా విరాళం ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తి చేసిందన్నారు. బంగ్లాదేశ్ ఒక ప్రజాదరణ పొందిన తిరుగుబాటు ప్రధానమంత్రి షేక్ హసీనా బంగ్లాదేశ్లోని ఆమె ప్రభుత్వం నిరంకుశ అవినీతి పాలనకు వ్యతిరేకంగా విద్యార్థుల నేతృత్వంలోని సామూహిక తిరుగుబాటులో తొలగించబడ్డాయన్నారు. సామూహిక నిరసనలకు వ్యతిరేకంగా క్రూరమైన అణచివేత కారణంగా 300 మందికి పైగా ప్రాణాలు కోల్పోయినందుకు సీపీఎం కడప జిల్లా కమిటీ తీవ్ర విచారం వ్యక్తం చేసిందన్నారు. ప్రజాస్వామ్య లౌకిక శక్తులు శాంతి స్థిరత్వాన్ని పునరుద్ధరించడానికి ఐక్యంగా పనిచేయాలన్నారు. బాహ్య శక్తుల మద్దతుతో ప్రయోజనం పొందడానికి ప్రయత్నించే మితవాద, ఫండమెంటలిస్ట్ శక్తుల ప్రణాళికలను అడ్డుకోవడానికి ఇది అవసరమన్నారు. షెడ్యూల్డ్ కుల ఉప వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పు స్పష్టమైన మార్గదర్శకాల ఆధారంగా ఎస్సీల ఉప వర్గీకరణపై ఏడుగురి ధర్మాసనం సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు (6 :1) కు సీపీఎం మద్దతు ఇచ్చిందన్నారు. అదే సమయంలో, ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లలో క్రీమీ లేయర్ను ప్రవేశపెట్టడంపై పార్టీ నిరంతర వ్యతిరేకతను సీపీఎం పునరుద్ఘాటించిందన్నారు. ఆపరేటివ్ తీర్పులో భాగం కానప్పటికీ, ఏడుగురు న్యాయ మూర్తులలో నలుగురు క్రీమీ లేయర్ను ప్రవేశపెట్ట డానికి అనుకూలంగా విడిగా అభిప్రాయం వ్యక్తం చేశారు. దీనిని 'ల్యాండ్ జిహాద్' అని పిలుస్తున్నా రన్నారు. మహారాష్ట్ర బీజేపీ నేతృత్వంలోని ప్రభుత్వం మహారాష్ట్ర ప్రత్యేక ప్రజా భద్రతా బిల్లును ప్రవేశపెట్టిందని, ఇది పట్టణ నక్సలిజంను అరికట్టడం పేరిట అన్ని అసమ్మతిని నేర పూరితం చేయడానికి ప్రయత్నిస్తుందని, ఇది యూపీఏ కంటే కఠినమైనది. భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) సీపీఎం జాతీయ 24వ పార్టీ కాంగ్రెస్ తమిళనాడులోని మధురైలో 2025 ఏప్రిల్ 2 నుండి 6 వరకు సీపీఐ (ఎం) 24వ పార్టీ కాంగ్రెస్ ను నిర్వహించడానికి కేంద్ర కమిటీ పోలీస్ బ్యూరో ఆమోదం తెలిపిందని తెలిపారు.

## వక్ఫ్ సవరణ చట్టం డ్రాఫ్ట్ బిల్లును బహిర్గతం చేయాలి : యం. హెచ్.పి.యస్.

**విజయవాడ సూర్య వాస్తవం :** దేశంలో అతిపెద్ద స్థాయిలో సంపద ఉన్న వక్ఫ్ సంస్థకు సంభంధించిన వక్ఫ్ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం పలు సవరణలు చేస్తోందని గత కొన్ని రోజులుగా సామాజిక మధ్యమాలలో వార్తలు వస్తున్న నేపధ్యంలో కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ చట్టంలో సవరణలు చేసేందుకు వక్ఫ్ సంబంధిత వర్గాన్ని ఎవరిని సంప్రదించకుండా ఎటువంటి సవరణలు చేపట్టబోతోందో, అలాగే వక్ఫ్ బోర్డు సవరణ చట్టం బిల్లులో ఏముందో ఎవరికి ఎటువంటి సమాచారం తెలియదు కాబట్టి సవరణ చట్టానికి సంబంధికిన డ్రాఫ్ట్ బిల్లును అన్ని రాష్ట్రాల అసెంబ్లీలకు, అలాగే వక్ఫ్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాతో పాటు జాతీయ సంస్థలైనా ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు, జమియత్ ఉలేమా ఏ హింద్, జమాత్ ఇస్లామీ హింద్, ఉలేమా కౌన్సిల్, సున్ని జమాత్, షియా జమాత్ తదితర ముస్లిం సంఘాలతో పాటు ప్రతి రాష్ట్ర వక్ఫ్ బోర్డుకు డ్రాఫ్ట్ బిల్లును పంపి అనుభవజ్ఞులైన కమిటీల ద్వారా కేంద్ర ప్రభుత్వం అభిప్రాయాలు సేకరించిన తరువాతనే వక్ఫ్ సవరణ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు ఫరూకు షబ్లీ, మైనారిటీ మంత్రివర్యులు యన్. యండి. ఫరూక్‌కు వినతిపత్రాన్ని సమర్పించారు. ఇందుకు మైనారిటీ మంత్రివర్యులు సానుకూలంగా స్పందించి, ఈ అంశాన్ని గౌరవ ముఖ్యమంత్రి వర్యులు నారాచంద్రబాబు నాయుడి దృష్టికి తీసుకెళ్ళి రేపు జరగబోయే క్యాబినెట్ సమావేశం, పోలిట్ బ్యూరో సమావేశం నందు




arooq Shubli M
ate President & Founder
lat. No. FF5, Ram's VSR Apartment,
pp. Sidharatha Public School,
loghalrajpuram, Vijayawada,
P-520010. Cell : 9700577773
mail: mhpsamiti@gmail.com
info@mhps-india.org

MINORITY HAKK
PARIRAKSHANA SA
UNIVERSAL BROTHER

Ref: To, Date: 06/08/202

Janab N.M.D Farooq saheb,
Hon'ble Minority Minister of AP.

06-08-2024
Tuesday

I MD Farooq Shubli, President of said organization submitting few lines before you for your kind perusal and further necessary action please on bill being introduced for amendments to Waqf Act 1995

News item is being seen in print and electronic media since few days, which is being widely circulated in the social media regarding amendment of Waqf Act to curb the unfettered powers of the Waqf Board.

It is learnt that the Union cabinet has already approved the matter of 40 odd amendments in the Waqf Act 1995 and bill is being placed before the Parliament in a day or two for its approval and implementation.

In this regard it is to submit that usually when a bill is to be placed before the Parliament, the Central Govt. sends the draft bill to each and every State and call for the remarks. Unfortunately, in the subject matter no draft bill has been received by our State or the State Waqf Board. When contacted the Central Waqf Council (CWC), replied that they are also unaware of any details.

Further, it is very clearly decided aspect that Once Waqf is always a Waqf by the Hon'ble Apex Court and Hon'ble High Courts in several cases as all the Waqf properties were donated by the Waqif (donor) for service of the institutions like Masjid, Dargah, Eidgah, Ashoorkhana, Graveyard, etc. As such all the service burdened inam are considered as Waqf as per revenue records and Gazette notification has been issued after 1st Survey conducted from 1955 to 1963. Further the Waqf Board doesn't have any unfettered powers as being wrongly circulated, in fact Waqf lacks any executive Powers to evict the encroachment.

At this juncture any amendment without considerable study and debate will lead to unnecessary controversies and unrest in the State and Countrywide. As such, it is humbly requested to see that the bill is not introduced hastily. Further the draft copies of the bill may be provided to every State for its study and to submit the remarks by the respective States in the best interest of the Waqf. After that the Govt. India can introduce the bill in the Parliament.

website:https://mhps-india.org | www.mhps-india.org

చర్చిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మైనారిటీ మంత్రి ఫరూక్ కు మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు ఫారూఖ్ షిబ్లీ ధన్యవాదాలు తెలిపారు.

# ఘనంగా ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు



**గోరంట్ల (సూర్య వాస్తవం):** మండలం లోని మలసముద్రం అంగన్వాడి కేంద్రంలో ప్రపంచ తల్లి పాల వారోత్సవాలు 2024లో భాగంగా మంగళవారం ఐసీడీఎస్ సూపర్వైజర్ నాగరాణి ఆధ్వర్యంలో స్థానిక సర్పంచ్ సువర్ణ ఆశ్వర్థరెడ్డి అధ్యక్షతన తల్లి పాల వారోత్సవాలు కార్యక్రమం నిర్వహించారు. ప్రపంచ వ్యాప్తంగా ఈ సంవత్సరం " అంతరాలను పూరించి తల్లి పాల సంస్కృతిని ప్రోత్సహిద్దాం" అనే థీమ్ తో తల్లి పాల వారోత్సవాలు జరుపుకుంటున్నామన్నారు. దీని ప్రకారం పిల్లలకు పుట్టిన గంటలోపే తల్లి పాలు తాగించడం, మొదటి ఆరు నెలలు తల్లి పాలు మాత్రమే తాగించడం, ఆరు నెలలు నిండిన తర్వాత అదనపు పౌష్టిక ఆహారం తో పాటు 2 సం. తల్లి పాలు కొనసాగించడం చేయాలన్నారు. ఇలా జరగని కారణంగా యేటా ఐదేళ్ళలోపు పిల్లలు లక్ష మంది విరేచనాలు, నిమోనియాతో మరణిస్తున్నారు అని సర్వేలు తెలుపుతున్నాయన్నారు. పిల్లలు అనారోగ్య బారిన పడకుండా, వయసుకు తగిన బరువు, ఎత్తుతో ఆరోగ్యంగా ఉండాలంటే పుట్టిన వెంటనే బిడ్డకు ముర్రు పాలు తాగించడం, మొదటి ఆరు నెలలు బిడ్డకు తల్లి పాలు ఇవ్వడం చేయాలన్నారు. దీని వలన పిల్లలలో రోగనిరోధక శక్తి పెరిగి అలర్జీలు, ఇన్ఫెక్షన్ల బారిన పడకుండా ఉంటారని, తల్లి పాలలో విటమిన్లు, ఖనిజాలు, ప్రోటీన్లు, కార్బోహైడ్రేట్లు, క్రొవ్వులు పుష్కలంగా ఉంటాయన్నారు. అంతేకాక తల్లి పాలు త్వరగా జీర్ణం అవుతాయన్నారు. దీని వలన పిల్లలకు జీర్ణ సమస్యలు రావన్నారు. అందువలన ప్రతి తల్లి బిడ్డకు తల్లి పాలు ఇవ్వాలన్నారు, దీని వలన తల్లికి కూడా ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయన్నారు, బిడ్డకు తల్లి పాలు ఇవ్వడం వలన తల్లికి కొన్ని కాన్సర్లు రాకుండా ఉంటాయి. తల్లికి బిడ్డకు చక్కని అనుబంధం ఏర్పడుతుం దన్నారు. ఇంకా అనేక విషయాలు ఈ కార్యక్రమానికి వచ్చిన గర్భవతులకు, బాలింతలకు వివరించారు. ఈ కార్యక్రమములో పంచాయతీ సెక్రటరీ సంయుక్త, ఎంఎస్కె రాజేశ్వరి, అంగన్వాడీ కార్యకర్తలు, టీడీపీ నాయకులు వెంకటశివా రెడ్డి, రంగయ్య, రాము, సత్యమయ్య, ఆదినారాయణ, శ్రీనివాసులు గ్రామ గర్భవతులు, బాలింతలు, తల్లులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించారు.

## ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు శిక్షణ

**తిరుపతి ప్రతినిధి (సూర్య వాస్తవం):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఐఎల్ఓ సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం మహిళా ప్రాంగణంలో ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డీఎం విచ్చేసి ఔత్సాహిక పారిశ్రామికవేత్తలుగా నిలిచేందుకు కావడానికి మెలకువలు, వ్యాపార నిర్వహణ శక్తి సామర్థ్యాలు గురించి తెలియజేశారు. అలాగే మహిళలు వ్యాపారంలో రాణించటానికి కావలసిన వివిధ రకాల అనుమతులు గురించి వివరించారు. మరో అతిథిగా రీజినల్ స్కిల్ డెవలప్మెంట్ ఆఫీసర్, ఏపీఎస్ ఎస్డీఎన్. శ్యామ్మోహన్ విచ్చేసి మాట్లాడుతూ.. ముఖ్యంగా ఈ మూడు రోజుల శిక్షణ కార్యక్రమంలో మార్కెట్లో డిమాండ్ ఉన్న వ్యాపార అవకాశాల గురించి అలాగే ప్రాజెక్ట్ రిపోర్ట్ తయారీ, మార్కెట్ మెలకువలు, నిర్వహణ శక్తి సామర్థ్యం గురించి, ఖాతా పుస్తకాలు నిర్వహణ, వ్యాపారంలో పాటించవలసిన నియమ నిబంధనలు గురించి అలాగే ఉత్పత్తి సామర్థ్యము, సేల్స్ మార్కెటింగ్‌పై పూర్తి సమాచారాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి, ఆర్. లోకనాథం మాట్లాడుతూ.. జీవైబీ, ఎస్వైబీ, రెండు ప్రోగ్రామ్లను ఐఎల్ఓ, ఏపీఎస్ ఎస్డీసీ ఆధ్వర్యంలో స్థానిక మహిళ ప్రాంగణ వారి సహకారంతో జిల్లాలో చదువుకొని ఖాళీగా ఉన్న నిరుద్యోగ మహిళలకి మూడు రోజులు పాటు ఔత్సాహిక వ్యాపారవేత్త కు కావలసిన సూచనలు, సలహాలు అందించామన్నారు. అలాగే బ్యాంకింగ్ రంగం, స్టాండ్ అప్ ఇండియా ముద్ర లోన్స్, పీఎంఈజీపీ లోన్స్, ఇతర ఎస్ఎస్జీలోన్ సంబంధించి మెప్మా డిపార్ట్మెంట్, డీఆర్డీఏ డిపార్ట్మెంట్ సహాయ సహకారాలతో ఈ మూడు రోజుల్లో శిక్షణ పొందుతున్న మహిళలకు పూర్తి అవగాహన కల్పించారు. శిక్షణ పూర్తయిన వారికి సర్టిఫికెట్ తో పాటు బ్యాంకు రుణ సౌకర్యం కూడా కల్పించే విధంగా తగిన చర్యలు తీసుకొని వారిని ఔత్సాహిక వ్యాపారవేత్తలుగా తయారు చేయడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అన్నారు. ఈ కార్యక్రమంలో 30 మంది మహిళలు, ఐఎల్ఓ మాస్టర్ ట్రైలర్, హేమాద్రి, ఏపీఎస్ఎస్డీసీ, ట్రైనర్, సునేషు, మురళీకృష్ణ, ఏడీఎస్డీఓ, ప్రతాప్, మహిళా ప్రాంగణం, ఏపీఎస్ఎస్డీసీ సిబ్బంది పాల్గొన్నారు.

## నాటు తుపాకీతో కాల్చుకుని వ్యక్తి మృతి

**అన్నమయ్య జిల్లా (సూర్య వాస్తవం):** మండల పరిధిలోని నారాయణ రెడ్డి పల్లి గ్రామం తిరుమల రాయగుట్ట జగనన్న కాలనీ వద్ద మంగళవారం ఉదయం 7 గంటల సమయంలో నాటు తుపాకితో కాల్చుకొని రాజగోపాల్ 47 అనే వ్యక్తి మృతి చెందాడు. పోలీసుల వివరాల మేరకు చిన్నమండెం మండలం బోనుమల గ్రామం కనకంటి వారి పల్లికి చెందిన రాజగోపాల్ తన కుటుంబంతో కలిసి రెండు సంవత్సరాల క్రితం జగనన్న కాలనీ వద్ద ఇటుకలు వేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ఆర్థిక ఇబ్బందులు అప్పుల బాధలు ఉన్నట్లు తెలిపారు. ఆరోగ్యం బాగా లేకపోవడంతో ఇటీవలే ఆసుపత్రికి వెళ్లి చికిత్స చేయించుకుని వచ్చినట్లు తెలిపారు. ఆర్థిక బాధలు ఆరోగ్య బాధలు తాళలేక తాగుడుకు బానిసైన రాజగోపాల్ మంగళవారం ఉదయం నాటు తుపాకీ తెచ్చుకొని కుటుంబ సభ్యుల ముందరే గడ్డం కింద పెట్టుకొని కాల్చుకున్నట్లు తెలిపారు. మెదడు చెల్లాచెదరై కను గుడ్లు పది మీటర్ల దూరంలో పడ్డాయి. విషయం తెలుసుకున్న సీఐ తులసీరా%శ% ఎస్సై రామకృష్ణ సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించారు. ఆత్మహత్యకు గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. మృతుడికి భార్య ఇద్దరు కుమారులు ఉన్నట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్ల ఎస్సై తెలిపారు.



## కదిరి రైతు మదనపల్లెలో ఆత్మహత్యాయత్నం



**మదనపల్లె క్రైమ్ సూర్య వాస్తవం :** కదిరి మండలానికి చెందిన ఓ రైతు అప్పుల బాధ తాళలేక జీవితంపై విరక్తి చెంది మదనపల్లి మండలానికి వచ్చి పురుగుమందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. తీవ్ర కలకలం రేపిన ఘటనకు సంబంధించి బాధితుని కుటుంబ సభ్యులు మదనపల్లి జిల్లా ఆస్పత్రి అవుట్ పోస్ట్ పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. సత్యసాయి జిల్లా, కదిరి మండలం దేవరపల్లి కు చెందిన రైతు శంకరయ్య (55) వ్యవసాయంతో జీవనం సాగిస్తు, భార్య తన ముగ్గురు పిల్లలను పోషించుకుంటున్నాడు. ఈ క్రమంలో వ్యవసాయ పంటల సాగు కోసం చేసిన సుమారు రూ. 10 లక్షల అప్పులకు రుణ దాతల నుండి ఒత్తిళ్లు అధికమయ్యాయి. దానికి తోడు పంటల చేతికి రాకపోవడం చేసిన అప్పులు తీర్చడానికి మార్గం లేకపోవడంతో అప్పులోలకు సమాధానం చెప్పలేక ఇంటి నుండి బయలుదేరి మదనపల్లి మండలంలోని సిపిఎం దగ్గరికి కదిరి నుండి రైల్లో వచ్చేసాడు. చనిపోవాలని నిర్ణయించుకుని వెంట తెచ్చుకున్న పురుగుమందును మిట్టపల్లి వద్దకు తీసుకెళ్లి అక్కడ చెట్ల పదులు కూర్చొని తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. పశువుల కాపర్లు గుర్తించి, 108 కు సమాచారం అందించడంతో బాధితున్ని అక్కడి నుంచి జిల్లా ఆసుపత్రికి తీసుకువచ్చి కుటుంబీకులకు ఆసుపత్రి అవుట్ పోస్ట్ పోలీసులు సమాచారం అందించారు. ఆస్పత్రి అత్యవసర విభాగం డాక్టర్లు పరీక్షించి మెరుగైన వైద్య శిఖతులు అందించారు. అయినా అతని ఆరోగ్యం పుదుటపడలేదు పరిస్థితి విషమంగా ఉండడంతో డాక్టర్లు తిరుపతి రుయాకు వెళ్లాలని రెఫర్ చేశారు. ఘటనపై మదనపల్లె తాలూకా పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## మైనర్ బాలిక ప్రేమ వ్యవహారంలో ఘర్షణ

**- ఇద్దరికి కత్తిపోట్లు ఇద్దరికి గాయాలు**



**తిరుపతి ప్రతినిధి (సూర్య వాస్తవం):** మైనర్ బాలిక ప్రేమ వ్యవహారంలో ఘర్షణ చోటుచేసుకున్న సంఘటన మంగళవారం తిరుపతి నగరంలో చోటుచేసుకుంది. పోలీసులు కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.. సుందరయ్య నగర్లో కాపురం ఉంటున్న నామాల దిలీప్ కుమార్ చెల్లెలు మైనర్ బాలిక ఉంది. అదే ప్రాంతానికి చెందిన బాలు గత కొంతకాలంగా మైనర్ బాలు ప్రేమిస్తున్నానని తన చుట్టూ తిరుగుతున్నాడు. ఈ నేపథ్యంలో ఆదివారం జాతర సందర్భంగా నామాల దిలీప్ కుమార్ తన చెల్లెలు జోలికి రావద్దు అంటూ బాలుతో ఘర్షణపడి కొట్లాడుకున్నారు. దీంతో బాలు తనకు జరిగిన అన్యాయానికి పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు వెళుతున్నాడని తెలుసుకున్న నామాల దిలీప్ కుమార్ బాలుతో మాట్లాడి సర్దుకుపోదాం కేసులు ఎందుకని చెప్పడంతో వెనుతిరిగి వచ్చేశాడు. మైనర్ అమ్మాయి అన్న మంగళవారం జాతరకు సంబంధించిన ఫ్లెక్సీలు సుందరయ్య నగర్లో తీస్తూ ఉండగా నామాల దిలీప్ కుమార్ అలియాస్ పండు వెళ్లి బాలును ఘర్షణ పడ్డాడు. ఈ విషయం తెలుసుకున్న దిలీప్ కుమార్ తల్లి, దిలీప్ కుమార్ మేనమామ సురేష్ కుమార్ అక్కడికి చేరుకున్నారు. దీంతో బాలు తమ్ముడు లోకేష్ కూడా అక్కడికి వచ్చాడు. దీంతో ఇద్దరి కుటుంబాల మధ్య ఘర్షణ తారా స్థాయికి చేరుకుంది. ఈ సంఘటనలో దిలీప్ కుమార్ తల్లి సుందరికి తలకి గాయాలు కాగా, మేనమామ సురేష్ కుమార్ ను కత్తితో పొడిచారు. అదేవిధంగా బాలు తమ్ముడు లోకేష్ ని కూడా కత్తితో పొడిచారు. స్థానికుల సమాచారంతో ఈస్ట్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ఘర్షణ జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకున్నారు. కత్తిపోట్లకు గురైన వారిని మెరుగైన చికిత్స కోసం రుయా హాస్పిటల్ కు తరలించారు. సమాచారాన్ని తెలుసుకున్న ఈస్ట్ డీఎస్పీ రవి మనోహర్ ఆచారి రుయా హాస్పిటల్ కి వెళ్లి కత్తిపోట్లు గురైన లోకేష్, సురేష్ కుమార్ ను విచారించి మెరుగైన వైద్యం అందించాలని వైద్య అధికారులను కోరారు. అనంతరం సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించి, పోలీస్ పిక్ ట్ ఏర్పాటు చేసి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగిన చర్యలు చేపట్టారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈస్ట్ ఎస్సై పురుషోత్తం రెడ్డి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రేపు మండల సర్వసభ్య సమావేశం

**శాంతిపురం (సూర్య వాస్తవం):** శాంతిపురం మండల సచివాలయ కేంద్రంలో గురువారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో మైథిలి ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎంపీపీ కె. వసుంధర కోదండ రెడ్డి, జెడ్పీటీసీ ఎస్ శ్రీనివాసులు, హాజరౌతారని ఆమె తెలిపారు. మడల పరిధిలోని అన్ని పంచాయతీల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు అన్నిశాఖల అధికారులు, పూర్తినివేదికలతో సమావేశానికి హాజరుకావాలని ఆదేశించారు.

## ముందస్తు స్వాతంత్య్ర సంబరాలని విజయవంతం చేద్దాం



**మదనపల్లె క్రైమ్ సూర్య వాస్తవం:** మదనపల్లెలో ముందస్తు స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలను విజయవంతంగా నిర్వహిద్దామని ఎమ్మెల్యే షాజహాన్ భాష కోరారు. డిఎస్పి కొండయ్య నాయుడు, ఎంఈఓ ప్రభాకర్ రెడ్డి, ప్రభుత్వ డిగ్రీ కళాశాలల ప్రిన్సిపల్, జ్ఞానాంబిక విద్యాసంస్థల అధినేత రాటకొండ గురుప్రసాద్, ప్రైవేటు పాఠశాలల కరస్పాండెంట్లతో కలసి మంగళవారం పట్టణంలోని ప్రయివేట్ కళాశాలలో సమావేశం జరిగింది. ఈ సమావేసానికి ముఖ్య అతిధిగా హాజరైనా ఎమ్మెల్యే ఆగష్టు 14వ తేదీ సాయంత్రం ముందస్తు స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలను నిర్వహించేందుకు చేపట్టాల్సిన ఏర్పాట్లు గురించి చర్చించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. గత 10 సంవత్సరాల నుండి మదనపల్లెలో ముందస్తు స్వాతంత్య్ర సంబరాలను జరుపుకుంటున్నామన్నారు. ఈ సంవత్సరం మరింత ఘనంగా చేద్దామని, పిలుపునిచ్చారు. ఈనెల 9న ఒక సర్వసభ్య సమావేశాన్ని ఏర్పాటు చేస్తామని, ఇందులో అన్నీ విద్యాసంస్థల యాజమాన్యాలను, అన్నీ ప్రభుత్వ మరియు ప్రవేటు రంగాలు పాల్గొనేలా చూస్తామని అన్నారు. అలాగే 12వ తేదీన ఇంటర్, డిగ్రీ, ఇంజనీరింగ్ మరియు ఇతర కాలేజీల విద్యార్థులచే ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని, 13 వ తేదీన పట్టణంలోని అన్నీ పాఠశాలల విద్యార్థులచే ర్యాలీ నిర్వహిస్తామని, తెలిపారు. తరువాత ముఖ్యమైన 14వ తేదీ సాయంత్రం పట్టణంలోని అనీ బెసెంట్ సర్కిల్ నుండి సాయంత్రం 06:30 గంటలకు కాగడాలతో ర్యాలీగా వెళ్లి, మిషన్ కాంపౌండ్ కు చేరుతామని అన్నారు. అప్పటినుండి అక్కడ ఏర్పాటు చేసిన స్టేజ్ వద్ద కల్చరల్ ప్రోగ్రామ్స్ చేబడతామని, ఈ కార్యక్రమాలు అర్ధరాత్రి 12:00 వరకు ఉంటాయని, వీటి మధ్యలో ప్రముఖ నాయకులచే స్వాతంత్ర్యానికి సంబందించిన స్పీచెస్ ఉంటాయని అన్నారు. ఎంతో ప్రాముఖ్యమైనటువంటి ఈ కార్యక్రమానికి మన జిల్లాలోని శాసన సభ్యులను మరియు మంత్రిని ఆహ్వానిస్తామని, తెలిపారు.
కావున పట్టణం లోని ప్రముఖులు మరియు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని, ఈ కార్యక్ర మానికి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జ్ఞానంబికా కాలేజీ కరెస్పాండెంట్ రాటకొండ గురప్రసాద్, డీయస్పీ దర్బార్ కొండయ్య నాయుడు, ఎంఈఓ ప్రభాకర్ రెడ్డి, అన్నమయ్య డిస్ట్రిక్ట్ అపుస్మా ప్రెసిడెంట్ రఘునాథ రెడ్డి ఇతరులు పాల్గొన్నారు.


పులివెందుల, వైజాగ్, అనంతపురం, హిందూపురం పట్టణాల్లో నిర్మిస్తున్న ఏపి హౌసింగ్ గృహాలకు,
మా బ్రిక్స్ సరఫరా చేశాము. మరియు పులివెందుల మెడికల్ కళాశాల భవనాల నిర్మాణానికి మా బ్రిక్స్(ఆర్‌బిఐ) ను
సరఫరా చేశాము. గన్నవరం, రేణిగుంట ఇంటర్‌నేషనల్ ఎయిర్‌పోర్టు కాంపౌండ్ వాల్ నిర్మాణానికి, మరియు
కడప ఎయిర్‌పోర్టు పార్కింగ్ టైల్స్‌కు సరఫరా చేశామని తెలుపుటకు సంతోషిస్తున్నాము. కాంక్రీట్ బ్రిక్స్,
53 గ్రేడ్ ఓపిసి సిమెంట్‌తో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో
అధునాత సాంకేతిక పరిజ్ఞాంతో కూడిన మిషనరీతో మా వద్ద రోజుకు 50 వేల నుండి లక్ష బ్రిక్స్
పటిష్టమైన (3x4x9)-(6x8x12)-(6x8x16) (4x8x12)-(4x8x16) ఇంటర్ లాకింగ్ బ్రిక్స్, పార్కింగ్ టైల్స్,
పెవర్ బ్లాక్స్, కాంపౌండ్ వాల్ ప్లేట్స్, పోల్స్ తయారు చేసి మీరు కోరిన ప్రదేశానికి సప్లై చేయబడును.
Interlocking Pavers
ట్రాన్స్‌పోర్టు, లోడింగ్ అన్ లోడింగ్ సౌకర్యం కలదు. ఇంకా నిర్మాణ పనులకు కావలసిన మెటీరియల్
సెంటరింగ్, బార్బెండింగ్, స్టీల్ వర్క్ మరియు మ్యాన్ పవర్ సప్లై సౌకర్యము కలదు.
బ్రిక్స్ కావాల్సిన వారు
ఈ క్రింది నెంబర్లకు సంప్రదించండి.
సెల్ : 7672042522, 8500425222,
8500425111 .
RBI
BRICKS
RELIABLE BRICK INDUSTRIES
ఇట్లు మీ....
మొగల్ ఇర్షాద్ బేగ్
కదిరి
సెల్ : 76720 42522, 85004 25222,
85004 25111